25-11Pg1exHMNWJQET.qxd:25-11Pg1exHMNWJQET.qxd 1/1/02 6:42 AM Page 1

వాకిలి గతి వారంలోజుల పై వెలుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 294 పేజీలు: 16 వెల: 6.50

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం

## వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు త్వరలో విధాన నిర్ణయం

## సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రమోట్ చేయాలి

## గాలి నాణ్యతను విశ్లేషించాలి

## ప్లాస్టిక్ వినియోగం తగ్గించడానికి అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, నవంబరు 24. ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని రకాల ప్లాస్టిక్‌వ్యర్థాలను డిస్పోజ్ చేసేందుకు ఓ విధాననిర్ణయం తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సహా వివిధ శాఖల అధికారులతో సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్యాన్ని నెట్ జీరో స్థాయికి తగ్గించాలి. గాలి, నీరు, ఇండస్ట్రీయల్ వేస్ట్, బయో వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ వంటి వాటిల్లో వివిధ రకాల అధ్యయనం చేయాలి. ఇందు కోసం టెక్నాలజీని వినియోగించాలి. ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే.. సదరు సంస్థలు.. వ్యక్తులకు ముందుగా హెచ్చరికలు జారీచేసి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలి. ఇక ప్రత్యేకంగా ప్లాస్టిక్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వివిధ వ్యర్థాలను సర్క్యులర్ పాలసీకి అనుసంధానం చేయాలి. ఇక ప్రత్యేకంగా బయో వేస్ట్ డిస్పోజల్స్ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించవద్దు. మొత్తంగా 15,526 హెల్త్ కేర్ ఫెసిలి టీస్ ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా వచ్చే బయో వ్యర్థాలను 48 గంటల్లోగా డిస్పోజ్ చేయాల్సిందే. దీన్ని కచ్చితంగా పాటించాలి. పర్యవేక్షణకు టెక్నాలజీని..సిసి టీవీలను వినియోగించాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.ఎయిర్ క్వాలిటీని అన్ని కోణాల్లో విశ్లేషించాలి. ఎయిర్ క్వాలిటీ సిస్టం మానిట రింగ్ కోసం లేటేస్ట్ టెక్నాలజీని వినియోగించుకోవాలి.

>>2

# బాలీవుడ్ నటదిగ్గజం ధర్మేంద్ర ఇకలేరు



## 300 పైగా చిత్రాల్లో నటించిన 'పద్మభూషణు'డు

## కొద్ది రోజులుగా అస్వస్థతతో ధర్మేంద్ర

## ఆరు దశాబ్దాల సినీ జీవితంలో షోలే, యాదోంకి బారాత్, షికార్ వంటి సూపర్‌హిట్ చిత్రాలనేకం

## 2004లో బిజెపి ఎంపిగా గెలుపొందిన ధర్మేంద్ర

## అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన అమితాబ్, అమీర్‌ఖాన్ తదితర ప్రముఖ నటులు, రాజకీయ నాయకులు

**ముంబయి, సెప్టెంబరు 24:** బాలీవుడ్ ప్రముఖ నటుడు ధర్మేంద్ర (89) కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆయన ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు. డిశ్చార్జ్ అయ్యాక ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. 300కు పైగా చిత్రాల్లో నటించిన ఆయన యాక్షన్ కింగ్‌గా, బాలీవుడ్ హీమ్యాన్‌గా గుర్తింపు పొందారు. భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటులలో ధర్మేంద్ర ఒకరు. ఆరు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు వచ్చాయి. ధర్మేంద్రకు ఇద్దరు భార్యలు కాగా, ఒకరు ప్రకాశ్ కౌర్, మరొకరు హేమమాలిని. ఆయనకు ఆరుగురు పిల్లలు ఉన్నారు.

>>2



సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌తో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కొత్త సిజెఐగా సూర్యకాంత్

## సుప్రీం 53వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం

## ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు హాజరు

## తొలి రోజే 15 కేసుల విచారణ

**న్యూఢిల్లీ, నవంబరు 24:** సుప్రీంకోర్టు 53వ ప్రధానన్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ సూర్యకాంత్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సిజెఐగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆదివారం పదవీ విరమణ చేసిన సిజెఐ బిఆర్ గవాయ్‌స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఈ పదవిలో కొనసాగనున్నారు. సిజెఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర న్యాయశాఖ మంత్రితో సహా పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. అలాగే ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. సుప్రీం కోర్టు 53వ ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ

>>2

# సమాజంలో మార్పుకే నైతిక విలువల విద్య

## మహిళలను గౌరవించేలా పాఠ్యపుస్తకాల్లో మార్పులు

## తల్లిదండ్రుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలి

## రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో మంత్రి లోకేష్

## హాజరైన ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు



సోమవారం విజయవాడల్లో నైతిక విలువల విద్యాసదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న చాగంటి కోటేశ్వరరావు. చిత్రంలో మంత్రి లోకేష్ తదితరులు

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** "నైతిక విలువల ద్వారా సమాజంలో మార్పు తేవాలని చంద్రబాబు నిర్ణయించారు, ముఖ్యమంత్రి తనను పిలిచి సమాజంలో నైతిక విలువలు తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని కేబినెట్ ర్యాంకుతో నియమించారు. ఇది ఒక పవిత్రమైన బాధ్యత" అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నైతికవిలువలపై రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి వద్ద లైఫ్ లాంగ్ లెర్నర్‌ను నేను. నేను అనేకమంది వ్యక్తులను కలిసినపుడు అంతా కేబినెట్ ర్యాంకు హోదా కావాలని కోరుకునేవారు, అలాంటిది చాగంటికి కేబినెట్ ర్యాంకుఇచ్చినా కనీసం కప్పు కాఫీకూడా తాగలేదు. ప్రభుత్వ వాహనం ఉపయోగించలేదు. ఆయన సెల్ ఫోన్ బిల్లుకూడా ఆయనే చెల్లిస్తున్నారు. అలాంటి గొప్పవ్యక్తి ద్వారా ఈరోజు నైతిక విలువలపై పుస్తకాలు రూపొందించి మీ భవిష్యత్తు కోసం అందిస్తున్నాం" అని వివరించారు.

**నైతిక విలువల ద్వారానే ఉత్తమ పౌరులు**

"మట్టి కుండలామారుతుంది, శిల శిల్పంలా తయారవుతుంది. చిన్న విత్తనం పెద్ద చెట్టుగా ఎదుగుతుంది. అలాగే బడిలో పిల్లలు చదువుతో పాటు నైతిక విలువలు నేర్చితే సమాజంలో ఆశిస్తున్న మార్పును సాధించగలుగుతాం. అణుశక్తిని బాబులా వాడటం వల్ల హిరోషిమా, నాగసాకీ నగరాల్లో ఎంత వినాశనం జరిగిందో అందరం చూశాం. అదే అణుశక్తిని విద్యుత్ తయారీకి వాడితే దేశానికి వెలుగు, అభివృద్ధి లభిస్తుంది. అలాగే పిల్లలను సరైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపైనా ఉంది" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**మహిళలను గౌరవించాలి**

"మహిళలను, పెద్దలను గౌరవించాలి. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా నాకు ఈ నైతిక విలువలు నేర్పారు మా తల్లి భువనమ్మ. నా చిన్ననాటి నుంచీ ఆమె నాకు క్రమశిక్షణ నేర్పించారు. ఆమె ఎప్పుడూ కష్టపడాలి, నీవంతు ప్రజలకు సేవచేయాలని మాత్రమే చెప్పారు. ప్రభుత్వంగా చేయాల్సింది మేం చేస్తాం. చాగంటి గారి లాంటి గొప్పవ్యక్తులతో పుస్తకాలు రూపొందిస్తాం. కానీ అది సరిపోదు. మార్పు మన ఇంటి

>>2

# ఇక 'ఆరోగ్యాంధ్ర'

## 10 మంది అంతర్జాతీయ నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీ

## వచ్చే నెల సిఎం అధ్యక్షతన సమావేశం

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** బహుముఖ వ్యూహాలతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా జరుగుతున్న ప్రయత్నాలను సమీక్షించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించ డానికి రాష్ట్రప్రభుత్వం 10మంది ప్రముఖ అంతర్జాతీయ నిపుణులతో ఉన్నతస్థాయి సలహా మండలిని నియమించింది. ఈమేరకు తగు చర్చల అనంతరం వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదనను సిఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఆమోదించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా...2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్ విడుదల చేసింది. ఈదిశగా ఇప్పటికే ప్రయత్నాలు మొదలయ్యాయి. అత్యధికంగా ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్న 10 వ్యాధులకు సంబంధించి ఒక్కోవ్యాధికి అడ్వయిజరీ గ్రూపు ఏర్పాటు చేశారు. వ్యాధుల వారీగాప్రణాళికలను రూపొందించి ఆయా వ్యాధుల భారాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆధునిక సాంకేతికతో మెరుగైన వైద్య సేవల్ని అందించడానికి గేట్స్ ఫౌండేషన్, టాటా ఎండి, ఐఐటి చెన్నై మరియు స్వస్థి వంటి సంస్థల భాగస్వామ్యంతో పలు ప్రణాళికలు అమలవుతున్నాయి. వీటితో పాటు పలు ఇతర

>>2

## ఐఎస్ జగన్నాథపురం నరసింహస్వామి

# ఆలయ అభివృద్ధికి చర్యలు



నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షిణ మండపానికి భూమిపూజ చేస్తున్న డిసిఎం పవన్

## రూ. 8.7 కోట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

## ఆలయ విస్తరణకు 30 ఎకరాలు కేటాయింపు

## మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**కొయ్యలగూడెం, నవంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత పర్యటనలో ఏలూరు జిల్లా, ఐఎస్ జగన్నాథపురం శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చినసందర్భంలో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఆలయ ప్రదక్షిణ మండప నిర్మాణంతో పాటు గ్రామం నుంచి కొండ పైకి వెళ్లేందుకు రోడ్డు నిర్మింపచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. ఇందుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి రూ.8.7 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆలయానికి అనుబంధంగా అభివృద్ధిపనులు చేపట్టేందుకు 30 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి ఇప్పించారు. సోమవారం ఐఎస్ జగన్నాథపురం పర్యటనలో భాగంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలసి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం రూ.3.5 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రదక్షణ మండపానికి, రూ.3.7 కోట్ల పంచాయతీరాజ్ రోడ్ అసెట్స్ నిధులతో ఐ.ఎస్. జగన్నాథపురం గ్రామం నుంచి ఆలయానికి వెళ్లేందుకు నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాలు ఆవిష్కరించారు.

>>2

## నకిలీ మద్యం కేసు

## పోలీసు కస్టడీకి ఆరుగురు నిందితులు

**విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో ఆరుగురు నిందితులను ఎక్సైజ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. నిందితులను మూడు రోజుల పాటు సిట్ అధికారుల ప్రశ్నించనున్నాఉ. బాలాజీ, సుదర్శన్, కట్టా రాజు, కొడాలి శ్రీనివాసరావు, చైతన్యబాబు, అష్రఫ్‌లను అధికారులు విచారించి సమాధానాలను రాబట్టనున్నారు. కస్టడీ లోకి తీసుకోవడానికి ముందు వారికి వైద్య పరీక్షలను చేయిస్తున్నారు. అందులో భాగంగా వారిని మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. అనంతరం వారిని వేర్వేరుగా విచారించనున్నట్లు అధికారులు తెలిపారు. వారిని పోలీసులు పలు అంశాలపై లోతుగా విచారిస్తున్నారు.

## లిక్కర్ స్కాం నిందితుడు

# చెవిరెడ్డి ఆస్పత్రికి..

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత,మాజీ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కరరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉనన్న ఆయన ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులోఉన్నారు. కాళ్ల వాపుతో బాధపడుతున్నానని భాస్కరరెడ్డి పోలీసులకు తెలిపారు. ఈమేరకు వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు వైద్య పరీక్షలను నిర్వహించారు. చికిత్స అనంతరం భాస్కర్ రెడ్డిని తిరిగి జైలుకు తరలించనున్నారు. గతంలో జూన్ నెలలో కూడా ఆయన గుండె నొప్పిగా ఉందనడంతో పోలీసులు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్సను అందించారు. అయితే ఇటీవలే విజయవాడ ఎసిబికోర్టు కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి,సజ్జల శ్రీధర్ రెడ్డి,అనిల్‌చోక్రా,చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు,బూనేటి చాణక్యులకు డిసెంబరు 5 వరకు రిమాండును పొడిగించింది.

# అన్నదాత అభివృద్ధికి 5 సూత్రాలు

## నీటి భద్రత, ప్రకృతిసేద్యం, టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సాయం- సూత్రాలతో రైతే రాజుగా ఉండే రాష్ట్రం నిర్మిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు



సోమవారం ఘంటసాల గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సోమవారం కృష్ణ జిల్లా, ఆవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటసాల గ్రామంలో ..రైతన్న మీకోసం.. కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఆవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మండలి బుద్ధప్రసాద్‌తో కలసిప్రారంభించారు.ఈసందర్భంగా ఘంటసాల గ్రామంలో రైతులకు పంచసూత్ర ప్రణాళిక ఉద్దేశాన్ని, ఉపయో

>>2

## రైతుల పట్ల ప్రభుత్వం

# చిన్న చూపు: జగన్



**విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులను చంద్రబాబు ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు.రైతుల కష్టాల పట్ల ప్రభుత్వానికి కనీస కనికరం లేదన్నారు.రికార్డు స్థాయిలో పంటల ధరలు దారుణంగా పతనమైనా ప్రభుత్వం రైతుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని తెలిపారు. కూటమి పాలన కారణంగా నెలకొన్న దారుణమైన పరిస్థితులను తట్టుకోలేక, ప్రభుత్వం నుంచి ఆసరా లేక రైతులు వేసిన పంటలను ట్రాక్టర్లతో దున్నేసే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. రైతుల సమస్యలపై చర్చ జరగకుండా డైవర్షన్ చేయడానికి చేపట్టిన

>>2

25-11pg2exHMNWJQETR.qxd:25-11pg2exHMNWJQETR.qxd 1/1/02 6:43 AM Page 1






సోమవారం కోల్‌కతాలో 'సర్' సర్వే చేస్తున్న బూత్ స్థాయి అధికారులు నిరసన ప్రదర్శన జరిపిన దృశ్యం

# ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం

>> ఆ డేటాను అవేర్ - 2.0కు లింక్ చేయాలి. దీన్ని అవేర్2.0 వ్యవస్థకు అనుసంధానం చేయాలి. ఇక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను దృష్టిలో పెట్టాలి. ఈ మేరకు అనుమతులిచ్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టాలి. రెడ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 12 రోజులు, ఆరేంజ్ జోన్ పరిధిలో ఉన్న పరిశ్రమలకు 10 రోజులు, గ్రీన్ జోన్‌లో ఉన్న పరిశ్రమలకు 3 రోజుల్లో అనుమతులు ఇవ్వాలి. సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్లు అన్నింటినీ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి. మైనింగ్ పొల్యూష్యన్ విషయంలోనూ ఫోకస్ పెట్టి చర్యలు చేపట్టాలి. రాబోయే రోజుల్లో కాలుష్యాన్ని కూడా అవేర్ లోకి తీసుకుంటాం. మైక్రో ఇరిగేషన్‌లోనూ పంటపొలాల్లో ప్లాస్టిక్ షీట్స్ వినియోగం వల్ల దీర్ఘ కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. దీని కోసం బయో షీట్స్ వేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. పొల్యూషన్ కంట్రోల్, పర్యావరణ రక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలి. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయండ్డి అని సీఎం ఆదేశించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అవసరమైన సిబ్బంది కావాలని ఆ సంస్థ ఛైర్మన్ కృష్ణయ్య ముఖ్యమంత్రిని కోరగా దీనికి సీఎం అంగీకరం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇక 'ఆరోగ్యాంధ్ర'

>> కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య పథకాలు నడుస్తున్నాయి. ఈ ప్రణాళికల అమలు, ఫలితాలను సమీక్షి స్తూ ఆరోగ్యాంధ్ర సాధన దిశగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి 10 మందితో కూడిన ఉన్నతస్థాయి నిపుణుల సలహా మండలి ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

**నిపుణుల సలహా మండలి బాధ్యతలు..**

ప్రపంచ వ్యాప్త విధానాలు మరియు అనుభవాలు, సాంకేతిక నైపుణ్యం, వ్యూహ రచనల మేళవింపుతో రాష్ట్రాన్ని ఆరోగ్య రంగంలో అగ్రస్థానంలో నిలపడానికి సలహా మండలి చేపట్టాల్సిన బాధ్యతలను ప్రభుత్వం ఈ క్రింది విధంగా స్పష్టంగా పేర్కొంది. స్వర్ణాంధ్ర విజన్2047 మేరకు రాష్ట్ర ప్రజలకు పూర్తి ఆరోగ్యం మరియు ఆహ్లాదం కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపకల్పన,చ మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ మరియు అసంక్రమిక(ఎన్సీడీ) వ్యాధుల నిర్మూలనకు అవసరమైన సృజనాత్మకత(ఇన్నొవేషన్)తో కూడిన, విస్తృత స్థాయిలో అమలు చేయగలిగిన మార్గాలను సూచించడం. వివిధ పథకాల పటిష్ట సమన్వయం కోసం సాంకేతికత ఆధారంగా లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యల్ని సూచించడం రాష్ట్రాన్ని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ హెల్త్ హబ్ గా రూపొందించడం

**వచ్చే నెలలో మొదటి సమావేశం.**

డిసెంబరు మధ్యలో ఈ ఉన్నతస్థాయి అంతర్జాతీయ నిపుణుల సలహా మండలి మొదటి సమావేశం సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగనుంది. ఈ సమావేశంలో ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యానికి సంబంధించి వివిధ అంశాలపై విస్తృత చర్చలు జరుగుతాయి. సలహా మండలి ఏడాదిలో కనీసం రెండు సార్లు సమావేశం కావాల్సి ఉంటుంది. సలహా మండలిలో సభ్యులుగా సర్ పీటర్ పయట్, యుఎన్ ఎయిడ్స్ వ్యవస్థాపక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్., డాక్టర్ సౌమ్య స్వామినాధన్, డబ్ల్యుహెచ్ఓ మాజీ ప్రధాన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టేవ్, డీన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, సింగపూర్ విశ్వవిద్యాలయం, డాక్టర్ గగన్ దీప్ ఖాన్, డైరెక్టర్ , బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్, ఎఐజి హాస్పిట్ హైదరాబాద్. ప్రొఫెసర్ మార్గరెట్ ఎలిజిబెత్ క్రుక్, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డాక్టర్ నిఖిల్ టాండన్, ప్రొఫెసర్ ఎయిమ్స్ న్యూఢిల్లీ, రిజ్వాన్ కొయిట, ఛైర్మన్ నేషన్ ఎక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పటల్స్, శ్రీకాంత్ నాదముని, ఖోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకులు. మిస్ ఆర్తి అహుజా, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఉంటారు.

# కొత్త సిజెఐగా సూర్యకాంత్

>> స్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును రాష్ట్రపతి భవన్ వద్ద వదిలేసి, తన స్వంత కారులో ఇంటికెళ్లిపోయాడు. అధికారిక కారును కొత్త సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం వదిలివెళ్లినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థలో పేరుకుపోయిన కేసులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. సత్వర న్యాయాన్ని అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేసులు భారీగా పేరుకుపోవడం సరికాదని వ్యాఖ్యానించారు. వాటిని పరిష్కరించడం తన ప్రధాన కర్తవ్యమని చెప్పారు. జిల్లా, సబ్-కోర్టుల పనితీరులో ఉన్న సవాళ్లను గుర్తించడానికి హైకోర్టులతో సంప్రదింపులు జరుపుతానని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను విచారించడానికి ఐదు, ఏడు, తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనాలను నియమిస్తానని, అతి త్వరలోనే ఈప్రక్రియ పూర్తవుతుందని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కోర్టులపై భారాన్ని తగ్గించడానికి మధ్యవర్తిత్వం, ఇతర ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రాలు, కేంద్రం మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి కమ్యూనిటీ మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతల చేపట్టిన రోజునే 15 కేసులు విచారించి తనదైన ముద్ర వేశారు. అందరికీ సత్వర న్యాయమందించడమే లక్ష్యమని చెప్పిన మాటలకు కట్టుబడి సిజెఐ కార్యరూపంలోకి దిగారు.

**ఎవరీ జస్టిస్ సూర్యకాంత్ అంటే...**

1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో సూర్యకాంత్ ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బీహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.

# ధర్మేంద్ర ఇకలేరు

>> ఆయన సూపర్ హిట్ చిత్రాల్లో షోలే, ధరమ్ వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే, గజబ్, దో దిశాయే, ఆంఖే, షికార్, ఆయా సావన్ ఝూమ్ కే, జీవన్ మృత్యు, మేరా గావ్ మేరా దేశ్, యాదోం కీ బారాత్ సహా మరెన్నో ఉన్నాయి. 1935 డిసెంబర్ 5వ తేదీన జన్మించిన ధర్మేంద్ర అసలు పేరు ధరమ్ సింగ్ డియోల్. సన్నీ డియోల్, బాబీ డియోల్, ఇషా డియోల్ ఆయన సంతానమే. 1960లో దిల్ భీ తేరా హమ్ బీ తేరాతో ధర్మేంద్ర నటుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఆయన చివరి చిత్రం ఇక్కీస్ త్వరలో విడుదల కానుంది. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి బిజెపి ఎంపీగా గెలుపొందారు. ఆమిర్ ఖాన్, అభిషేక్ బచ్చన్ వంటి ప్రముఖులు విలే పార్లేలోని శ్మశానవాటికకు చేరుకుని ఆయనకు నివాళులు అర్పించారు. 1935లో పంజాబ్‌లో జన్మించిన ధర్మేంద్ర, 1950ల చివర్లో ఫిల్మ్‌ఫేర్ మ్యాగజైన్ నిర్వహించిన జాతీయ స్థాయి టాలెంట్ హంట్ ద్వారా వెలుగులోకి వచ్చారు. ఎందరో యువకులతో పోటీపడి విజేతగా నిలిచి, సినీ రంగంలోకి అడుగుపెట్టారు. అందమైన రూపం, సహజమైన నటనతో అనతికాలంలోనే ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. రొమాంటిక్ హీరోగా, యాక్షన్ స్టార్‌గా, కామెడీ నటుడిగా ఇలా అన్ని పాత్రలలోనూ అద్భుతంగా రాణించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగాంచారు. తొలి సినిమాకు సంతకం చేసే సమయంలో తనకు పెద్ద మొత్తంలో అడ్వాన్స్ వస్తుందని ధర్మేంద్ర ఎంతో ఆశపడ్డారు. కనీసం 500 రూపాయలైనా ఇస్తారని ఉత్సాహంగా ఎదురుచూశారు. కానీ, నిర్మాత టి.ఎం. బిహారీ, ఆయన సహచరుడు ఠక్కర్ తమ జేబుల్లో ఉన్న డబ్బంతా తీసి కేవలం 51 రూపాయలను ఆయన చేతిలో పెట్టారు. ధర్మేంద్ర స్వయంగా 1977లో ఓ ఉర్దూ మ్యాగజైన్‌లో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. వాస్తవానికి ఆయన మొదట షోలా ఔర్ షబ్నమ్ సినిమాకు సంతకం చేసినప్పటికీ, దిల్ భీ తేరా హమ్ భీ తేరేఖీ ముందుగా విడుదల కావడంతో అదే ఆయన తొలి చిత్రంగా నిలిచింది. కష్టకాలంలో ఆయనకు అండగా నిలిచింది తొలి చిత్ర దర్శకుడు అర్జున్ హింగోరానీ. చేతిలో ఆ 51 రూపాయలు తప్ప ఏమీ లేని ధర్మేంద్రకు హింగోరానీ తన ఇంట్లోనే ఆశ్రయంకల్పించారు. అంతేకాదు, భోజనానికి కూడా ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత కూడా వీరి బంధం కొనసాగింది. హింగోరానీ తీసిన అనేక చిత్రాలలో, ముఖ్యంగా కె అక్షరంతో మొదలయ్యే టైటిల్స్ ఉన్న కహానీ కిస్మత్ కీ, ఖేల్ కిలాడీ కా, కాతిలోం కే కాతిల్ వంటి సినిమాల్లో ధర్మేంద్రనే హీరోగా నటించారు. కొన్ని చిత్రాల్లో ఆయన కుమారుడు సన్నీ డియోల్ కూడా నటించడం విశేషం. ఫూల్ ఔర్ పత్తర్ చిత్రంతోస్టార్‌గా ఎదిగిన ధర్మేంద్ర, షోలేలో పోషించిన వీరూ పాత్రతో చరిత్రలో నిలిచిపోయారు. చుప్కే చుప్కే తో తన కామెడీ టైమింగ్‌ను నిరూపించుకోగా, యాదోంకీ బారాత్ వంటి చిత్రాలతో యాక్షన్ హీరోగా స్థిరపడ్డారు. సినీ రంగానికి ఆయన చేసిన సేవలకు గానూ భారత ప్రభుత్వం ఆయన్ను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. తన నటన, నిరాడంబరతతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ధర్మేంద్ర, భౌతికంగా దూరమైనా తన సినిమాల ద్వారా ఎప్పటికీ చిరంజీవిగా నిలిచిపోతారు



సోమవారం అమృత్‌సర్‌లోని స్వర్ణాలయం వద్ద సిక్కులు 'నగర కీర్తన' చేసిన దృశ్యం

# ఆలయ అభివృద్ధికి చర్యలు

>> దీంతో పాటు ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ సహాయంతో పొంగుటూరు, లక్కవరం మధ్య గోతుల మయంగా ఉన్న రహదారికి రూ.1.5 కోట్లతో మరమ్మతులు చేయించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరశీలించారు.

**30 ఎకరాల భూమి పత్రాలు ఆలయ అధికారులకు అందజేత**

శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ ృ నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పవన్ కల్యాణ్ గత పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి భూమి ఇప్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 30 ఎకరాల భూ కేటాయింపుకి సంబంధించిన పత్రాలు సోమవారం పవన్ కల్యాణ్ ఆలయ అధికారులకు అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్‌కి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షధ్వానాలతో ధన్యవాదాలు తెలియజేశారు.

**ఐ.ఎస్. జగన్నాథపురంలో మ్యాజిక్ డ్రెయిన్ పరిశీలించిన పవన్**

ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలించారు. డ్రెయిన్ నిర్మాణంలో ఎన్ని పొరలు ఉంటాయి? ఎంత లోతులో నిర్మించారు? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న ఇంటి నుంచి ఒక బిందె నీటిని వంపి పని తీరుని పరిశీలించారు. రూ.77,173 నిర్మాణ వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేవలం మూడు రోజుల్లో ఈ డ్రెయిన్ నిర్మాణం పూర్తి చేసినట్టు అధికారులు తెలియజేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో మురుగు నీటి నిర్వహణ మెరుగుపర్చేందుకు ఈ మ్యాజిక్ డ్రెయిన్ వ్యవస్థను తీసుకువచ్చారు. మలి విడత పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఐ.ఎస్.జగన్నాథపురంలో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలించిన పవన్ కల్యాణ్ పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా గ్రామాల్లో కూడా దశలవారీగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# రైతుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు: జగన్

>> పబ్లిసిటీ స్టంటే 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం అని జగన్ అభియోగించారు.ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టింగ్‌లో సిఎం చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు.. పంటల ధరలు పతనమై దీన స్థితిలో ధరల స్థిరీకరణకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఈ 18 నెలల కాలంలో 16 సార్లు ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతే కనీసం ఒక్కసారైనా ఇన్‌పుట్ సిబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. ఉచిత పంటల బీమాను రద్దు చేశారన్నారు. తుపాను సహా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన, బీమా పరిధిలో లేని లక్షలాది మంది రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. అలాగే రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. పిఎం కిసాన్‌తో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ రెండేళ్లలో రూ.40 వేలకు రైతులకు ఇచ్చింది రూ.10 వేలు మాత్రమేనని చెప్పారు. చంద్రబాబు మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసారు. ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిరక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

# నైతిక విలువల విద్య

>> నుంచే మొదలు కావాలి. తల్లిదండ్రులుగా మనపై ఉన్న పెద్ద బాధ్యత ఇది. తెలుగుభాషలో కొన్ని వాడుక పదాలు ఉన్నాయి.. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, అడపిల్లలా ఏడవొద్దు అని ఎవరైనా తక్కువగా మాట్లాడితే నాకు చాలా బాధ కలిగేది. అలాంటి మాటలకు పూర్తిగా ఫుల్ స్టాప్ పెట్టాలి. అలాంటి మాటలు ఎవరు మాట్లాడినా మా లోకేష్ అన్నకు చెబుతామని చెప్పండి. మహిళలను గౌరవించినపుడే సమాజం బాగుపడుతుంది.. సినిమాల్లో, వెబ్ సీరీస్‌ల్లో మహిళలను అవమానించే డైలాగులు, సన్నివేశాలు ఉండకూడదు అని సిఎం, ఉప ముఖ్యమంత్రితో చర్చించాం" అని మంత్రి లోకేష్ వివరించారు.

**సమాజంలో మార్పు కోరుకుంటున్నా**

"విద్యాశాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత పాఠ్య పుస్తకాలు పరిశీలించాను. అందులో ఇంటి పనులు చేస్తున్న ఫోటోలన్నీ మహిళలవే కనిపించాయి. వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి, 50-50గా మార్పు చేశాము. పనులు చేస్తున్న మగవారి ఫోటోలు కూడా 50శాతం పెట్టాం. ఇంటిపనుల కూడా ఇద్దరూ సమానంగా చేయాల్సి ఉంది. నేను అమెరికాలో చదుకునేటప్పుడు నా భార్య బ్రహ్మణి నేను ఇంటిపనులు చెరోసగం చేసేవాళ్లం. మాకు ఎలాంటి భేషజం లేదు. అలాంటి మార్పు సమాజంలో రావాలని బలంగా నమ్ముతున్నా అన్నారు.

**తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టండి**

"కెజి నుంచి పిజి వరకు కరిక్యులమ్ ప్రక్షాళన చేస్తున్నాం. అందులో ఇప్పటికే తొలి అడుగు వేశాం. పిల్లలకు అందించే బ్యాగులు, పుస్తకాలు, బెల్ట్‌లపై రాజకీయపరమైన ఆనవాళ్లు లేకుండా చేశాం. వాటిపై ఎక్కడా మంత్రి, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఫోటోలు లేవు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి పేరుతో విద్యార్థులకు కిట్స్ అందించాం. డొక్కా సీతమ్మగారి పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రతి శనివారాన్ని నో బ్యాగ్ డే గా ప్రకటించాం. మేము బాధ్యత గల ప్రభుత్వంగా పనిచేస్తున్నాం. ఎంతోమంది మహనీయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థానాలకు చేరుకున్నారు. మీ అందరిలో ఆ శక్తి ఉంది. తల్లిదండ్రులు ఎంతో త్యాగం చేసి ప్రతిరూపాయి మీకోసం ఖర్చుపెడుతున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. సమాజంలో నైతిక విలువలు చాలా అవసరం అన్నారు.

**మాకు చాగంటి దిశానిర్దేశం చేయాలి**

"మాకు మార్గదర్శకత్వం ఇచ్చి నడిపించాల్సిన బాధ్యత చాగంటిపై ఉంది. 42ఏళ్ల వయసులో తాను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాను. దీనిని ప్రజలు నాపై పెట్టిన పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నా. మీ డైరక్షన్‌లో పనిచేయడానికి విద్యాశాఖ యంత్రాంగ యావత్తు సిద్ధంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలను అన్ని జిల్లాలు, పార్లమెంటు నియోజకవర్గాలు, అసెంబ్లీ కేంద్రాల్లో నిర్వహించాలన్నది నా ఆలోచన. కేవలం ఉపాధ్యాయులు, పిల్లలతోనే కాకుండా ప్రజలను కూడా భాగస్వాములను చేసి చైతన్యం తీసుకురావాలి.. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల సాధనలో నెం.1గా చేయాలని మేమంతా తపనతో పనిచేస్తున్నాం. నైతిక విలువలుకూడా ఉన్నపుడు ఎపి అన్నిరంగాల్లో అగ్రగామిగా తయారవుతుంది, అందుకు మీరు మాకు మార్గదర్శకత్వం వహించాలి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ ృశా తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత అభివృద్ధికి 5 సూత్రాలు

>> గాలను మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టామన్నారు. వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకురావడం ద్వారా రైతుల సాగును లాభసాటి చేసేందుకు ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుంచి 29వరకూ "రైతన్నా మీకోసం" పేరుతో కార్యక్రమాలు చేపడతున్నామని, డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు నిర్వహిస్తామని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా రైతు నిలబడేలా, వ్యవసాయం కొనసాగించేలా ఒక వ్యవస్థ ఉండాలి. రైతుకి భరోసా ఇవ్వగల శాశ్వత పరిష్కారాన్నిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకువస్తున్నారు. ఆ నిర్ణయమే"రైతన్న మీకోసం కార్యక్రమం అని పేర్కొన్నారు.

**ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలి..**

రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉండటంతో, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. రైతు బలపడితేనే గ్రామం బలపడుతుంది. గ్రామం బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది. అందుకే ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. రైతు ఆదాయం పెంపు, ఇన్‌పుట్ వ్యయాల తగ్గింపు, పంటలకు హామీ ధర, ప్రకృతి విపత్తుల్లో రక్షణ, మార్కెట్ స్థిరీకరణ, శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. అందుబాటు లోన్లు, పంట బీమా, నీటి వనరుల మెరుగుదల, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు సేవా కేంద్రాల బలపరచడం వంటి చర్యలు రైతు కుటుంబాల అభివృద్ధి వైపు స్పష్టమైన అడుగులని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు స్వయం సమృద్ధి సాధించే పరిస్థితులను క్రమబద్ధంగా సృష్టిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి రైతు ఇంటికి వెళ్లి పంచసూత్రాలను కనీసం 20 నిమిషాలపాటు వివరించేందుకు పెద్దస్థాయి కార్యక్రమం చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఈ పంచసూత్రాలు ఏమిటి? రైతుకి ఎలా మేలు జరుగుతుంది? భవిష్యత్తులో ఎలా స్థిర ఆదాయం వస్తుంది? ఏ ఇబ్బందులు లేకుండా వ్యవసాయం ఎలా ముందుకు సాగుతుంది? అనే విషయాలు ప్రతి రైతుకు స్పష్టంగా చెప్పడం మా లక్ష్యమని తెలిపారు. నీటి పారుదల, రైతు అభివృద్ధికి మొదటి అస్త్రం అని, వ్యవసాయం చేయాలంటే ముందుగా నీరు అవసరం. నీరు లేకపోతే రైతు కష్టమే. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి రంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నారని వివరించారు.

**యాంత్రికరణ అగ్రిటెక్ రైతు భవిష్యత్ ఆయుధం.**

వ్యవసాయంలో కూలీల ఖర్చులు పెరుగుతున్నాయని, అందుకే యాంత్రికరణ తప్పనిసరి అని మంత్రి అన్నారు. ఒకప్పుడు ట్రాక్టర్ కనిపించినా ఆశ్చర్యపోయేవాళ్లం, ఇప్పుడు ప్రతి గ్రామంలో యాంత్రికరణే ఆధారం, కోత నుండి మోత వరకు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో అన్ని యాంత్రికరణ పరికరాలు అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని, రైతులు దీనిని వినియోగిస్తేనే లాభాలు ఎక్కువగా వస్తాయని అన్నారు. పంట పండిస్తే సరిపోదు. స్థానికంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఉంటేనే రైతుకి అసలు లాభం వస్తుందని మంత్రి చెప్పారు. అధిక దిగుబడులు వచ్చినా ధరలు రాక రైతులకి జరిగిన ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అండగా నిలిచిందని, బడ్జెట్‌లో 300 కోట్లు పెట్టినా, అవసరాన్ని బట్టి దాదాపు 1000 కోట్లు ఖర్చు చేసి రైతు పంటలు కొనుగోలు చేసామన్న విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అభివృద్ధిపై జగన్ ఓపెన్ డిబేట్‌కు రావాలని, లేదా అసెంబ్లీకి వస్తే చర్చించుకుందామని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

## వారం - వర్జ్యం

**25-11-2025, మంగళవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**మార్గశిరమాసం, దక్షిణాయణం**
**శరద్ ఋతువు, శుక్లపక్షం**
పంచమి రా.10.54
ఉత్తరాషాఢ రా.11.55,అనూరాధ కార్తె
వర్జ్యం : తె.4.11-5.53
దు.ఉ.8.32-9.17, రా.10.03-10.48
శుభసమయం : ఉ.5.30-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** కొన్నిన మొండి బాకీలు వసూలవుతాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరుల నుండి శుభవార్తలు.

**మిథునం:** ఉద్యోగులకు కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

**కర్కాటకం:** సున్నితమైన మనస్తత్వం కలిగిన వారితో కలిసి ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్వల్ప ధనలాభం కల్గుతుంది.

**సింహం:** పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి. వివాహ యత్నాలు ఫలిస్తాయి. సంతానమునకు నూతన విద్యావకాశాలు.

**కన్య :** బంధువర్గంతో ఏర్పడిన విభేదాలు మరింత ఇబ్బందికరంగా మారక ముందే తగు జాగ్రత్తలు పాటించండి.

**తుల :** చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలుతీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆహార, ఆరోగ్య నియమాలను పాటిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో ఎదురైనా ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. ఋణ బాధలు తొలగుతాయి.

**మకరం:** ముద్రణా, ప్రచురణ వ్యాపార రంగాలలోని వారికి అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు ఊరట కలిగిస్తాయి.

**కుంభం:** విదేశాలు, విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. అధిక ధనార్జనకు విదేశీయానమే మేలని భావిస్తారు.

**మీనం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. చేపట్టిన పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఏ క్షణమైనా జాబ్ క్యాలెండర్

## విభాగాల వారీగా ఖాళీల సమాచార సేకరణ పూర్తి

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏ క్షణమైనా జాబ్ క్యాలెండర్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే విభాగాల వారీగా ఖాళీల సమాచారాన్ని సేకరించింది. ఆయా శాఖల్లో మంజూరైన పోస్టులు, ఖాళీలు, కాంట్రాక్టు ఉద్యోగుల పూర్తి వివరాలను సేకరించే పనిలో పడింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయిస్తోంది. ఇప్పటికే కొన్ని విభాగాలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసింది. మరికొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇందులో ఖాళీల వివరాలను ఆయా విభాగాధిపతులు నిర్ధారించాల్సి ఉంది. అందిన మాచారం మేరకు అన్ని శాఖల్లో దాదాపు 30 శాతం మేర ఖాళీలు ఉన్నట్లు తెలుస్తుంది. వీటిలో కొన్ని పోస్టుల్లో కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. డీఆర్‌కు వచ్చే ఖాళీలు 99 వేల వరకు ఉండే అవకాశం ఉంది. మరో 24 విభాగాలు ఖాళీల వివరాలను నిర్ధారించలేదు. అలాగే ఇంకో 21 శాఖల వివరాల నమోదు ప్రాసెస్‌లో ఉంది. ఇవన్నీ పూర్తయితే మొత్తం ఖాళీల లెక్క ఓ కొలిక్కి వస్తుంది

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు ఇవే..**

రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలు ఉన్నాయి. ఈ శాఖలోని 4,787 ఖాళీలను అధికారులు నిర్ధారించారు. ఇందులో నేరుగా నియామకాలకు వచ్చేవి 2,552 వరకు పోస్టులు ఉన్నాయి. ఉన్నత విద్యా శాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో 3 వేలకు పైగా ఉన్న ఖాళీలను కోర్టు కేసులు తొలగించి భర్తీ చేసేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న 27వేల ఖాళీల్లో 23 వేల పోస్టులను నియమించుకునే అవకాశం ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకుపైగా ఖాళీలు ఉండగా.. వీటిల్లో 2,600 పోస్టులు నియామకాలకు సిద్ధంగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 3 వేలకు పైగా ఖాళీలుండగా.. వీటిలో డీఆర్ పోస్టులు 2,400 వరకు ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖలో 26 వేల వరకు పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. మరో మూడు వేల పోస్టులను ఇన్‌సర్వీస్ పదోన్నతులతో భర్తీ చేస్తారు. మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో 2,400 ఖాళీలు ఉన్నాయి. వీటిలో 1,820 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. పాఠశాల విద్యలో బోధన, బోధనేతర అన్ని రకాల ఖాళీలు కలిపి 30 వేల వరకు ఉండొచ్చని అంచనా. ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో 10 వేల వరకు పోస్టులు ఉండే అవకాశం ఉంది. ఇక పాఠశాల విద్య శాఖతో సహా దాదాపు 24 విభాగాల్లో ఖాళీల వివరాలను ఇంకా నిర్ధారించలేదు. వీటన్నింటి లెక్కలు తేలితే నిరుద్యోగుల ఆశలు మళ్లీ చిగురించే అవకాశం ఉంది.

# తూర్పు తీరానికి వైజాగ్‌ను ఆర్థిక ఇంజిన్‌గా మారుస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతూ, దేశంలోనే అత్యంత శక్తివంతమైన తీరప్రాంత కేంద్రంగా రూపాంతరం చెందుతోందని ప్రముఖ జాతీయ ఆంగ్ల దినపత్రిక ప్రచురించిన కథనంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ కథనంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, విశాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వ లక్ష్యాలను స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వేగంగా విస్తరిస్తున్న టెక్ రంగం, ఏఎంటిజెడ్ నాయకత్వంలోని మెడ్‌టెక్ హబ్, అద్భుతమైన సహజ సౌందర్యం కలగలిపి విశాఖలో అనంతమైన అవకాశాలకు తలుపులు తెరుస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గూగుల్ ఎఐ పెట్టుబడుల నుంచి అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌ల వరకు, హిల్‌టెక్ క్యాంపస్‌ల నుంచి కొత్త ఎయిర్‌పోర్ట్, మెట్రో రైల్ నిర్మాణం వరకు ప్రతీ అంశం వైజాగ్ ప్రగతికి నిదర్శనమని ఆయన వివరించారు.

# హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యూటీ పరిమితి పెంపు

## రూ.20 లక్షల నుండి 25 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రభుత్వపు కేంద్ర న్యాయశాఖ లేఖను అనుసరించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులకు గ్రాట్యూటీ పరిమితిని పెంచుతూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2024 నుండి గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.20 లక్షలునుండి రూ.25 లక్షలుకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినట్లు మంత్రి తెలిపారు.

# ధర్మేంద్ర మృతికి పవన్ సంతాపం

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ నటులు ధర్మేంద్ర కన్నుమూశారని తెలిసి చింతించానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ధర్మేంద్ర మృతిపై సంతాప ప్రకటన విడుదల చేసారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. హిందీ చిత్ర పరిశ్రమలో తొలి తరం యాక్షన్ హీరోగా సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. అందుకే ఆయన్ని యాక్షన్ కింగ్, హీమ్యాన్ అని అభిమానంగా పిలుచుకునేవారు. షోలే, చుప్కే చుప్కే, ధర్మ్ వీర్, సీతా ఔర్ గీత, యాదోం కి బారాత్ లాంటి చిత్రాలతో నటనలో తనదైన శైలి చూపించారు. 2004 నుంచి అయిదేళ్లపాటు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా జీవితంలో ఉన్నారు. ధర్మేంద్ర గారి కుమారులు శ్రీ సన్నీ డియోల్, శ్రీ బాబి డియోల్, సతీమణి శ్రీమతి హేమమాలినికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

# నేటి నుంచి కడప జిల్లాలో మూడు రోజుల పాటు జగన్ పర్యటన

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కడప జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించ నున్నారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో అయన జిల్లాలో పర్యటన షెడ్యూలు విడుదలైంది. వ్యక్తిగత కార్యక్రమాలు,ప్రజాదర్బార్‌తో పాటు పలు కీలక ప్రైవేట్ కార్యక్రమాలలో జగన్ పాల్గొననున్నారు. పర్యటనలో భాగంగా, నవంబర్ 25వ తేదీన ఆయన మధ్యాహ్నం బెంగుళూరు నుంచి ప్రత్యేక వాహనంలో కడప జిల్లా పులివెందులకు చేరుకుంటారు. ప పులివెందులకు చేరుకున్న అనంతరం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు,పార్టీ కార్యకర్తలు,నాయకులతో ఆయన సమావేశమై వారి సమస్యలను,వినతులనను స్వీకరించే అవకాశం ఉంది.నవంబరు 26వ తేదీన ఆయన పూర్తి స్థాయిలో ప్రైవేట్ కార్యక్రమాలకు కేటాయించారు. ఈ రోజు ఆయన స్థానిక నాయకులకు సంబంధించిన వివాహ వేడుకకు హాజరవుతారు. దీంతో పాటు పలువురిని వ్యక్తిగతంగా లిసి మాట్లాడనున్నారు. అనంతరం, పర్యటన ముగించుకుని నవంబర్ 27వ తేదీన పులివెందుల నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరిగి బెంగుళూరుకు పయనం కానున్నారు. మూడు రోజుల పర్యటన నేప థ్యంలో, పులివెందుల లోని క్యాంప్ కార్యాలయం,పరిసర ప్రాంతాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా ఏరా ్పట్లు చేస్తున్నారు.

# సిఎం చంద్రబాబు చర్యలతో వక్ఫ్ ఆస్తుల రక్షణకు మార్గం

## - రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**సచివాలయం,నవంబర్ 24,ప్రభాతవార్త :** ఉమ్మీద్‌చట్టం అమలు ప్రారంభదశలో ముతవల్లిల నిరసన,న్యాయపరమైన అనిశ్చితి అలాగే ఉమ్మీద్ పోర్టల్లో నెలకొన్న సాంకేతిక సమస్యల వలన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 4,748రిజిస్టర్డ్,10వేలకు పైగా అన్‌రిజిస్టర్డ్ వక్ ్ఫఆస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ తీవ్రంగా నెమ్మదించిందని ఏపి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.ప్రస్తుత గడువుతో వేలాది వక్ ్ఫ ఆస్తుల డేటా అప్‌లోడ్ పూర్తి చేయడం కష్టంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ఈ నెమ్మ దింపుతో ముస్లిం సమాజంలో ఆందోళన పెరిగిందని తెలిపారు.ఈ మొత్తం పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు నివేదించగానే ఆలస్యం చేయకుండా ఉమ్మీద్ పోర్టల్ అప్‌లోడ్ గడువును మరో 12నెలలు పొడిగించగానే ఆలస్యం రిజిజు జీ కి లేఖ రాశారని వివరించారు. చంద్రబాబు వేగ వంతమైన నిర్ణయం వక్ ్ఫ ఆస్తుల రక్షణపై రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన,కట్టుదిట్టమైన ధోరణిని చూపుతుందని తెలిపారు.వక్ ్ఫ ఆస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుందో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఏ ఒక్క ఆస్తి డేటా కూడా మిస్ కాకుండా అన్ని వివరాలను ఖచ్చితంగా నమోదు చేస్తున్నామని తెలిపారు.వక్ఫ్ ఆస్తులు ఒక తరానికి చెందినవి కాదని తరతరాలకు రక్షించాల్సి న విశ్వాస సంపదని,వాటి రక్షణ తమ కర్తవ్యమే కాదు కట్టుబాటు అని అన్నారు.మొత్తం 14వేలకు పైగా ఉన్న వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్ పూర్తి చేసి భద్ర పరచడానికి వక్ ్ఫ బోర్డు సిద్ధంగా ఉందన్నారు.

# అవగాహన రాహిత్యం



**ఉపయోగంలోకి రాని సొంత నెయ్యిప్లాంట్ ! - నిర్వహణ భారమనే రిబ్బన్ కత్తిరింపునకు దూరం!**

**ప్ర భాత వార్త ప్ర తినిధి - తిరుమల:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యనైవేద్యాల తయారీనుండి అన్నప్రసాదాల తయారికీ వినియోగించేందుకు అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యిని టిటిడినే సొంతంగా సమకూర్చుకునేందుకు ఏర్పాటుచేసిన నెయ్యిప్లాంట్ రెండున్నరేళ్ళుగా ఉపయోగంలోకి రాకపోతోంది. దాదాపు ఇరవైకోట్లరూపాయల వరకు పక్కాభవనం, అత్యాధునిక యంత్రాల కొనుగోలుకు టిటిడి నిధులు వెచ్చించింది. నెయ్యిప్లాంట్‌ను ఎప్పుడో అందుబాటులోకి తీసుకురావాలని గత టిటిడి బోర్డు పెద్దలు నిర్ణయించినా నిర్వహణకు ఆసక్తిచూపేవారే లేకపోవడంతో ఈ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. నెయ్యిప్లాంట్ భవన నిర్మాణాన్ని కూడా ఆప్కాన్స్ సంస్థ చేపట్టింది. అప్పటి బోర్డు ఇందుకు అన్ని రకాల సన్నాహాలు చేసింది. అయితే రిబ్బన్‌కత్తిరించేందుకు ముహూర్తం ఖరారుకాలేదు.తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ మూడుపూటలా రుచికరంగా నెయ్యితో తయారుచేసే నైవేద్యప్రసాదాలతో బాటు అన్నప్రసాదాలకు స్వచ్ఛమైన ఆవునెయ్యి వినియోగిస్తుంటారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలతోబాటు తిరుమలలోని గోశాలలో దేశవాళీ గోవులు 500 వరకు ఉన్నా యి. ఇవన్నీ కూడా గతంలోనే దాతల సహ కారంతో గోశాలకు చే ర్చారు. వీటితో పాల ఉత్పత్తి పెరిగింది. రెండు వేల వరకు ఆవులు గోశాలలో ఉన్నాయి. ప్రతిరోజూ వీటిద్వారా దాదాపు వెయ్యిలీటర్లపైగా పాలు సేకరిస్తున్నా 700 లీటర్ల వరకు పాలు తిరుమలకు వస్తున్నాయి. అన్నప్రసాదాలతో బాటు తిరుమలలోని క్యూలైన్లు, కంపార్టు మెంట్లలో వేచివుండే భక్తులకు పాలు, టీ,కాఫీ ఈ పాలనే వాడుతూన్నారు. ఇదేగాక ప్రతి శుక్రవారం వేకువజామున మూలవిరాట్టుకు నిర్వహించే అభిషేకసేవలో స్వచ్ఛమైన దేశవాళీ గోవుల పాలనే వినియోగిస్తున్నారు. గతంలో టిటిడికి అవసరమైన ఆవునెయ్యి స్వచ్ఛమైనది రాకపోతుందనే గ్రహించిన టిటిడి అధికారులు సొంతంగా దేశవాళీ గోవుల నుండి సేకరించిన పాలద్వారా నాణ్యమైన నెయ్యిని రాబట్టాలని యోచించారు. తిరుపతిలోని టిటిడి నెయ్యిప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకు రావడానికి రోజుకు 2వేల లీటర్లు పాలు అవసరం. దీనిద్వారా 80 కిలోల నెయ్యి తయారుచేయవచ్చునేది నిపుణుల అంచనా. రోజుకు 15వేల లీటర్లు పాలు సేకరిస్తే 650కిలోల నెయ్యి ఉత్పత్తి చేయవచ్చనే ఆలోచనతో తిరుపతిలో ప్లాంట్ నెలకొల్పడం సదుద్దేశం. కానీ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నెలకొల్పినా వినియోగంలోకి తీసుకురాలేకపోతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోని టిటిడి బోర్డు పూర్తిగా వ్యయాన్ని తగ్గించి స్వామివారి నిధులు దుబారా కాకుండా చూస్తున్నా నెయ్యిప్లాంట్‌ను అందుబాటులోకి తెస్తే ఇంకా కొంతవరకు ఖర్చులు తగ్గుతాయి. అంతేగాక స్వచ్ఛమైన ఆవునెయ్యితోనే దేవదేవునికి నైవేద్యప్రసాదాలు తయారీచేసేందుకు మార్గం సుగమమనేది టిటిడి వర్గాల సమాచారం. మరీ టిటిడి బోర్డు, అనుభవజ్ఞుడైన ఇఒ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ నెయ్యిప్లాంట్‌ను వినియోగించుకునేలా చూడటంలో మరింత సఫలీకృతులవుతారేమో చూడాల్సి ందే.

# ఇక స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు

## ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష





**విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందిస్తున్న పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షి ంచాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు , స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలని సీఎం అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష ్యమని సీఎం పేర్కొన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం సూచనలు ఇచ్చారు.

# లడ్డూ కల్తీపై పవన్ మరోసారి భావోద్వేగ స్పందన

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** లడ్డూ కల్తీపై పవన్ కల్యాణ్ మరోసారి బావోద్వేగంగా స్పందించారు. వారు మన నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారని భావోద్వేగంతో ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఐదేళ్ల కాలంలో సగానికి పైగా భక్తులు ఇచ్చిన లడ్డూ నెయ్యి కాని నెయ్యితో తయారు చేశారని సిట్ గుర్తించింది. ఈ అంశంపై మీడియాలో వచ్చిన కథనాన్ని షేర్ చేసిన పవన్ కల్యాణ్.. తన ఆవేదన వ్యక్తం చేసారు. మన తిరుమల కేవలం ఆలయం కాదు అది మన భక్తికి మూలం. గత ప్రభుత్వ హయాంలో (2019-24) అంచనా ప్రకారం 10.97 కోట్ల మంది మీరు.. మీ బంధువులు.. తనతో సహా అందరూ తిరుమల ఆలయానికి వెళ్లామన్నారు. ప్రతిరోజూ 60,000 మంది భక్తులు సామాన్యుడి నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తితో సహా అత్యున్నత రాజ్యాంగ ప్రముఖుల వరకు వెళ్లారన్నారు. మనం ఎంతో భక్తి భావంతో వెళ్తే.. మునుపటి టిటిడి బోర్డు, అధికారులు మన హృదయాలను విచ్ఛిన్నం చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వారు మన భక్తికి ద్రోహం చేశారు.. ప్రతి ఒక్క భక్తుడు మోసపోయాడు. వారు నియమాలను ఉల్లంఘించలేదు మనం వారిపై ఉంచిన పవిత్ర నమ్మకాన్ని వారు విచ్ఛిన్నం చేశారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత ఘోరంగా కల్తీ చేసి.. మళ్లీ అందులో అది కల్తీ కాలేదు.. ఇది కల్తీ కాలేదని కబుర్లు చెబుతున్నారు.

# సమాజ ఉద్ధరణకు విద్య తోడ్పడాలి

## అమ్మకు చెప్పలేని పని జీవితంలో చేయకూడదు

## విలువల విద్యాసదస్సులో చాగంటి

**విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజాన్ని ఉద్ధరించడానికి విద్య ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో నిర్వహించిన "విలువల విద్యాసదస్సు"లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ.. విలువల విద్య గురించి ప్రవచిస్తూ నాకు ఈ కర్తవ్యాన్ని అప్పగించినప్పుడూ సిఎం చంద్రబాబు నాతో ఒక మాట అన్నారు. నైతికత అనేది కుటుంబంలో ప్రారంభం కావాలని అన్నారు. తల్లి మాట వినడం, తండ్రి మాట వినడం, అన్నదమ్ములను ప్రేమించడం ప్రారంభమైతే.. సమాజాన్ని ప్రేమించడం తనంత తానుగా అలవాటవుతుంది. ఇవాళ కుటుంబాల్లో విలువలు తగ్గిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, అవగాహన తగ్గిపోతోంది. కాబట్టి మీరు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు చేసినా, ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసినా కుటుంబ విలువలను దృష్టిలో పెట్టుకుని కుటుంబ విలువలు పెరగడానికి దోహదపడే విధంగా మీ ప్రవచనాలు, ప్రసంగాలు చేయాలని సిఎం చంద్రబాబు కోరారు" అని గుర్తుచేశారు. "కుటుంబం అనేది భగవంతుడు మనకు ఇచ్చిన గొప్ప వరం. తల్లి కడుపున పుడతాం. నిజానికి ఈ తల్లి కడుపున పుట్టాలి అని ఎవరూ నిర్ణయించుకోరు. తల్లి కడుపులో 9 నెలలు పెరుగుతాం. కంటికి రెప్పలా తల్లి తన పిల్లలను కాపాడుకుంటుంది. తండ్రి గొప్ప ధనవంతుడు కావొచ్చు, గొప్ప అధికారి కావొచ్చు.. కానీ పుట్టినటువంటి పసిబిడ్డ ఆకలితో ఏడుస్తుంటే.. ఆ పసిబిడ్డకు పాలు పట్టగలిగినటువంటి శక్తి అమ్మకు మాత్రమే ఉంటుంది. బిడ్డను రక్షి ంచుకోవాలనే తాపత్రయం, తిరుగులేని ప్రేమ తల్లికి మాత్రమే ఉంటుంది. అది కేవలం మనిషిలోనే కాదు.. ప్రతి ప్రాణిలో ఉంటుంది. స్త్రీ ప్రాణి ఎక్కడున్నా బిడ్డలను కడుపులో పెంచుకోవడం, కడుపును గర్భాలయం చేయడం, కన్నబిడ్డలకు పాలిచ్చి పెద్దచేయడం, అంత ప్రేమతో స్త్రీ చేసే త్యాగం లేకపోతే సమాజం లేదు. శంకరాచార్యుల వారు అమ్మ మీద మాత్రమే ఐదు శ్లోకాలు చెప్పారు. అమ్మలాంటి ప్రాణి లోకంలో లేదు" అని చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ॥అమ్మ అంటే ప్రేమైక మూర్తి. అమ్మలాంటి వ్యక్తి జీవితంలో ఇక దొరకదు. జీవితంలో అన్నిటికన్నా పెద్ద నేరం ఏమిటంటే.. అమ్మకు చెప్పలేము అన్న పని మనం చేయడమే. ఏం పని మనం చేస్తామో ఆ పని అమ్మకు చెప్పగలగాలి. అమ్మకు చెప్పలేని పని జీవితంలో మీరు ఎప్పుడూ చేయకూడదు. భగవంతుడు ఎంతో అమ్మ కూడా అంతే.

# ఆ రోజు చోరీ చేసినా చూడలేదా?

## - విజిలెన్స్‌వాళ్లకు ఎలా చిక్కాడు

## - అప్పటి పరకామణి విధుల్లోని సిబ్బందిని ప్రశ్నించిన సిఐడి

**తిరుపతి,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల కానుకలు లెక్కించే తిరుమలలోని పరకామణిలో 2023 ఏప్రిల్‌లో విదేశీకరెన్సీ చోరీజరిగినా అక్కడి సిబ్బందిగా మీరు చూడలేదా, విధుల్లోని విజిలెన్స్ అధికారి ఎలా పట్టుకున్నాడనే కోణంలో సిఐడి అధికారులు అప్పటి సిబ్బందిని ప్రశ్నించినట్లు తెలిసింది. పట్టుబడిన అతను ఇలా ఎన్నిరోజులుగా ఎంతకాలంగా విలువైన విదేశీ కరెన్సీని చోరీచేసినా మీరెవరు గమనించలేదా అనే ప్రశ్నలు అడిగారని తెలుస్తోంది. అయితే వాళ్ళు విధుల్లో ఉంటే అవేమీ చూడబోమని, లెక్కింపు వరకే భక్తితో దృష్టి పెడతామని చెప్పినట్లు సమాచారం. సోమవారం తిరుపతిలో సిఐడి అదికారులు కొందరు సిబ్బందిని విచారణ చేశారు. సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీ,డిఎస్పీల బృందం వేర్వేరుగా విచారణ చేపట్టి అనేక కోణాల్లో రవికుమార్ తీరుపై సమాధానాలు రాబట్టింది.ఇప్పటికే ఈ కేసు వివాదంలో పూర్వ తిరుమల పోలీస్ అధికారులను సిఐడి విచారణ చేసింది. ఇప్పటికే రవికుమార్ వినియోగించిన సెల్‌ఫోన్‌నంబర్‌పై ,అతని కుటుంబ సభ్యుల ఫోన్‌కాల్స్‌పై, వాట్సాప్ ఛాటింగ్‌లు, ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాల వివరాలు, ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించిన అన్ని రికార్డులను సిఐడి పరిశీలిస్తోంది.

# తిరుమల సమాచారం

## నేటి పద్మావతి అమ్మవారి పంచమీతీర్థానికి పటిష్ట ఏర్పాట్లు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరగా అత్యంత పవిత్రంగా జరిగే పంచమితీర్థం మహోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు పుష్కరిణిలో పుణ్యాస్నానాలా చరించేందుకు వేలాదిమంది తమిళనాడు, కర్నాటక, తిరుపతి పరిసరాల మండలాల వాసులేగాక కడప,నెల్లూరుజిల్లాల నుండి మహిళ భక్తులు సోమవారం సాయంత్రానికి తిరూచానూరుకు చేరుకున్నారు. అన్ని దారులు ముందుగా మూసివేశారు. మంగళవారం కావడం, అమ్మవారి పంచమీతీర్థం జరగనుండటంతో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంలో అటు టిటిడి ఇటు పోలీసుయంత్రాంగం నిమగ్నమైంది. అవసరమైన క్యూలైన్లు, బారీకేడ్లు, పుష్కరిణిలోకి ప్రవేశ,నిష్క్రమణ గేట్లు, సూచికబోర్డులు తదితర చక్కటి ఏర్పాట్లుచేశారు. ఇప్పటికే భక్తులు భారీగా తిరుచానూరు శివార్లలో నిండిపోయారు. రెండువేలమందితో భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ప్రత్యేకంగా 50 అన్నప్రసాద కౌంటర్లు, తోళప్పగార్డెన్, నవజీవన్ ఆస్పత్రి, పూడిమార్గంలో, అదనంగా మరో వందవరకు అన్నప్రసాద కౌంటర్లు సిద్ధమయ్యాయి. భక్తులను నియంత్రించి క్రమపద్ధతిలో పుష్కరిణిలోకి అనుమతించేందుకు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటుచేశారు.ఆయా ప్రాంతాలనుండి భక్తులు పుష్కరిణిలోకి చేరుకునేలా చూస్తారు. నేటి మధ్యాహ్నం 12.10గంటలకు కుంభలగ్నంలో పంచమీతీర్థం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. భక్తులు రోజంతా ఈ పుణ్యస్నానాలాచరించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కోరారు. కాగా నేటి ఉదయం తిరుమల శ్రీవారి నుండి పద్మావతిఅమ్మవారికి కాలినడకన సారె తీసుకురానున్నారు.

## మొదటిఘాట్‌లో మరో కారు బోల్తా

### - తమిళనాడు భక్తులకు గాయాలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని తిరుపతికి తిరుగుప్రయాణమైన తమిళనాడు భక్తుల కారు సోమవారం మధ్యాహ్నం మొదటిఘాట్‌లో అదుపు తప్పింది. రెండవకిలోమీటర్ మైలురాయి వద్ద ఈ ప్రమాదం జరిగింది. కారుకు బ్రేకులు ఫెయిల్ కావడంతో డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న తమిళనాడు భక్తులు నలుగురు స్వల్పగాయాలకు గురయ్యారు. ప్రమాదం జరగడంతో కారు ఘాట్‌లో అడ్డుగా మారడంతో వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్‌ఒ రమేశ్,సిబ్బంది అక్కడకు చేరుకుని వాహనాన్ని తప్పించారు. ప్రమాదం జరిగిన సమయంలో వెనుక వాహనాలు రాకపోవడంతో దిగేఘాట్‌లో ప్రమాదం తప్పిందని భక్తులు తెలిపారు.

## శ్రవణం పిల్లలకు వినికిడి పరికరాలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని శ్రవణం ప్రాజెక్టులో శిక్షణపూర్తిచేసుకున్న పిల్లలకు అవసరమైన వినికిడి పరికరాలను దాత సహకారంతో అందజేశారు. సోమవారం ఉదయం దాత తిరుపతికి చెందిన నగరం విరాట్ 20లక్షలు రూపాయలు విలువైన 105 వినికిడి యంత్రాలను టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌ద్వారా పిల్లలకు అందజేశారు. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ తీసుకున్న పిల్లలకు ఈ వినికిడి యంత్రాలు అందజేస్తారు. వీటిద్వారా వినికిడి లోపం లేకుండా చక్కగా ఉపయోగపడుతుందని దాత విరాట్ తెలిపారు.

# మరింత మెరుగైన పౌరసేవలు

## గ్రామ, వార్డు సభల ఆమోదంతోనే పనులు చేపట్టాలి : సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలు మరింత మెరుగ్గా అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సమర్థంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజామోదం మేరకే మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో పనులు చేపట్టేలా చూడాలని.. అటు గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రామ సభల అనుమతి లేకుండా పనులు చేపట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. నరేగా పనులకూ ఇదే నిబంధన వర్తించేలా చూడాలని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమర్థంగా వివిధ అంశాలను ప్రజల ముందు ఉంచాలని సీఎం సూచించారు. ప్రభుత్వ విభాగాలు సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకోవటంతో పాటు సామర్థ్యాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సుపరిపాలన లాంటి మోడల్ ఆఫ్ గవర్నెన్సు ద్వారానే ప్రజల్లో సంతృప్త స్థాయి పెరుగుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి సేవలు అందించటం ద్వారానే దీనిని సాధించవచ్చని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాసంస్థల ఆమోదం తప్పనిసరి అని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) పనులకు సైతం ఇదే నిబంధన వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి సమర్థంగా వెళ్లాలని, దీని కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రజామోదం మేరకే పనులు చేపట్టాలని, అదేవిధంగా గ్రామాల్లో గ్రామసభల అనుమతి లేకుండా ఎటువంటి పనులూ ప్రారంభించవద్దని కఠిన ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ పథకాల అమలు నుంచి పౌరసేవల లభ్యత వరకు ప్రతి అంశంలోనూ జవాబుదారీతనం అత్యంత కీలకమని, దీనిపై నిరక్ష ్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా కపాసిటీ బిల్డింగ్‌కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

# అండర్ 14 హాకీ ఛాంపియన్లుగా కడప జట్లు - విజయవంతంగా రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్





**చంద్రగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 హాకీ పోటీలలో వైఎస్ఆర్ కడప జిల్లా బాలురు, బాలికలు జట్లు ఛాంపియన్లుగా సత్తా చాటుకుని రెండు ట్రోఫీలను పట్టుకుపోయారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం మూడవ రోజు జరిగిన ఫైనల్స్ లో బాలుర విభాగంలో వై ఎస్ఆర్ కడప - విశాఖపట్నం జట్లు తలపడ్డాయి. ఈ పోటీలో కడప జట్టు 5/1 స్కోర్‌తో ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుని ట్రోఫీ అందుకున్నది. విశాఖపట్నం జట్టు రన్నరప్‌గా నిలిచింది. అదేవిధంగా బాలికల విభాగంలో వైఎస్ఆర్ కడప జిల్లా - అనంతపురం జట్లు పోటీ పడ్డాయి. ఇందులో కడప జట్టు 4/1 స్కోర్‌తో ఏకపక్ష విజయంతో ట్రోఫీని కైవశం చేసుకున్నది. అనంతపురం జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి హాకీ పోటీలలో విజయం సాధించి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల మాట్లాడుతూ బాలికలు వివక్షను అధిగమించడానికి విజయంతో సమాధానం చెప్పాలన్నారు. సింగిల్‌విండో చైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించడానికి నేటి నుండే సాధన చేయడంపై దృష్టి సారించారు.

# అన్ని జిల్లాల్లో మైనింగ్ కార్యాలయాలు నిర్మిస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో మైనింగ్ కార్యాలయాలు నిర్మిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మైనింగ్‌లో దోచుకున్నారు...గత ప్రభుత్వంలో మైనింగ్‌పై ఆధారపడిన వాళ్ళకి ప్రతి రోజు దినదిన గండంగా గడిచింది....కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాం. వైసీపీ ప్రభుత్వంలో బలవంతంతగా లాక్కున్న మైన్స్‌ని తిరిగి ప్రారంభించాం.ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. ఇసుక అందుబాటులో లేని ప్రాంతాలకు కూడా సరఫరా చేస్తునా ్నం...విశాఖలో జరిగిన సమ్మిట్‌లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి. గత ఐదేళ్ళలో వచ్చిన పెట్టుబడిదారులను తరిమేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడిదారులకు సీఎం చంద్రబాబు నమ్మకం కల్గించారు. ప్రకాశం జిల్లాలో కూడా పెద్ద ఎత్తున అయితే,వచ్చిన పెట్టుబడులతో రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతోంది అని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గనుల సీవరేజ్ పాలసీని గత ప్రభుత్వంలో తీసుకువచ్చారు..దాన్ని సరళీకృతం చేస్తామన్నారు. ఇక...నకిలీ మద్య వ్యవహారం దురదృష్టకరం...ప్రభుతాన్ని అప్రదిష్టపాలు చేయ్యాలనే దురుద్దేశంతో నకిలీ మద్యం తయారుచేశారు. మద్యంతో గతంలో వాళ్ళు చేసిన స్కాం బయటకు తీస్తున్నాం.

**VISAKHAPATNAM INDUSTRIAL WATER SUPPLY COMPANY LIMITED**

TN No :- 11/2025-2026/SGM/GM(VIWSCO) dt 24.11.2025

No. of Works = 1 Value of Work - Rs. 99.11 Lakhs

Downloading starting Date : 24-11-2025

Tender Closing Date : 02-12-2025

Further Details at http://tender.apeprocurement.gov.in

O/o GM (VIWSCO) Cell No. 8187898428

Sd/- GM (VIWSCO) Sd/- SGM (VIWSCO)

25-11P□g7exHMNWJQE.qxd OKO/P:25-11P□g7exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1



# ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి

● డిపిఆర్ తయారు చేయండి ● జిల్లా కలెక్టర్‌కు సిఎం ఆదేశం

● రింగ్‌రోడ్డుకు ప్రతిపాదనలకు ఓకే ● మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వెల్లడి



అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో: ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని తీర్చిదిద్దాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలో సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయని, ఈ వేడుకలు ఎంతో దిగ్విజయంగా పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పుట్టపర్తికి విచ్చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పుట్టపర్తిని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు పుట్టపర్తి బుక్కపట్నం ,కొత్తచెరువు మండలాలను కలుపుతూ ఒక రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు బుక్కపట్నం చెరువులో బోటింగ్ ,సత్యసాయి బాబా విగ్రహం ఏర్పాటు, టూరిజం గెస్ట్ హౌస్‌లు కల్పిస్తూ ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఒక డిపిఆర్ ప్రాజెక్టు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. శతజయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ప్రధాని తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రిలతోపాటు మహారాష్ట్ర సీఎం వివిధ రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర మంత్రులు ప్రధాన న్యాయమూర్తులు వివిధ ప్రముఖులు , సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులకు, సత్యసాయి భక్తులకు, సత్యసాయి సేవా సభ్యులకు ,ఇక్కడికి విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ ల్యాడ్స్ నిధులపై విచారణ జరపాలి

## గ్రీవెన్స్ సెల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



అనంతపురం, నవంబర్ 24 ప్రభాత వార్త బ్యూరో: గత వైసిపి ప్రభుత్వం లో అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గాల ఎంపీ నిధుల వ్యయంపైన చేపట్టిన పనులపైన తగిన విచారణ జరిపించాలని అనంతపురం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ప్రత్యేకంగా సోమవారం ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బాల్యం రాజేష్ ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాలకు కేటాయించిన ఎంపీ నిధుల వ్యయంపైన, చేపట్టి పూర్తిచేసిన పనులపైన, 2019 నుండి 2024 వరకు విడుదల చేసిన ఎంపీ నిధులకు సంబంధించి పూర్తి సమగ్ర విచారణ జరిపించాలని రాజేష్ కోరారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో మాజీ పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య సీఫార్సు మేరకు శెట్టూరు మండలంలోని యాటకల్లు గ్రామంలో శ్రీరామస్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించిన మొత్తం నిధులను పనిని చేపట్టకుండానే డ్రా చేసుకున్నారని తెలిసింది. దీనిపైన కూడా పూర్తి సమగ్ర విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా మెజిస్ట్రేట్ అయినా కలెక్టర్‌ను సంప్రదించి, కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో కోరినట్లు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్హులందరికీ ఇళ్లు ప్రభుత్వ లక్ష్యం



గుంటూరు, నవంబరు 24 ప్రభాతవార్త: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమంగా సొంతవారికే ఇళ్ల కేటాయింపులు చేస్తే ఇప్పుడు ఎటువంటి అక్రమాలు, అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా ఆవాస్ యాప్ ద్వారా నూతన ఇళ్లకు దరఖాస్తులు, కేటాయింపులు జరుగుతున్నాయని మాజీ మంత్రి, ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ పీతల సుజాత వివరించారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సుజాత మీడియాతో మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పేదల సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కేంద్ర-రాష్ట్ర కూటమి ప్రభుత్వం కలిసి పిఎంఎవై- ఎన్‌టిఆర్ హౌసింగ్ పథకంను అమలు చేస్తోంది. పేదల స్వప్నాలను సాకారం చేయడానికి కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోంది అని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి పేదవారికి సొంత ఇల్లు ఉండాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రతీకార రాజకీయాలు, విలాసవంతమైన ప్యాలెస్‌ల నిర్మాణమే అజెండాగా పెట్టుకొని విధ్వంస రాజకీయాలకు తెరలేపాడని మండిపడ్డారు. పేదలకు ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి ఒక్క శాతం కూడా నెరవేర్చలేదు. 5 దేశాల్లో ప్యాలెస్‌లు కట్టుకున్నాడు తప్పించి పేదల ఇళ్ల నిర్మాణాలపై శ్రద్ధే పెట్టలేదని ఆరోపించారు.

# శ్రామికవర్గంపై లేబర్ కోడ్‌ల పేరుతో దాడి

● సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

● 26న దేశవ్యాప్త ఆందోళనకు సిపిఎం మద్దతు



విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: నాలుగు లేబర్‌కోడ్ అమలు కోసం కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేయడం శ్రామికవర్గంపై దాడని, దీన్ని రాష్ట్రాలు కూడా కచ్చితంగా అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేయడం అప్రజాస్వామికమని, వాటి హక్కులనూ కాలరాయడమేనని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు అన్నారు. సోమవారం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. యజమానులకు పూర్తి అనుకూలంగా లేబర్ కోడ్‌లు తెచ్చి, అమలు చేయాలని రాష్ట్రాలను ఒత్తిడి చేస్తూ నోటిఫికేషన్ తెచ్చిందని, దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ కోడ్‌లు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని చెప్పారు. వీటిల్లో కనీస వేతనం నిర్వచనాన్ని అస్పష్టంగా పేర్కొన్నారని అన్నారు. కార్మిక యూనియన్లకు సమ్మె చేసే హక్కును, వేతనాల కోసం యజమాన్యంతో చర్చించే హక్కునూ లేకుండా చేశారని విమర్శించారు. కార్మికశాఖను పనికిరాని సంస్థగా మార్చేశారని, అధికారులను ఫెసిలిటేటర్లుగా పేర్కొన్నారని తెలిపారు. గిగ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించలేదని తెలిపారు. కార్మిక రంగం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని, దాన్ని కూడా కేంద్రం పరిధిలోకి తీసుకుంటోందని విమర్శించారు. కేరళ వంటి రాష్ట్రాల్లోనూ ఇలాంటి అప్రజాస్వామిక చట్టాలు అమలు చేయాలని ఒత్తిడి చేస్తోందని, వీటిని అంగీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఈనెల 26న కార్మిక సంఘాలు చేపట్టిన ఆందోళనను సిపిఎం పూర్తిగా సమర్థిస్తుందని తెలిపారు.

విశాఖపట్నం దగ్గరలోని తర్లువాడలో పెడుతున్న అదానీ గూగుల్ డేటా సెంటర్ వివరాలను వెంటనే బయటపెట్టాలని రాఘవులు డిమాండు చేశారు. రాష్ట్రానికి ఉపయోగమే అయితే వివరాలు ఎందుకు బయపెట్టడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ప్రకటించిన సంజీవని అమలు చేయడమంటే ఆరోగ్య సేవలను ప్రైవేటుపరం చేయడమేనని రాఘవులు విమర్శించారు. దీనికి సంబంధించిన విషయాలను కూడా ప్రభుత్వం దాచేస్తోందన్నారు.

### అపరేషన్ ఖగార్ పేరుతో గిరిజనులపై దాడి

ఎన్‌కౌంటర్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులను కాల్చి చంపుతోందని, ఆపరేషన్ ఖగార్ పేరుతో గిరిజన ప్రజానీకంపై యుద్ధం చేస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు అడవి, సహజ వనరులు, ఖనిజాలపై కన్నేశాయని, వాటికోసం మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల పేరుతో గిరిజనులను తరిమేసి, అడవులను కార్పొరేట్లకు అప్పగించడం కోసం కేంద్రం చేస్తున్న కుట్రల్లో భాగమే మావోయిస్టుల హత్యలని రాఘవులు ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లన్నీ బూటకమని, వేర్వేరు చోట్ల తలదాచుకున్న వారందరినీ పట్టుకెళ్లి కాల్చిచంపుతున్నారని అన్నారు.

# చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఎన్ఐఆర్‌డిసి 'ఇండ్ యాప్'

## 8 మంత్రిత్వ శాఖల సహకారంతో రూపకల్పన




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** భారత ప్రభుత్వ సూక్ష్మ,చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం పనిచేసే నేషనల్ ఇండస్ట్రీస్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ కౌన్సిల్ ఎంఎస్ఎంఈ వాడుక పరిధిని పెంచేందుకు దేశీయంగా డిజిటల్ ఫ్లాట్‌ఫామ్ ఇన్‌డి యాప్ రూపకల్పనను సోమవారం ప్రకటించింది. 8 మంత్రిత్వ శాఖల మద్దతుతో ఇన్‌డి యాప్,భారత దేశం అంతటా ఎంఎస్ఎంఈ రంగంలోని వ్యవస్థాపకుల కోసం ప్రత్యేకంగా సృష్టించారు. ఈ అప్లికేషన్‌ను రూపొందించిన నోడల్ బాడీగా, వనరులు, మద్దతు విధానాలకు యాక్సెస్‌ను క్రమబద్ధీకరించడానికి ఎన్ఐఆర్‌డిసి ఇతర ప్రభుత్వ సంస్థలతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తుంది. ఈ సహకార వ్యవస్థ, పారిశ్రామిక సౌకర్యాలు, విధాన అమలుకు సమగ్రమైన పరిపూర్ణమైన విధానం ఉందని నిర్ధారిస్తుంది.'డిజిటల్ మద్దతుతో భౌతిక విస్తరణను సమగ్రపరచడం ద్వారా, ఇండ్ యాప్ పారదర్శకత, సామర్థ్యం,సమ్మిళిత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఒక పటిష్ఠమైన ఇంటర్‌ఫేస్‌ను సృష్టిస్తుంది. ఈ హైబ్రిడ్ ఎంగేజ్‌మెంట్ మోడల్ చిన్న చిన్న సంస్థలు కూడా జాతీయ, ప్రపంచ అవకాశాలను పొందగలిగేలా నిర్ధారిస్తుంది, వృద్ధి, ఆవిష్కరణల కోసం వ్యక్తిగత,వర్చువల్ మార్గాలను ఉపయోగించుకుం టుంది' అని ఎన్ఐఆర్‌డిసి జాతీయ ఛైర్మన్ శంభు సింగ్ పేర్కొన్నారు. సబ్‌స్క్రిప్షన్ ఆధారిత మోడల్‌లో అందుబాటులో ఉన్న ఈ యాప్ ప్లే స్టోర్, యాప్ స్టోర్ రెండింటిలోనూ డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఇప్పటికే అందుబాటులో ఉంది. ఈ ప్లాట్‌ఫారమ్ వ్యాపా రాలు ప్రభుత్వ పథకాలపై తాజా సమాచారాన్ని పొందడానికి సహాయ పడుతుంది, ఎంఎస్ ఎంఈ రంగంలోని వ్యా పార కార్యక్రమాలపై నోటిఫికేషన్‌లు, నెట్ వర్కింగ్ పేజీ ఇతర సామాజిక మాధ్యమాల మాదిరిగానే వ్యవస్థాపకులు ఇతర వ్యాపార యజమానులతో సంభాషించడానికి సహకరి స్తుంది. ఎన్ఐఆర్‌డిసి రూపొందించిన డిజిటల్ ఫ్లాట్‌ఫామ్ ఇండి యాప్ భారతదేశం ప్రధాన సాంకేతిక ఆవిష్కరణగా చూడవచ్చు, అప్లికేషన్ బహుళ రంగాల, బహుళఉపయోగకరమైన నమూనా నేడు దేశానికి అత్యంత అవసరమని నమ్ముతున్నాను. అధికార విధానాల ద్వారా కేంద్రీకరించడంలో నావిగేషన్‌ను సరళీకృతం చేయడంలో, ప్రభుత్వ కార్యక్రమాల నుండి ప్రయోజనం పొందడానికి అవసరమైన సమయం కృషిని యాప్ గణనీయంగా తగ్గిస్తుంది అని ఎన్ఐఆర్‌డిసి వైస్‌చైర్మన్ లలిత్ వర్మ అన్నారు. ఈ యాప్‌ను ఈ నెల 26వ తేదీన అధికారికంగా ప్రారంభించనున్నారు

# పెషావర్ కానిస్టేబుల్ హెడ్‌క్వార్టర్స్‌పై ఆత్మాహుతి దాడి

## ముగ్గురు సిబ్బంది మృతి.. ఇద్దరు మిలిటెంట్ల హతం



**పెషావర్(పాకిస్థాన్), నవంబరు 24:** పాకిస్తాన్‌లో గుర్తుతెలీని వ్యక్తులు ఏకకాలంలో పాకిస్తాన్ ఫ్రాంటియర్ కానిస్టేబ్యులరీ స్థావరంపై దాడులు నిర్వహించారు. పెషావర్‌లోని సద్దర్ మెయిన్ రోడ్డులో ఉన్న ఎఫ్‌సి హెడ్‌క్వార్టర్స్‌పై దాడులు ఏకకాలంలో జరగడంపై ఆర్మీ అప్రమత్తం అయింది. రెండుచోట్ల పేలుళ్ల జరగడం, వెను వెంటనే కాంపౌండ్‌లో కాల్పులు ఎదురుకాల్పులు జరగడం వంటివి చోటుచేసుకున్నట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది ఈ దాడుల్లోచనిపోయారు. దీనితో ఈ హైసెక్యూరిటీ జోన్‌ను లాక్‌డౌన్‌లో ఉంచు తున్నట్లు ప్రకటించారు. పాకిస్తాన్ ఫెడరల్ కానిస్టేబ్యులరీ విభాగం ఫెడరల్ పారామిలిటరీ ఫోర్స్‌గా అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తుంది. దేశం మొత్తంగా శాంతిభద్రతల నిర్వహణ అనేది ఈ మంత్రిత్వశాఖ పరిధిలోనే ఉంటుంది. నిఘా వేగుల సమాచారం అనుసరించి దాడులు ముందుగా ఎఫ్‌సి ప్రధాన ద్వారం వద్ద ఆత్మాహుతి దాడితో ప్రారంభం అయ్యాయి. ఆ తర్వాత మోటారు సైకిల్ స్టాండ్‌వద్ద అత్యంత తీవ్రస్థాయి పేలుడు చోటుచేసుకుంది. ఈ రెండుసార్లు పేలుళ్ల అత్యంత భయాందోళనలు రేకెత్తించాయి. ముగ్గురులేదా ఐదుగురు ఆగంతకులు ఎఫ్‌సి సెక్యూరిటీ సిబ్బందిపై మూకుమ్మడి దాడికి యత్నించినట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలతో సద్దర్ పరిసర ఏరియాలకు ఉన్న రూట్లన్నింటినీ మూసివేసినట్లు ప్రకటించారు. ఇప్పటివరకూ ఇద్దరిని హతమార్చామని అధికారులు ప్రకటించారు. ఈనెల 11వ తేదీ కూడా ఇస్లామాబాద్‌లోని జిల్లాకోర్టు బయట ఆత్మాహుతి బాంబరు పోలీస్ వాహనంఢీకొట్టి పేల్చివేయడంతో12 మంది చనిపోగా 27 మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈదాడికి పాల్పడింది మేమే అని టిటిపి ప్రకటించింది.

# ఎపి షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ




గుంటూరు, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా 'మాఏపి' అత్యంత ప్రతిష్టాత్మకగా 2026 జనవరి 4న తెనాలిలో నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోస్టర్ ను కన్వీనర్, సినీ దర్శకుడు దిలీప్ రాజా విడుదల చేశారు. మాఏపి కార్యాల్నయలో సోమవారం జరిగిన ప్రత్యేక సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు కేవ్వల ఆంధ్రప్రదేశ్ లోని ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించ్నేదుకు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా ఈ షార్ట్ ఫిలిం పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇతర రాష్ట్రాల ఎంట్రీలకు ప్రవేశం లేదన్నారు. 15 నిమిషాల నిడివి మించకుండా డ్సిశబర్ 25 లోగా షార్ట్ ఫిల్మ్ ఎంట్రీలను "మా ఏపీ కార్యాలయం, ఆలపాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి 522 202" చిరునామాకు పెన్‌డ్రైవ్‌తో నటీనటుల ఆధార్ కార్డులు, ఫోటోలు జతపరచి పంపించవలసిందిగా ఆయన తెలిపారు. కథాంశాలలో ఏమతాన్ని, కులాన్ని, రాజకీయ పార్టీలను విమర్శించకుండా కంటెంట్ ఉండాలని దిలీప్ రాజా వివరించారు. సమాజంపై విషం చిమ్ముతున్న కొన్ని వ్యవస్థలు, తల్లిలాంటి దేశ భద్రతకు సవాళ్ళుగా నిలిచిన కొన్ని శక్తులపై కెమెరా కన్ను పెట్టాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే కథాంశాలను ఎంపిక చేసుకునే పూర్తి స్వేచ్ఛ దర్శక నిర్మాతలదేనని ఆయన స్పష్టం చేశారు. విజేతలకు సూపర్ స్టార్ కృష్ణ స్మారక ప్రథమ బహుమతిగా 50 వేల రూపాయలు, మహానటి సావిత్రి స్మారక ద్వితీయ బహుమతికి 30 వేలు, కొంగర జగ్గయ్య స్మారక తృతీయ బహుమతికి 20 వేలు, గుమ్మడి వెంకటేశ్వరరావు, జము నల పేరుతో రెండు కన్సోలేషన్ బహుమ తులకు 20 వేల రూపాయల నగదు బహు మతులు అందజేస్తామని కో కన్వీనర్, దర్శ కుడు అచ్చన శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. తెనాలిలో ఈ షార్ట్ ఫిల్మ్ షూటింగులు తీసుకునే యూనిట్లకు లొకేషన్‌లు, ట్రాక్ ట్రాలీ, బేబీ, జూనియర్, 2 కెవి లైట్లు, రిఫ్లెక్టర్లు ఉచితంగా మాఏపి అందిస్తుందన్నారు. ఉత్తమ నటుడు, నటి లాంటి వ్యక్తిగత బహుమతులను స్వర్గీయ గోవిందరాజుల సుబ్బారావు, కాంచనమాల, ఏవీయస్, చక్రపాణి, బొల్లిముంత శివరామ కృష్ణ, మోదుకూరి జాన్సన్, సభారంజని, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, ఏవీ సుబ్బారావు, కన్నెగంటి నాసరయ్య, ఆకుల వెంకయ్యల పేరిట విజేతలకు పర్మినెంట్ షీల్డ్, ప్రశంసాపత్రం అందుకుంటారని శ్రీనివాస యాదవ్ వివరించారు. కాగా ఎంట్రీ ఫారంతో పూర్తి నియమనిబంధనలు తెలుసుకునేందుకు ఎంపఏపి-పియుఎన్ఐఓఎన్‌జిమెయిన్.కామ్‌కు మెయిల్ చేసి తెలుసుకోవచ్చని లేదా పై చిరునామాను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్శకుడు గాజులపల్లి రాముడు,మా ఏపి సభ్యులు పినపాటి సురేష్ బాబు,మంచాల విజయ కిషోర్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర పూర్ణచంద్, రోటేరియన్ కన్నెగంటి మురళి, కాకుమాను యర్రబాబు, కన్నెగంటి మధు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటం విరమణకు వచ్చే ఫిబ్రవరి 15 వరకు గడువివ్వండి

## - కేంద్రానికి మావోయిస్టుల లేఖ

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త: సాయుధ పోరాట విరమణకు తమకు మరో మూడు నెలల గడువు కావాలని మావోయిస్టు పార్టీ మహా రాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ స్పెషల్ జోనల్ కమిటీ కేంద్రానికి లేఖ రాసింది. ఈ 22వ తేదీన రాసిన లేఖ సోమవారం నాడు వెలుగు చూసింది. మూడు రాష్ట్రాల స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి అనంత్ ఈ లేఖ రాశారు. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులను అంచనా వేసిన తరువాత ఆయుధాలను త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు సోను దాదా తీసుకున్న నిర్ణయానికి పార్టీలోని అందరు మద్దతు ఇస్తున్నట్లు అనంత్ తన లేఖలో తెలిపారు. స్పెషల్ జోనల్ కమిటీతో పాటు ఇతర విభాగాలకు చెందిన సభ్యులు ఆయుధాలను విడిచిపెట్టి ప్రభుత్వ పునరావాసం, నూతన ప్రణాళికను అంగీకరించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందు కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు తమకు సమయం ఇవ్వాలని ఆయన కోరారు. మావోయిస్టు పార్టీ ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూ త్రాలకు కట్టుబడి వుందని, సమిష్టిగా ఆయుధాల త్యజించడంపై నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం పడుతుందని, ఈ విషయంలో అందరి తో చర్చించాల్సి వుందని, ఇందుకోసం 2026 ఫిబ్రవరి 15వ తేదీ వరకు తమకు గడువు కావాలని అనంత్ కోరారు. ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని, మావోయిస్టుల లొంగుబాటుపై కేంద్రం 2026 మార్చి 31వ తేదీ వరకు గడువు విధించిందని, అప్పటి వరకు మూడు రాష్ట్రాలు తమ విషయంలో కొంత సంయమనం పాటించాలని ఆయన కోరారు. ఈ క్రమంలో త్వరలో జరగాల్సిన పిఎల్‌జిఎ వారోత్స వాలలో ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించబోమని, ఇదే సమయంలో పోలీసుల కూంబింగ్ ఆపాలని, దాడులను నిలిపి వేయాలని ఆయన కోరారు. పార్టీ సందేశం మావోయి స్టు పార్టీలోని అన్ని కేడర్‌లలోని వారికి చేరేలా ప్రభుత్వ ప్రసార సాధనాలలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని అనంత్ కోరారు. ఈ లోగా మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు కొంతమంది ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులతో సమావేశమయ్యే అవకాశాన్ని తమకు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమయం లో పోలీసుల తరపున మావోయిస్టులపై ఎలాంటి దాడులు వుండకుండా చూడాలని, అప్పుడే తమ ప్రయత్నం అమల్లో వచ్చేందుకు అవకాశం వుం టుందని ఆయన తెలిపారు.

### అత్యాచారం కేసులో నిందితుడికి

# 12యేళ్ల జైలు

## విజయనగరం కోర్టు తీర్పు

విజయవాడ/ విజయనగరం, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: విజయనగరం జిల్లా గరివిడి పోలీసు స్టేషనులో 2019 సం.లో నమోదైన అత్యాచారం కేసులో నిందితుడు గరివిడి మండలం, బొండపల్లి గ్రామంకు చెందిన సవిరిగాన సూర్యనారాయణ (45)కు విజయ నగరం 5వ ఎడిజె కం మహిళా కోర్ట్ న్యాయమూర్తి ఎన్. పద్మావతి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2,000లు జరిమానా విదిస్తూ నవంబర్ 24న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా, గరివిడి మండలం, బొండపల్లి గ్రామంకు చెందిన ఒక మహిళ 19-09-2019దిన తన పశువులశాలలో పశువులకు మేత వేస్తుండగా అదే గ్రామానికి చెందిన సవిరిగాన సూర్య నారాయణ, (45) వెనుక నుండి వచ్చి ఆ మహిళను అత్యాచారం చేశాడన్నారు. ఈ విషయమై సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి గరివిడి పోలీసు స్టేషను ఎస్ఐ కే.కృష్ణప్రసాద్ 20-09-2019న కేసు నమోదు చేసారన్నారు. అనంతరం, అప్పటి చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.రాజుల నాయుడు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. నిందితుడు సవిరిగాన సూర్యనారాయణ(45)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం 5వ ఎడిజె కం మహిళా కోర్ట్ న్యాయమూర్తి ఎన్.పద్మావతి 12 సంవత్సరాల జైలు శిక్ష, రూ.2,000లు జరిమానా విధిస్తూ నవంబర్ 24న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించారన్నారు. కేసులో క్రియాశీలకంగా పనిచేసి, నిందితుడిని శిక్షి ంచబడే విధంగా సమర్థ వంతంగా పని చేసిన చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకరరావు, గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు, సిఎంఎస్ ఎఎస్ఐ పి.మల్లేశ్వరరావు, కోర్టు కానిస్టేబులు జి.ఎల్. నాయుడు, పిపి జి.సత్యం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.


# బెంగళూరులో యువతి హత్య



**చౌడేపల్లి, నవంబరు 24, ప్రభాతవార్త:** కర్ణాటక రాజధాని బెంగళూరులో యువతి హత్య జరగడంతో అందుకు కారణంగా అనుమానిస్తున్న మూలాలు చిత్తూరు జిల్లా చౌడేపల్లిలో వున్నాయని ప్రచారం జరగడంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్దకొండామర్రికి చెందిన ప్రేమ్‌హర్షవర్ధన్ అనే లోకవర్ధన్ డిగ్రీ నుంచి ఎంబిఏ వరకు తిరుపతిలోనే విద్య నభ్యసించాడు. చదువు పూర్తయిన పుటికీ మూడే ళ్లుగా ఉద్యోగ వేటలో అక్కడే వున్నాడు. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం మదనపల్లి నుంచి బోయ కొండ మీదుగా తన సొంత గ్రామం పెద్దకొండా మర్రికి వచ్చినట్లుగా అతని స్నేహితులు తెలుపుతున్నారు. రాత్రి 7గంటల ప్రాంతంలో తాను మరణిస్తున్నాననీ, శవాన్ని గ్రామానికి సమీపంలోని పెద్దచెరువులో తీసుకోవాలని కుటుంబ సభ్యులు సెల్‌ఫోన్ నుంచి మెసేజ్‌లు చేసాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో రాత్రిరాత్రే పోలీసులు చెరువు వద్దకు చేరుకొని మొత్తం గాలించారు. ప్రయోజనం లేకపోవడంతో వారు వెనుతిరిగారు.

ఆ సమయంలో కొందరు నాయకులు మిస్సింగ్ కేసు నమోదు చేయాలని పోలీసుపై ఒత్తిడి తెచ్చారు. ఇదిలా వుండగా సోమవారం మధ్యాహ్నం ఒక మెసేజ్ అందరిలో కలకలం సృష్టించింది. ప్రేమహర్షవర్ధన్ అనే గోవర్ధన్ అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం బిక్కింగారిపల్లి దేవీశ్రీ(21)ని బెంగళూరులో హత్య చేసినట్లుగా సోషియల్ మీడియాలో హల్‌చల్ చేసింది. దీంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

అంతే కాకుండా ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించడంతో నిజంగా యువతిని హత్యచేసి పరారీపై వచ్చిన వ్యక్తి ఇక్కడ ఆత్మహత్యకు పాల్పడుతున్నానంటూ డ్రామా ఆడినట్లుగా కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రేమ హర్షవర్ధన్ అనే గోవర్ధన్ పట్టుబడితే తప్ప అసలు విషయం బయటపడదని ఇంకొందరు అంటున్నారు.



# దుర్గమ్మ సేవలో శాసనసభ స్పీకర్

ఇంద్రకీలాద్రి, నవంబరు 24 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని సోమవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆయన ఖడ్గమాల సేవలో పాల్గొన్నారు. అనంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అధికారులు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విజయవాడకు చెందిన వంగపండు శంకర్ కుటుంబసభ్యులు సతీమణి సత్యవతి పేరిట రు1లక్ష విరాళాన్ని సోమవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.



దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

25-11Pg5.qxd:25-11Pg5.qxd 1/1/02 6:02 AM Page 1





### అయోధ్య రామమందిరంపై

# నేడు ధర్మధ్వజ వేడుక

## హాజరుకానున్న ప్రధాని మోడీ

## అటునుంచి కురుక్షేత్రకు పిఎం

## బ్రహ్మా సరోవర్‌లో ప్రత్యేక పూజలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** అయోధ్యలో రామమందిరం శిఖరంపై మంగళవారం ధర్మధ్వజారోహణ వేడుక జరుగనుంది. ఈ ధర్మ ధ్వజారోహణ వేడుక కోసం 100 టన్నుల పూలతో రామయ్య సన్నిధిని అలంకరించారు. భారీగా భక్తులు అయోధ్యకు తరలివచ్చారు. రామ మందిరం ప్రధాన నిర్మాణ పనులన్నీ పూర్తయిన సందర్భంగా ఆలయం గర్భగుడిపై కాషాయ రంగులోని 191 అడుగుల ధర్మ ధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎగురవేయనున్నారు. ఈ అరుదైన అవకాశం ప్రధాని సొంతం చేసుకున్నారు. దీనిపై ఓం, సూర్యుడు, కోవిదర చెట్టు చిహ్నాలు ఉంటాయి. అయితే, ఓం అనేది ఆధ్యాత్మిక ధ్వని. సూర్యుడు రాముడి సూర్యవంశ వంశానికి సూచిక. మందార, పారిజాత మొక్కలను రిషి కశ్యపుడు సంకరం చేస్తే కోవిదార్ చెట్టు పుట్టింది. మేవార్ చిత్ర రామాయణంలో అయోధ్య శ్రీరాముడి జెండా పెయింటింగ్ ఉండటాన్ని ప్రముఖ సాంస్కృతిక వ్యవహారాల పరిశోధకుడు లలిత్ మిశ్రా గుర్తించారు. వాల్మీకి రామాయణం అయోధ్య కాండలోనూ ఈ జెండా గురించి ప్రస్తావన ఉందని ఆయన ధ్రువీకరించారు. ఇప్పుడు ఆ సమాచారం ప్రకారమే జెండాను రూపొందించి అయోధ్య రామయ్య సన్నిధిలో ఎగురవేయబోతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంగళవారం ఉదయం అయోధ్యలో రామాలయ శిఖిరంపై ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొనంతరం, హర్యానాలోని కురుక్షేత్రను సందర్శిస్తారు. అక్కడ శ్రీకృష్ణుని పవిత్ర శంఖం గౌరవార్థం నిర్మించిన 'పాంచజన్య' ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన మహాభారత అనుభవ కేంద్రాన్ని సందర్శిస్తారు. అలాగే తొమ్మిదవ సిక్కు గురువు శ్రీగురు తేజ్ బహదూర్‌జీ 350వ షహీద్ దివస్ సందర్భంగా ప్రధాని మోడీ నివాళి అర్పిస్తారు. ప్రత్యేక నాణెం, స్మారక స్టాంపును విడుదల చేయనున్నారు. ఆ తర్వాత బ్రహ్మా సరోవర్‌లో పూజలు నిర్వహించనున్నారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 5 వరకు కురుక్షేత్రలో జరుగుతున్న అంతర్జాతీయ గీతా మహోత్సవంలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు.

# సీఎం ఎవరైనా హైకమాండ్ నిర్ణయమే!

## సిఎంగా నేను, డిప్యూటీ సిఎంగా డికే కట్టుబడాల్సిందే: సిద్దరామయ్య

**బెంగళూరు, నవంబరు 24:** కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ప్రచారాలు జోరందుకున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పాటు రెండు వర్గాలకు చెందిన నేతలు హస్తినను చుట్టేస్తుండటంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయి. దీనిపై సిద్ధరామయ్య సోమవారంనాడు ఆచితూచి స్పందించారు. కాంగ్రెస్ అధిష్ఠానం కోరుకుంటే తాను ఐదేళ్లు సీఎంగా కొనసాగుతానని చెప్పారు. తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వానిదేనని, అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తానూ, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అంగీకరించాల్సి ఉంటుందని చెప్పారు. నాలుగైదు నెలల క్రితమే మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం అంగీకరించిందని, అయితే ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తి చేసేంత వరకూ ఆగాల్సిందిగా తాను సూచించానని సిద్ధరామయ్య చెప్పారు. ఇప్పుడు హైకమాండ్ ఏమి చెప్పినా ఆ ప్రకారమే నడుచుకుంటామని అన్నారు. రెండున్నరేళ్లకు అధికార బదలాయింపుపై ఒప్పందం ఏదైనా ఉందా అని అడిగినప్పుడు అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని ముక్తసరిగా ఆయన సమాధానమిచ్చారు. మరోవైపు, డీకే శివకుమార్‌కు విధేయులైన పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ అధిష్ఠానం పెద్దలను కలుసుకునేందుకు ఆదివారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. ఎమ్మెల్యేలు హెచ్‌సీ బాలకృష్ణ (మాగడీ), కేఎం ఉదయ్ (మద్దూరు), నయన మోటమ్మ (ముదిగేరి), ఇక్బాల్ హసన్ (రామనగర), శరత్ కుమార్ బచే గౌడ (హోసకోటే), శివగంగ బసవరాజ్ (చన్నగిరి)లు ఢిల్లీ వెళ్లిన టీమ్‌లో ఉన్నారు. మరొకొందరు డీకే అనుకూల ఎమ్మెల్యేలు కూడా హస్తినకు వెళ్లొచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం బెంగళూరులో ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఢిల్లీకి తిరిగి వెళ్తుండగా, సీనియర్ నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన నుంచి తిరిగి రానున్నారు. గత వారంలోకూడా డీకే విధేయ ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిసారు. సిద్ధరామయ్య సైతం ఖర్గేతో బెంగళూరులో సుదీర్ఘ మంతనాలు జరిపారు. అయితే, మంత్రివర్గ విస్తరణను ముందుగా చేపట్టాలని సిద్ధరామయ్య కోరుతుండగా, నాయకత్వం అంశాన్ని ముందుగా తేల్చాలని డీకే శివకుమార్ కోరుతున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కర్ణాటకలో సీఎం మార్పుపై ఊపందుకున్న ఊహాగానాలకు ఇటీవల తెరపడినట్లే పడినా వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చినట్లు కనిపిస్తోంది. ఇటు సీఎం సిద్ధరామయ్య వర్గం, అటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గం ఎవరికి వారే మొండిపట్టు మీద ఉన్నారు. ఐదేళ్లు తానే సీఎంనని సిద్ధరామయ్య, సిద్ధరామయ్యే పూర్తికాలం సీఎంగా ఉంటారని డీకే శివకుమార్ బయటికి ప్రకటించినా లోపల మాత్రం లొసుగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఏకంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వచ్చి రెండు వర్గాల మధ్య సయోధ్యకు ప్రయత్నించడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. ఈ క్రమంలో తాజాగా సిద్ధరామయ్య మాట్లాడుతూ.. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా తాను, సిద్ధరామయ్య కట్టుబడి ఉండాలని అన్నారు. అధిష్ఠానం నిర్ణయాన్ని ఇద్దరం అంగీకరించి తీరాల్సిందేనని చెప్పారు. హైకమాండ్ నిర్ణయానుసారమే తాము నడుచుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఐదు నెలల క్రితం తాము హైకమాండ్‌ను కలిసినప్పుడు మంత్రి వర్గాన్ని విస్తరించాలని సూచించారని, అందుకు తాను రెండున్నరేళ్ల పాలన ముగిసిన తర్వాత విస్తరణ చేస్తామని చెప్పానని, ఆ మేరకు ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ కోసం కసరత్తు చేస్తున్నామన్నారు.



# రెండు ఘోర ప్రమాదాలు

## రెండు బస్సులు ఢీ - ఎనిమిది మంది మృతి



**చెన్నై,నవంబరు 24:** తమిళనాడు రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తెన్కాసి జిల్లాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణంగా స్థానికులు చెబుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధురై నుంచి సెంకోట్టైకు వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సు, తెన్కాసి నుంచి కోవిల్పట్టి వైపు వెళ్తున్న మరో బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా సుమారు 28 మంది గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మరోవైపు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మధురై నుంచి సెంకోట్టైకు వెళ్తున్న బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## లోయలో పడిన బస్సు ఐదుగురు మృతి, పలువురికి గాయాలు

**డెహ్రాడూన్, నవంబరు 24:** ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటు చేసుకుంది. తెహ్రీ జిల్లాలోని నరేంద్రనగర్ ప్రాంతంలో ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు కుంజాపురిహిండోలఖల్ సమీపంలోకి రాగానే అదుపుతప్పి 70 మీటర్ల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో బస్సులో 30 నుంచి 35 మంది వరకూ ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. బస్సు ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## భారత్ అమ్ముల పొదిలో మరో అస్త్రం

# వాటర్ క్రాఫ్ట్ 'ఐఎన్ఎస్ మహే'!



**ముంబయి, నవంబర్ 24:** భారత అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. తొలి యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ ఐఎన్ఎస్ మాహె సోమవారం నౌకాదళం సర్వీసులో చేరింది. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది దీన్ని నేవీకి అప్పగించారు. కొచ్చిన షిప్‌యార్డులో నిర్మించిన ఈ ఐఎన్ఎస్ మాహెలో 80 శాతం స్వదేశీ సాంకేతికతను వినియోగించారు. సైలెంట్ హంటర్‌గా పిలిచే ఈ నౌక వెస్టన్ సీబోర్డు ఆధీనంలో కార్యకలాపాలు కొనసాగించనుంది. మలబార్ తీరంలోని చారిత్రక పట్టణం మాహె పేరును ఈ నౌకకు పెట్టారు. దీని పై భాగంలో 'ఉరుమి'ని ఏర్పాటు చేశారు. ఇది కలరియపట్టులో ఉపయోగించే ఒక రకమైన ఆయుధం. పొడవైన సన్నని కత్తి ఇది. చురుకుదనం, కచ్చితత్వం, యుద్ధ సమర్థతను ఇది సూచిస్తుంది. ఈ నౌక రాకతో సముద్ర తీరాలపై భారత ఆధిపత్యం మరింత పటిష్టం కానుంది. జలాంతర్గాములను వేటాడేందుకు, తీర ప్రాంతంలో గస్తీని నిర్వహించేందుకు దీన్ని అధునాతన సామర్థ్యాలతో నిర్మించారు. సముద్ర గర్భంలో నిఘాతో పాటు రెస్క్యూ మిషన్లలోనూ ఈ నౌక పాల్గొననుంది. ధ్వని తక్కువగా ఉండే ఈ వాటర్ క్రాఫ్ట్ నీటిలో చాలా నిశ్శబ్దంగా కదులుతుంది. దీంతో శత్రు జలాంతర్గాములు దీని రాకను గుర్తించలేవు. అందుకే దీన్ని 'సైలెంట్ హంటర్'గా పిలుస్తున్నారు. ఇందులోని సోనార్ సిస్టమ్ అదనపు ఆకర్షణ. శత్రు జలాంతర్గాములు, మైన్స్, సముద్రంలో ఇతర ముప్పులను కనిపెట్టేందుకు ఈ వ్యవస్థ నౌకకు కళ్లు, చెవులుగా పనిచేస్తుంది. డిఆర్డీవో అభివృద్ధి చేసిన అభయ్ హల్ మౌంటెడ్ సోనార్ వ్యవస్థను ఇందులో ఏర్పాటుచేశారు. దీంతో నౌకచుట్టూ ఉన్న ప్రాంతాలను నిరంతరం గమనించే వీలు ఉంటుంది. జలాంతర్గాముల శబ్దాలు, వాటి కదలికలను ఇది వేగంగా గుర్తిస్తుంది. ఇందులోని లో ఫ్రీక్వెన్సీ వేరియబుల్ డెప్త్ సోనార్ వ్యవస్థ సాయంతో సమునరదంలో చాలా లోపలి వరకు నిఘా వేసేందుకు వీలు లభిస్తుంది. ఈ నౌక నుంచి ఓ కేబుల్ విడిపోయి సముద్ర గర్భంలో శత్రు ముప్పును పసిగడుతుంది. ఈ నౌకలో ఐఆర్ఎల్ యాంటీ సబ్‌మెరైన్ రాకెట్ లాంఛర్, యాంటీ సబ్‌మెరైన్ మైన్స్, రిమోట్ కంట్రోల్ గన్ వంటి ఆయుధ వ్యసవ్థలు ఉన్నాయి. తక్కువ లోతు ఉండే ప్రాంతాల్లో ఇది చాలా సమరనదంగా పనిచేయగలదు. గంటకు 25 నాటికల్ మైళ్ల వేగంతో వెళ్లగలదు. ఈ నౌకలో 57 మంది సిబ్బంది పనిచేస్తారు.

## షాంఘై ఎయిర్‌పోర్టులో అరుణాచల్ మహిళకు అవమానం

**షాంఘై, నవంబరు 24:** చైనా మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ భారతీయ మహిళను షాంఘై విమానాశ్రయంలో 18 గంటల పాటు నిర్బంధించి తీవ్రంగా వేధించింది. ఆమె పాస్‌పోర్ట్‌పై, పుట్టిన ప్రదేశంగా అరుణాచల్ ప్రదేశ్ అని ఉండటమే ఇందుకు కారణం. ఆ రాష్ట్రం తమ భూభాగమని వాదిస్తూ, ఆమె భారత పాస్‌పోర్ట్ చెల్లదని చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు దురుసుగా ప్రవర్తించారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పేమా వాంగ్ థోంగ్‌డోక్ అనే మహిళ ఈ నెల 21న లండన్ నుంచి జపాన్ వెళ్లేందుకు షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో విమానం మారాల్సి వచ్చింది. అయితే, ఆమె పాస్‌పోర్ట్‌ను పరిశీలించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు, పుట్టిన ప్రదేశంగా అరుణాచల్ ప్రదేశ్ ఉండటంతో ఆమెను అడ్డుకున్నారు. అరుణాచల్ ప్రదేశ్ చైనాలో భాగం, కాబట్టి మీ భారత పాస్‌పోర్ట్ చెల్లదు అని వాదించి, ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా చైనా అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనను ఎగతాళి చేశారని, చైనా పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలని హేళనగా మాట్లాడారని బాధితురాలు సోషల్‌మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 18 గంటల పాటు ఆహారం, ఇతర సౌకర్యాలు నిరాకరించి, జపాన్ వెళ్లాల్సిన విమానాన్ని కూడా ఎక్కనివ్వలేదని ఆమె తెలిపారు. చివరికి యూకేలోని తన స్నేహితురాలి ద్వారా షాంఘైలోని భారత కాన్సులేట్‌ను సంప్రదించడంతో వారి జోక్యం తర్వాత ఆమెను విడిచిపెట్టారు. ఈ ఘటన భారత సార్వభౌమత్వానికి జరిగిన అవమానమని, దీనిపై చైనాను నిలదీయాలని ఆమె ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకొని, తనకు జరిగిన నష్టానికి పరిహారం ఇప్పించాలని కోరారు. అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా వాదనలను భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తున్న విషయం తెలిసిందే.



## సంక్షిప్తంగా..

### ఉక్రెయిన్‌కు కృతజ్ఞత లేదన్న ట్రంప్.. థాంక్స్ చెప్పిన జెలెన్స్కీ



**వాషింగ్టన్, నవంబరు 24:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో శాంతి ప్రణాళికను ఒప్పించేందుకు ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. దీనిలో భాగంగా ఆయన ఉక్రెయిన్ ప్రభుత్వానికి కొంచెం కూడా కృతజ్ఞత లేదంటూ ట్రూత్‌లో పోస్టు చేశారు. మరోవైపు ఆంక్షలు ఉన్నా ఐరోపా దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూనే ఉన్నాయని ఆరోపించారు. తాను అధికారంలో ఉంటే ఉక్రెయిన్-రష్యా యుద్ధం అసలు జరిగేదే కాదని పేర్కొన్నారు. ఈ పోస్టు సంచలనం సృష్టించింది. దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తన స్పందనను ఎక్స్ వేదికగా బలంగా వినిపించారు. తొలుత ఆయన అమెరికాకు ధన్యవాదాలు తెలిపారు. జావెలిన్ క్షిపణులు ఇచ్చి ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు కాపాడారని చెప్పారు. తాము శాంతి, దౌత్యం, అంతర్జాతీయ సహకారానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

### అఫ్గాన్‌లో పెట్టుబడులు పెట్టే భారత కంపెనీలకు ఉచిత భూములు!

**కాబూల్, నవంబరు 24:** భారత్‌తో తమకున్న దశాబ్దాల మైత్రీబంధాన్ని పురస్కరించుకుని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం తమ దేశంలో పెట్టుబడులు పెట్టే భారతీయ కంపెనీలకు ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటించింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు భారత పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఈ మేరకు భారత కంపెనీలను ఆహ్వానించింది. ఉచితంగా భూములు ఇవ్వడంతో పాటు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది. భారత కంపెనీలు తమ దేశంలో పరిశ్రమలు స్థాపించి, ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆఫ్ఘనిస్థాన్ విజ్ఞప్తి చేస్తోంది.



### ఢిల్లీ వాయుకాలుష్యనిరసనల్లో హిడ్మా పోస్టర్లు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. ఇండియా గేట్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఆందోళనలో నిరసనకారులు పోలీసులపై పెప్పర్ స్ప్రేతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కొందరు ఇండియా గేట్ వద్ద నిరసనకు దిగారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు కమాండర్ మాద్వి హిడ్మా పోస్టర్లను కూడా వారు ప్రదర్శించారు. ఇండియా గేట్ వద్ద నిరసనలకు అనుమతి లేదని, జంతర్ మంతర్ వద్దే ఆందోళనలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని పోలీసులు నిరసనకారులకు సూచించారు.




### ఐసియులో బంగ్లా మాజీ ప్రధాని ఖలీదాజియా

**ఢాకా, నవంబరు 24:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) అధ్యక్షురాలు బేగం ఖలీదా జియా (79) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండె, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ కారణంగా ఆమెను కుటుంబ సభ్యులు నిన్న రాత్రి ఢాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఖలీదా జియాకు యాంటీబయాటిక్స్‌తో తక్షణ చికిత్స ప్రారంభించినట్లు ఆమెకు చికిత్స అందిస్తున్న వైద్య బృందం వెల్లడించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం క్రిటికల్‌గానే ఉన్నప్పటికీ, త్వరలోనే మెరుగయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె చికిత్సకు అమెరికాలోని ప్రఖ్యాత జాన్స్ హాప్కిన్స్ ఆసుపత్రి నిపుణులు కూడా వర్చువల్‌గా సహాయం అందిస్తున్నారు.



## అమెరికా ఆంక్షల ప్రభావం - భారీగా పెరిగిన చమురు ట్యాంకర్ల ధరలు

**వాషింగ్టన్, నవంబరు 24:** రష్యా ప్రధాన చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ముడిచమురు కొనుగోలుదారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో చమురు రవాణా చేసే సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు అమాంతం పెరిగాయని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇవి ఐదేళ్ల అత్యధికానికి చేరుకున్నాయని వెల్లడించాయి. పుతిన్ అనుచితంగా చేస్తున్న యుద్ధానికి ప్రతిగా రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలు రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌లపై ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ ఆంక్షలు నవంబరు 21 నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో ఈ సంస్థల నుంచి ప్రధానంగా చమురు కొనుగోళ్లు జరుపుతోన్న భారత, చైనీస్ రిఫైనరీలు ఇప్పటికే అప్రమత్తమయ్యాయి. రష్యా చమురు కొనుగోళ్లు తగ్గించుకున్నాయి. ఆ సమయంలో డిమాండు అనుగుణంగా మధ్యప్రాచ్యం, అమెరికా ఉత్పత్తిదారుల నుంచి దిగుమతి పెంచాయని ఆ కథనాలు పేర్కొన్నాయి. నిర్దిష్ట మార్గాల్లో మధ్యప్రాచ్యం నుంచి చైనాకు 2 మిలియన్ బారెల్ల చమురును రవాణా చేయగల క్యారియర్ల ధర గత వారం నాటికి రోజుకు 1,37,000 డాలర్లకు పెరిగింది. అంటే ఈ యేడాదిలో 576 శాతం పెరిగిందని వెల్లడించాయి. 2020 తర్వాత ఇదే అత్యధిక ధర కావడం గమనార్హం. ఇదిలా ఉంటే... సమీం భవిష్యత్‌లో రష్యా నుంచి మన దేశ చమురు దిగుమతులు గణనీయంగా తగ్గొచ్చని, అయితే అవి పూర్తిగా ఆగిపోవని విశ్లేషకులు అంటున్నారు. ఈ యేడాది రష్యా నుంచి మన దేశ ముడిచమురు దిగుమతులు రోజుకు సగటున 1.7 మిలియన్ బ్యారెల్లుగా ఉన్నాయి. రిఫైనరీ సంస్థలు రాయితీ కొనుగోళ్లను అధికం చేయడంతో గత నెలలో ఇవి రోజుకు 1.8-1.9 మిలియన్ బ్యారెల్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే డిసెంబరు, జనవరిలో మాత్రం దిగుమతులు గణనీయంగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమీప కాలంలో రోజుకు 4 లక్షల బ్యారెళ్లకు పరిమితం కావొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# సింధ్‌ప్రావిన్స్ ఏదో ఒకరోజు భారత్‌లో విలీనం

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ,నవంబరు 24:** పాకిస్థాన్‌లోని సింధ్ ప్రాంతం ఏదో ఒక రోజు తిరిగి భారతదేశంలో కలవొచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌లో అంతర్భాగమైన సింధ్‌తో భారత్‌కు విడదీయరాని నాగరికత, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలతో ఆయన కొత్త చర్చకు తెరలేపారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిన్న విశ్వ సింధీ హిందూ ఫౌండేషన్ నిర్వహించిన "సశక్త్ సమాజ్ సమృద్ధ్ భారత్" కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భౌగోళికంగా సింధ్ ప్రస్తుతం మనతో లేకపోవచ్చు. కానీ నాగరికత పరంగా అది ఎప్పుడూ భారతదేశంలో అంతర్భాగమే. చరిత్రలో సరిహద్దులు ఎన్నోసార్లు మారాయి. ఎవరు చెప్పగలరు, భవిష్యత్తులో సింధ్ మళ్లీ మన దేశంలో కలవొచ్చేమోనని ఆశాభావం వ్యక్తం చేశారు. సింధ్ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్.కె. అద్వానీని ప్రస్తావిస్తూ.. దేశ విభజనను సింధీ హిందువులు మానసికంగా ఎప్పటికీ అంగీకరించలేదని అన్నారు. సింధు నది పవిత్రత గురించి మాట్లాడుతూ, హిందువులకు సింధు నది ఎంత పవిత్రమో, అక్కడి ముస్లింలు కూడా ఆ నది నీటిని మక్కాలోని జమ్ జమ్ నీటితో సమానంగా భావించేవారని అద్వానీజీ రాశారు" అని గుర్తుచేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) కూడా ఎలాంటి సైనిక చర్య లేకుండానే భారత్‌లో విలీనమవుతుందని తాను గతంలో మొరాకోలో చేసిన వ్యాఖ్యలను రాజ్‌నాథ్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పీఓకే ప్రజలే పాకిస్థాన్ నుంచి విముక్తి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.

25-11pg6exHMNWJQE.qxd:25-11pg6exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1



# భారత్ అంధ మహిళా క్రికెట్ జట్టు విజయం గర్వకారణం



విజయవాడ, నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి: భారత అంధ మహిళల క్రికెట్ జట్టు...తొలి టి20 వరల్డ్ కప్ విడతగా నిలవడం దేశానికి గర్వకారణమని సిఎం చంద్రబాబు కొనియాడారు. వారి అంకిత భావం స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్రికెట్ బృందానికి అభినందనలు తెలిపారు. భారత జట్టు గెలుపుపై క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్,శాప్ ఛైర్మన్ రవినాయుడు వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన తెలుగు తేజం పి.కరుణకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

### గెలుపు చారిత్రాత్మకం : నారా లోకేష్

భారత అంధ మహిళల క్రికెట్ జట్టు టి20 వరల్ట్‌కప్ గెలవడం చారిత్రాత్మకమని మంత్రి నారా లోకేష్ కొనియాడారు. జట్టు సభ్యులకు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. 'ఇది దేశానికి అత్యున్నత గౌరవాన్ని తెచ్చి ్చన సందర్భం.అంతర్జాతీయ వేదికపై వారు చూపిన ధైర్యం,ధృఢ సంకల్పం ఆనందదాయకం' అని పేర్కొన్నారు.

## 'కరుణకుమారి ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం'

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: టి20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయాన్ని సాధించిన భారత జట్టుకు దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శుభాకాంక్షలు తెలిపారు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ బాలికల అంధుల ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థిని కరుణకుమారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆమెకు ప్రభుత్వం తరపున ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రోత్సహించామని పేర్కొన్నారు. ఆమె ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణమన్నారు.

## కౌశల్య టీచర్ బోధన ప్రశంసనీయం: నారా లోకేష్

విజయవాడ, నవంబరు 24 పభాతవార్త ప్రతినిధి: ఆటపాటలతో అలరిస్తూ సామెతలు, సూక్తులతో అనంతపురం జిల్లా పైదొడ్డి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల టీచర్ బుకె రామిరెడ్డిపల్లి కౌసల్య చేస్తున్న బోధన ప్రశంసనీయమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'ఇంగ్లీష్ మేడ్ ఈఓ లెట్స్ లెర్న్ విత్ టెక్నిక్స్ అనే విధానంలో ఆంగ్లం, గణితం సబ్జెక్టులను ఆమె సులువుగా నేర్పిస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె చేస్తున్న కంటెంట్ బాగుంది' అని ఎక్స్‌లో మంత్రి నారా లోకేష్ పేర్కొనా ్నరు.

## ఇంటర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత పెంచేందుకు 'సంకల్పం'

విజయవాడ. నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు "సంకల్పం" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్య బోర్డు 50 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టాలని ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ పిరంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సోమవారం ఈ కార్యక్రమం ప్రారంభమైంది. నేటి నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం అమలు చేయాలని తెలిపారు. కళాశాలలను 5 గంటల వరకు నిర్వహించాలని వెల్లడించారు. బ్రాంచ్‌ల ఆధారంగా నిర్వహించాల్సిన టైమ్ టేబుల్‌ను కూడా విడుదల చేశారు. ఉదయం 9:10 నుంచి మధ్యాహ్నం 12:40 గంటల వరకు సిలబస్ పూర్తి చేయాలని, మధ్యాహ్నం 1:20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిలబస్ రివిజన్, ట్యూటోరియల్ వర్క్, స్లిప్ టెస్టులు మాత్రమే నిర్వహించాలని పేర్కొన్నారు. డిసెంబరు 15 నుంచి 20వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. స్టడీ అవర్స్ జరుగుతున్న సమయంలో జిల్లా అధికారులు వారానికి మూడు కళాశాలలను, ప్రాంతీయ అధికారులు రెండు కళాశాలలను సందర్శించి ఈ కార్యక్రమం అమలుపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని ఆదేశించారు.

## పంట కాల్వలో గోనెసంచిలో మృతదేహం

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ కృష్ణాజిల్లాలో గోనెసంచిలో మృతదేహం కలకలం రేపింది. జిల్లాలోని వత్సవాయి మండలంలో ఈ ఘటన జరిగినట్లు చెబుతున్న పోలీసుల వివరాల ప్రకారం... ఎన్టీఆర్ కృష్ణాజిల్లా వత్సవాయి మండలంలోని మంగొల్లు - దేశవాయి గ్రామాల మధ్య ఉదయం వ్యాహాళికి వెళ్ళిన రైతులకు పంటకాలువలో ఓ గోనెసంచి కనబడింది. దానిని విప్పి చూడగా అందులో ఓ మృతదేహం కనబడగా భయభ్రాంతులకు గురైన రైతులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు... ఆ మృతదేహం ఓ మహిళదిగా తేల్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ మహిళ ఎవరు అనే విషయంపై వివరాలు సేకరిస్తున్నారు. మహిళను చంపి గోనెసంచిలో తెచ్చి పంట పొలాల మధ్య పడేయడం స్థానికంగా కలకలం రేపింది.




## స్పేస్ ఆన్ వీల్స్.. వినియోగించుకోవాలి

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికతపై విదార్థులు, యువతలో ఉత్సుకతను పెంపొందించేందుకు ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై సానుకూల దృక్పథాన్ని కల్పించేందుకు స్పేస్ ఆన్ వీల్స్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ ్మశ తెలిపారు. ఆదివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్పేస్ ఆన్ వీల్స్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక ్మశ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ విజయవంతంగా ముందుకు సాగుతోందని నగర విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ ప్రదర్శనను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భారతదేశ తొలి ఉపగ్రహ వాహక నౌక నుంచి తాజాగా ఇస్రో ప్రయోగాల వరకు, లాంచ్పాడ్లు, చంద్రయాన్, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తదితర విషయాలపై పరిజ్ఞానాన్ని పెంచేలా ప్రదర్శనలు ఉన్నాయన్నారు. వివిధ నమూనాలను చూడటం, వాటి విషయాలను తెలుసుకోవడం ద్వారా అంతరిక్ష విజ్ఞాన వికాసానికి వీలవుతుందన్నారు. సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతో పాటు అంతరిక్ష రంగంపై విద్యార్థులకు ఆసక్తిని కలిగించేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీ ్మశ అన్నారు. కార్యక్రమంలో షార్ టెక్నికల్ అధికారి కిరణ్ పాల్గొన్నారు. స్పేస్ ఆన్ వీల్స్ సందర్శనకు వస్తున్న విద్యార్థులకు కిరణ్ భారత అంతరిక్ష విజయయాత్ర గురించి వివరిస్తున్నారు.

# మన్యంలో నల్ల రాయి కనుమరుగు?!

● పెరిగిపోతున్న అక్రమ తవ్వకాలు ● సొమ్ము చేసుకుంటున్న బీనామీలు ● అనుమతులొకచోట.. తవ్వకాలు మరోచోట ● మార్కెట్లో గిరాకీతోనే బరితెగింపు ● అక్రమ క్వారీపై దర్యాప్తు చేస్తాం: జిల్లా మైనింగ్ అధికారి



ఉమ్మడి విశాఖపట్నం, నవంబరు 24 ప్రభాతవార్త: అల్లూరి సీతా రామరాజు జిల్లాలో మైనింగ్ మాఫియా రాజ్యమేలుతోంది. మాఫియా కన్ను పడి నల్ల రాయి క్వారీలు బక్కచిక్కిపోతున్నాయి. క్వారీ తవ్వకాలు అక్రమంగా యథేచ్ఛగా నిర్వహిస్తూ.. జేబులు నింపేసుకుంటున్నారు. పరపతి పెట్టుబడిగా పెట్టి గిరిజనుల పేరిట నల్ల రాయి క్వారీలు మంజూరు చేయిస్తూ బినామీల దందా కొనసాగిస్తున్నారు. మైనింగ్ అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా క్వారీలను కరిగించేస్తూ.. కాసులు కొల్లగొడుతున్నారు. అక్రమ మైనింగ్‌కి కేంద్రంగా వెలుగొందుతున్న జి.మాడుగుల మండల పరిధిలోని జి. నిట్టపుట్టు, ఈదుల బయలు గ్రామాల సమీపంలో ఉన్న నల్ల రాయి క్వారీని.. సింగర్బా పంచాయతీ పేరు మీద అనుమతులు తీసుకొని అడ్డగోలు తవ్వకాలు చేసున్నా.. మైనింగ్ అధికారులు ఎందుకు నియంత్రించలేకపోతున్నారో అర్థం కాని పరిస్థితి. లక్షల్లో ముడుపులు తీసుకుంటుండంతోనే అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే వాదన బలం వినిపిస్తోంది. ఓ పక్క అక్రమ తవ్వకాలు చేపడుతూ.. సినీ ఫక్కీలో ప్రభుత్వానికి బినామీ నిర్వాహకులు సవాలు విసురుతున్నారు. అక్రమ తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి.. జేబులు నింపుకుంటున్న విషయన్ని అప్పటి పాడేరు ఎమ్మెల్యే కొత్తగుల్లి భాగ్యలక్ష్మి ్మ ఫిర్యాదు మేరకు విశాఖ జిల్లా అనకాపల్లిలో మైనింగ్ అధికారులు ఆక్రమ తవ్వకాలు గుర్తించి అపరాధ రుసుం విధించారు. తవ్వకాలు తక్షణమే నిలిపేయాలని ఆదేశించారు. వాహనాలను సైతం పోలీస్ స్టేషన్‌లో పెట్టించి నోటీసులు జారీచేయడంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో క్వారీ నిర్వాహకులు కొంతకాలం తవ్వకాలు నిలిపివేశారు. ఆ తరువాత వ్యూహాత్మకంగా వ్యవహరించి పోలీస్ స్టేషన్ నుంచి వాహనాలు తీసుకుపోయారనే ఆరోపణలు వున్నాయి. కాగా.. ప్రభుత్వానికి గతంలో చెల్లించాల్సిన బకాయిని ఎగ్గొట్టడమే కాకుండా, ఆదాయానికి కూడా గండి కొట్టేందుకు ఎత్తు వేశారు. బినామీ పేరుతో తవ్వకాలు మొదలు పెట్టినా అధికారులు ఎవరూ అడ్డు చెప్పకపోవడంతోనే కొండలను డొలిసేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉండగా పాడేరు డివిజన్ ఏజెన్సీలో నాలుగు క్వారీలు మాత్రమే రన్నింగ్‌లో ఉన్నాయని, అవి జి.నిట్టాపుట్టు, కొట్నాపల్లి, దేవపాలెం, మఠం క్వారీలు మాత్రమే ఉన్నాయని సాక్షాత్తు జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ పేర్కొన డం... ఈదురబయలు క్వారీ మైనింగ్ అధికారుల దృష్టిలో లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ క్వారీలో సుమారు ఏడాదిన్నరగా బ్లాస్టింగ్‌లు చేసి నల్లరాయి తీస్తూ కొట్లాది రూపాయలు వ్యాపార లావాదేవీలు జరిగినా కొండను పూర్తిగా తవ్వేసినా అధికారుల దృష్టిలో లేకపోవడంపై విడ్డూరంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

### అక్రమ క్వారీపై దర్యాప్తు చేస్తాం :జిల్లా మైనింగ్ అధికారి స్పష్టీకరణ

జి.మాడుగుల మండలంలో జి.నిట్టాపుట్టు క్వారీకి మాత్రమే అనుమతి ఉందని, ఈదుల బయలులో అక్రమ క్వారీ తవ్వకాలు జరుగుతున్నాయని వచ్చిన వార్త కథనంపై దర్యాప్తు చేస్తామని, అక్రమ తవ్వకాలు జరిగితే చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ స్పష్టం చేశారు. జి.మాడుగుల మండలంలో జి.నిట్టాపుట్టు క్వారీకి మాత్రమే అనుమతులు ఉన్నాయని అక్రమంగా జరుగుతున్నట్టు వస్తున్న దానిపై ఏ సర్వే నెంబర్‌లో ఈ క్వారీ ఉందో రెవెన్యూ వారిని సంప్రదించనున్నట్లు జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ పేర్కొన్నారు.

## నర్సీపట్నంలో చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం, నవంబరు 24 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలను సోమవారం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 30 అడుగుల చింతకాయల విజయ్ భారీ కటౌట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కటౌట్‌కు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి, తీన్మార్ డప్పుల మోతలతో, బాణసంచా పేలుస్తూ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ, చింతకాయల విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నైజం ఉన్న నాయకుడని, "చెప్పాడంటే చేస్తాడు అంతే" అని కొనియాడారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని గొప్ప పదవులు చేపట్టాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి రిజర్వాయర్ ఛైర్మన్ రాజేశ్వరరావు, టిడిపి వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమంలో లేబర్ కోడ్స్ కీలకపాత్ర

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్**



విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తాయని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. కార్మికుల గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ సామాజిక భద్రత రంగంలో 9 చట్టాలను ఏకీకరించి కొత్త లేబర్ కోడ్ తెచ్చారన్నారు. ముఖ్యంగా అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ఇతర రకాల వర్కర్లకు సామాజిక భద్రత ప్రయోజనాలు అందుతాయని వెల్లడించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐసి ప్రయోజనాలను అన్ని రంగాలకూ విస్తరించామన్నారు. తల్లి, తండ్రి, భార్య, పిల్లలు మాత్రమే కాకుండా అత్తామామలకు ఇఎస్ఐసి వైద్య సేవలు పొందేందుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఫ్యాక్టరీ నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగినా ఇఎస్ఐసి పూర్తి ప్రయోజనాలు వర్తిస్తాయని, మహిళలకు 26 వారాల మాతృత్వ సెలవు, అవసరమైతే ఇంటి నుంచి పని (వర్క్ ఫ్రం హోమ్) చేసే సౌకర్యం కల్పించామని తెలిపారు. 51 శాతం సభ్యత్వం ఉన్న ట్రేడ్ యూనియన్‌కు చట్టబద్ధ గుర్తింపు ఇస్తున్నామని చెప్పారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగుల వలే అన్ని ప్రయోజనాలూ వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఉద్యోగం కోల్పోయిన వారికి వర్కర్ రీ స్కిల్లింగ్ ఫండ్ నుంచి 15 రోజుల వేతనం అందిస్తామన్నారు. 300 మందికిపైగా ఉద్యోగులున్న సంస్థల్లో తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరన్నారు. కనీస వేతనం కన్నా తక్కువ చెల్లించే అవకాశాన్ని పూర్తిగా నిరోధించామని, ఓవర్ టైమ్‌కు రెట్టింపు వేతనం తప్పనిసరి చేసినట్లు చెప్పారు. పురుషులు, మహిళలకు సమాన వేతనం ఇవ్వాలన్నారు. వేతనాలు సకాలంలో చెల్లించడం చట్టబద్ధమైన బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికీ వార్షిక హెల్త్ చెకప్, అపాయింటమెంట్ లెటర్, పెద్ద సంస్థల్లో సేఫ్టీ కమిటీలు తప్పనిసరన్నారు. వలస కార్మికులకు జర్నీ అలవెన్స్, పిడిఎస్ పోర్టబిలిటీ అందుబాటులో ఉందని తెలిపారు. డిజిటల్ మీడియా, డబ్బింగ్ ఆర్టిస్టులు కూడా కార్మిక రక్షణ పరిధిలోకి వస్తారని చెప్పారు. మహిళలకు రాత్రిపూట పనికి భద్రతా చర్యలతో అనుమతి, పని అనంతరం ఇంటి వరకూ భద్రతగా చేర్చే బాధ్యత యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు.

## ఇంధన పరిరక్షణ అవార్డులకు దరఖాస్తులు

● ఇంధన వినియోగ రంగాలు, సంస్థలు పాల్గొనాలి ● ఇంధన సామర్థ్యంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సంస్థలను గుర్తించేందుకు ఎస్ఈసిఏ2025 ఏర్పాటు ● ఏపిఎస్ఇసిఎం సిఇఓ ఎస్.నాగలక్ష్మి వెల్లడి

విజయవాడ, నవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రధాన ఇంధన వినియోగ రంగాలైన పరిశ్రమలు, విద్యాసంస్థలు, పట్టణ, స్థానిక సంస్థలు రాష్ట్ర ఇంధన పరిరక్షణ అవార్డు 2025(స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డు (ఎస్ఈసిఏ) పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఏపీజెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఏపీఎస్ఈసిఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.నాగలక్ష్మి ్మ పిలు పునిచ్చారు. రాష్ట్ర ఇంధన శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈ సిఎం) ఎస్ఈసిఏ 2025 ను వరుసగా ఐదో ఏడాది నిర్వహిస్తున్నట్లు సిఈఓ తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని ప్రధాన ఇంధన వినియోగ రంగాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించి, ఇంధన నిర్వహణ, ఆధునిక సాంకేతికతల వినియోగం, కార్బన్ ఉద్గారాల తగ్గింపు వంటి రంగాల్లో విశేష పురోగతి సాధిం చిన సంస్థలను గుర్తించడమే లక్ష ్యంగా పెట్టుకుందని, ఈ పోటీ ద్వారా మరెన్నో పరిశ్రమలు, సంస్థలను ఆధునిక ఇంధన పొదుపు విధానాలను అనుసరించేలా ప్రోత్సహిస్తోందని సిఈఓ తెలిపారు. ఇంధన వినియోగం, కనెక్టెడ్ లోడ్ ఆధారంగా అర్హత ఉన్న సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సిఈఓ కోరారు. ఎస్ఈసిఏ 2025లో భాగంగా ఏడాదికి 30,000 ఎంటీఓఈ (మెట్రిక్ టన్ ఆయిల్ ఈక్విలెంట్)కు పైగా ఇంధన వినియోగం ఉన్న థర్మల్ పవర్ ప్లాంట్లు, సిమెంట్ పరిశ్రమలు, 1,000 ఎంటీఓఈకు పైగా వినియోగం ఉన్న ఫార్మా పరిశ్రమలు, 50 కిలోవాట్లు మరియు అంతకంటే ఎక్కువ కనెక్టెడ్ లోడ్ ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలు (ప్రభుత్వ, ప్రైవేట్), హోటళ్లు పాల్గొనవచ్చని తెలిపారు. అదేవిధంగా ఏపీఎస్ఆర్టీసి బస్ డిపోలు, బస్ స్టాండ్లు, పట్టణ, స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు కూడా పాల్గొనవచ్చని సిఈఓ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహాయ సహకారాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. విజయానంద్ మార్గనిర్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, తద్వారా ఇంధన సామర్థ్య చర్యలు రాష్ట్రంలో వేగంగా ముందుకు సాగుతున్నాయని సిఈఓ పేర్కొన్నారు. ఇంధన పరిరక్షణ అవార్డు పోటీలో పాల్గొనే సంస్థలను వారు తీసుకున్న ఇంధన పొదుపు చర్యలు, స్పెసిఫిక్ ఎనర్జీ కన్సంప్షన్ తగ్గింపు, అత్యుత్తమ సాంకేతికతలు, ఇంధన సామర్థ్య నిర్వహణ పద్ధతులు వంటి ప్రమాణాల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారని సిఈఓ తెలిపారు. ఎస్ఈసిఏ అవార్డు 2025లో పాల్గొనడం వలన రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించడమే కాకుండా, మరిన్ని సంస్థలు ఇంధన సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రేరణ పొందుతాయని పేర్కొన్నారు.అర్హత ఉన్న సంస్థలు ఎస్ఈసిఏ 2025కు సంబంధించిన దరఖాస్తులను అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు మార్గదర్శకాలు, ప్రమాణాలు, ఫార్మాట్లు అన్నీ ఈ వెబ్ పోర్టల్‌లో (పోర్టల్ చిరునామా) అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ వచ్చే నెల 5వ తేదీ అని తెలిపారు. రాష్ట్ర ఇంధన భద్రత, సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు అన్ని రంగాలు చురుకుగా పాల్గొనాలని, ఈ ముఖ్య కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఏపీ జెన్కో ఎండి, సిఈఓ నాగలక్ష్మి ్మ విజ్ఞప్తి చేసారు.

## 5వేల మినీలు అంగన్వాడీలుగా మార్పు

**- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి**

విజయవాడ, నవంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో 5వేల మినీలను అంగన్వాడీలుగా మార్పు చేశామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 217 మందికి అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పించామని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు. పిల్లల పోషణ,ఆరోగ్యం, ప్రీ స్కూలు సేవలను బలోపేతం చేస్తున్నామని, అందులో అంగన్వాడీ సిబ్బంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో అంగన్వాడీ సేవలను మరింత విస్తరించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల వేతనం పెంచి,గ్రాట్యుటీ ఇచ్చిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు. చిన్నారులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులకు పోషకాహారం అదించడంలో రాజీలేదని వెల్లడించారు.

## వైఎస్సార్సీ నేతల భాష సరికాదు

**ఎపి గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు**




గుంటూరు, నవంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి: సభ్య సమాజం తలదించుకునేలా వైసీపీ నేతల భాష ఉందని ఏపీ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఒకే న్యాయం ఉంటుంది. సంపన్నుడైనా, నిరుపేదైనా చట్టం ముందు అందరూ సమానమే అన్నారు గతంలో భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు, అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రముఖ నాయకులు ఎటువంటి హడావుడి లేకుండా తమ మీద వచ్చిన కేసులపై సామాన్యుల మాదిరి కోర్టులకు హాజరయ్యారు. కానీ నేడు జగన్మోహన్ రెడ్డి చట్టాలకు అతీతుడిలా వ్యవహరించారన్నారు. 11 సీబీఐ ఛార్జిషీట్లు, 9 ఈడీ ఛార్జిషీట్లలో తీవ్రమైన ఆర్థిక నేరంలో ఎ1 గాఉండి రూ.43 వేల కోట్లకు పైగా అవినీతి నిర్ధారించబడి 6 సంవత్సరాల తర్వాత కోర్టుకి హాజరవుతూ జగన్ రెడ్డి వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు.

## మళ్ళీ మొదటికొచ్చిన సింహాచల కండ్రిగ భూ వివాదం



తొట్టంబేడు, నవంబర్ 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం సింహాచల కండ్రిగ రిజర్వ్ ఫారెస్టు వివాదం మళ్ళీ మొదటికొచ్చింది. ఇక్కడ భూ వివాదాలకు సంబంధించి అటవీశాఖ పనులకు అటంకం కల్గిస్తున్నట్లు భావించి ఇక్కడ సోమవారం 144 సెక్షన్‌ను విధించినట్లు అటవీ క్షేత్రాధికారి లోకేష్ సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ సెక్షన్ మొక్కలు నాటే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలోని సింహాచల కండ్రిగలో అటవీశాఖకు చెందిన భూములున్నట్లు వివరించారు. ఇనగలూరు రిజర్వ్ ఫారెస్టులో వ్యవసాయ భూములకు పట్టాలున్నాయంటూ కొందరు రైతులు శాఖ చేపట్టిన చెట్టు నాటే కార్యక్రమాలకు ఆటంకం కల్గిస్తున్నారని వివరించారు. గతంలో ఇదే విధంగా వర్షాలకు ముందు ప్లాంటేషన్‌ను ంజూన్ నెలలో సింహాచల కండ్రిగ గ్రామానికి చెందిన కనుమూరి కోటయ్య, కె. శంకరయ్య, బి.ప్రసాద్,. ఈ సాంబయ్య, తగ్గింపాటి తిరుపాల్‌లపై కేసు నమోదు చేసినట్లు అధికారి లోకేష్ వివరించారు. వారు అటవీశాఖ అధికారులను అడ్డుకోవటం బెదిరించటం చేస్తున్నారని వివరించారు. రైతులకు అక్కడ కాకుండా ఇతర చోట భూములు చూపిస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చి వారికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించినప్పటికి సంతృప్తి చెందక పనులకు ఆటంకం కల్గిస్తున్నట్లు వివరించారు. ఇనగలూరు రిజర్వ్ ఫారెస్టులో మొత్తం 120 ఎకరాల్లో అటవీశాఖ అధికారిప్లాంటేషన్‌కు నిర్ణయించి నిధులు కేటాయించారన్నారు. సుమారు 70 ఎకరాల్లో చెట్టు నాటే కార్యక్రమాలు పూర్తి చేసిన తరువాత మళ్ళీ పేచీ ఎపెట్టి లొల్లి చేస్తున్నారని లోకేష్ వివరించారు. మిగిలిని భూముల్లో వర్షాకాలానికి ముందే చెట్టు నాటాల్సి ఉండగా అక్కడ పనులు చేసుకుంటున్న అటవీశాఖ సిబ్బంది విధులకు ఆటంకం కల్గిస్తున్నారని ఆయన వివరించారు. సింహాచల కండ్రిగకు చెందిన ఓ హింసాత్మక గుంపు ఇనగలూరు రిజర్వ్ ఫారెస్టులో తొటల పనిని అడ్డుకుంటున్నారని శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తున్నారని ఇది మంచిది కాదన్నారు. ఇక్కడ శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడే అవకాశం ఉందన్నారు. పచ్చని చెట్లను పరిరక్షించిపర్యావరణాన్ని కాపాడుటకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే కొందరు స్వార్థపరుల చర్యలతో విధులకు ఆటంకం కల్గుతుందని లోకేష్ వివరించారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (144పిఆర్‌పిసి) సెక్షన్ 163 కింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి ఇనగలూరు రిజర్వ్ ఫారెస్టు చట్టుపక్కల నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశమవ్వటానికి నిషేధించి ఉత్తర్వులు జారి చేసామన్నారు. మొక్కల నాటే కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు ఉత్తర్వులు అమలు జరుగుతాయని వివరించారు. ఎవరైనా ఉత్తర్వులు ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు శిక్షకు గురౌతారని లోకేష్ ప్రకటించారు. ఈ మేరకు నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, శ్రీకాళహస్తి తహాశీల్దార్, పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించినట్లు అటవీశాఖాధికారి లోకేష్ వివరించారు.




## వైభవంగా పట్టాభి అవార్డుల ప్రదానం

అమరావతి, నవంబరు 24.ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో స్థాపించిన పట్టాభి కళాపీఠం 15వ వార్షికోత్సవం,పట్టాభి అవార్డుల ప్రదానోత్సవం గుంటూరు బ్రాడీపేటలోని కొరటాల భవన్ లో జరిగింది. సభకు కళాపీఠం అధ్యక్షులు తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వివిధ రంగాలలోని 11 మంది మహిళామణులను ఎంపిక చేసి పట్టాభి అవార్డుతో సత్కరించడం జరుగుతోందని అన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన అఖిల భారత పంచాయితీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డా. జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ, పట్టాభి సీతారామయ్య ఆంధ్రా బ్యాంకును స్థాపించి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత వలివేటి శుభావతి మాట్లాడుతూ కళాపోషకులు, కళాభిమానుల ప్రోత్సాహమే కళాకారులను ఉత్తేజ పరుస్తుందని అన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి హిమశైలజ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తాను చేస్తున్న కృషికి గుర్తింపుగా పట్టాభి అవార్డ్ దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. వివిధ రంగాలలో ప్రముఖులైన వలివేటి శుభావతి, డా.లలితా సింధూరి, డా. లావణ్య, డా. ప్రశాంతి లక్ష్మీ ్మదేవి, కె.అనూరాధ, ధారా శ్రీలక్ష్మి ్మ, వి. నాగరత్నం, హిమ శైలజలకు పట్టాభి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాటక రచయిత కావూరి సత్యనారాయణ, డా.ఆంద్రూ తదితర ప్రముఖులు ప్రసంగించారు.

# బ్రెడ్ క్రంబ్స్



**కావలసినపదార్థాలు** : తురిమిన క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉడికించిన ఆలుగడ్డ: ఒకటి, ఉడికించిన స్వీట్‌కార్న్, పచ్చిబఠాణీ: టేబుల్ స్పూన్ చొప్పున, పనీర్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా: అర టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, బ్రెడ్‌క్రంబ్స్: ఒక కప్పు, కార్న్‌ఫ్లోర్, మైదా: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ఒక గిన్నెలో క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం తురుము, మెదిపిన ఆలూ, స్వీట్‌కార్న్, బఠాణీ, పనీర్, అల్లం వెల్లుల్లి పేస్ట్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో అర కప్పు బ్రెడ్‌క్రంబ్స్ కూడా వేసి ముద్దలా కలిపి పక్కనపెట్టాలి. ఒక గిన్నెలో కార్న్‌ఫ్లోర్, మైదా, కొద్దిగా ఉప్పు వేసి.. నీళ్లుపోసి జారుగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడిచెయ్యాలి. ముందుగా కలిపిన మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని బుల్లెట్స్‌లా చేసుకుని ముందు మైదా మిశ్రమంలో, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో దొర్లించాలి. ఇలా చేసి పెట్టుకున్న వాటిని వేడి నూనెలో దోరగా కాల్చుకుంటే నగ్గెట్స్ సిద్ధం.

# చర్మం రిపేర్ చేశారా?

వేడుకేదైనా ఇంట్లో కనిపించే సందడే వేరు కదూ! కానీ మనకే బోలెడు పని. అంతా పూర్తయ్యేసరికి అలసట. ఇది శరీరానికే కాదు చర్మానికీ ఉంటుంది. దీనికితోడు ఫొటోల్లో మెరిసిపోవాలని మేకప్ టచ్ ఇస్తాం. ఇదీ చేటు చేసేదే. అందుకే, వేడుకలేవైనా తరవాత స్కిన్ రిపేర్ తప్పనిసరి. చెమట, మేకప్ తాలూకూ అవశేషాలు చర్మరంధ్రాల్లోకి చేరి సమస్యలకి దారితీస్తాయి. అందుకే మేకప్‌ని రిమూవర్‌తో తొలగించినా.. డీప్ క్లీనింగ్ తప్పనిసరి. మొదట ఆయిల్, తరవాత వాటర్ క్లెన్సర్లతో చర్మాన్ని శుభ్రం చేయాలి. లేదంటే మృతకణాలు ముఖాన్ని నిర్జీవంగా కనిపించేలా చేస్తాయి. స్క్రబింగ్ చేస్తే చర్మానికి రక్తప్రసరణ బాగా జరిగి మెరుస్తుంది. అది పూర్తవ్వగానే ఏదైనా టోనర్ రాసి, షీట్ మాస్క్ వేయండి. అది తొలగించాక మాయిశ్చరైజర్ రాస్తే సరి. వీలైనంతవరకూ ఈ ప్రక్రియను రాత్రివేళ అనుసరిస్తే మేలు. అలాగే పైపై



చికిత్సే సరిపోదు. లోపల్నుంచీ పోషణ కావాలి. అసలే వేడుకలంటే విందు భోజనాలు ఖాయం. ఆ సమయంలో తినే నూనె పదార్థాలు, స్వీట్లు కూడా చర్మానికి చేటు చేసేవే. అందుకే లోపల్నుంచీ తేమ అందాలంటే నీటిని ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా నిమ్మ, తేనె కలిపినవి కానీ, పుదీనా, కీర, బెర్రీలు వేసిన నీటినిగానీ ఎక్కువగా తీసుకోవాలి. ఇవి పోషకాలను అందిస్తూనే సహజంగా మెరవడంలోనూ సాయపడతాయి.

# వందలమంది జీవితాల్లో చదువుల వెలుగులు

చిన్న నిప్పురవ్వ.. కారు చీకటిని సైతం పారదోలగలదు.. సాయం అందించే చేయి.. కష్టాలూ, కన్నీళ్లే జీవితంగా గడిపే వారి జీవితాల్లో వెలుగులు నింపగలదు. ప్రస్తుతం అలాంటి అందిస్తోంది గుంతకల్లులోని 'అభయ విద్యా నిధి సొసైటీ' మేడమ్ నాకు డిగ్రీలో మంచి మార్కులొచ్చాయి. ఆర్థిక స్థోమత లేక పై చదువులు చదవలేకపోతున్నా. సాయం చేస్తారా? అని ఏ అమ్మాయైనా సొసైటీని ఆశ్రయిస్తే కాదనకుండా ఆర్థికసాయం అందిస్తోంది. ఫండింగ్ కోసం హుండీలను విరాళాలను సేకరిస్తుంది. అలా ఇప్పటివరకూ వందలమంది జీవితాల్లో చదువుల వెలుగులు నింపిన ఈ సొసైటీని నడుపుతున్నతున్నదీ మహిళలే..

కొంతమంది బాలికలు... పాఠశాలకు వెళ్లకుండా ఇళ్లలో పాచి పనులకు ఎందుకు వెళ్ల తీశారు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు సత్రసాల మాకు చదువుకోవాలన్న ఆశ ఉన్నా... చదివించే స్థోమత మా అమ్మా నాన్నలకు లేదని సమాధానామిచ్చారట వాళ్లు. దానికామె చలించిపోయారు. అప్పటి నుంచి చదువు గురించి ఆలోచించడం మొదలుపెట్టారు. 'ఇలాంటి అమ్మాయిలి నాకు తెలిసిన వాళ్లతో చర్చించా. నా ఆలోచన చెప్పిన వెంటనే, వాళ్లూ స్పందించారు. తమ వంతు సహాయం అందిస్తామన్నారు.

అలా ఏర్పాటైనదే ఈ అభయ విద్యనిధి సొసైటీ దీన్ని 2015లో ప్రారంభించా' అని గుర్తుచేసుకుంటారు. ప్రస్తుతం దేవరశెట్టి మాధవీలత అధ్యక్షురాలిగా వందమంది సభ్యులతో ఈ సొసైటీ నడిస్తోంది.

**విరాళాల కోసం హుండీలు :** వందమంది సభ్యుల విరాళాలే అయితే సహాయం తక్కువ సంఖ్యలో అందుతుంది. అలాకాకుండా దీని



పరిధి విస్తరాంచాలనుకున్నా అందుకే విరాళాల కోసం హుండీలు ఏర్పాటుచేశారు. వీటిలో ఎవరికి నచ్చిన మొత్తం వాళ్లు వేసేవారు.



తరవాత హుండీల అవసరం లేకుండానే దాతలు నెలకు రూ.వెయ్యి చొప్పున నేరుగా బ్యాంకు ఖాతాలో జమచేయ డం మొదలు పెట్టారు. దీన్ని పిల్లల చదువులకి కేటాయిసునతన్నాం. సాయం పొందిన వారిలో ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బిఈడి, నర్సింగ్ వంటివి చదువుకున్న అమ్మాయిలూ ఉన్నారు. నిరుపేద మహిళలు ఆర్థిక స్థోమతలేక చదువును ఆపేయకూడదు. ఆ లక్ష్యంతోనే సొసైటీ నడుపుతున్నాం అంటారు వ్యవస్థాపకులు.

# శివ రక్ష రుద్రాక్ష



రుద్రుని కన్నీటి నుంచి ఉద్భవించినందువల్ల రుద్ర, అక్ష.. రుద్రాక్ష అనే పేరొచ్చింది. ఇవి శివుడికి ప్రీతికరమైనవి. పరమశివుణ్ణి ఆరాధించేవారు రుద్రాక్షను ధరిస్తారు. వీటిని దర్శించినా స్పృశించినా సత్ఫలితాలు కలుగుతాయని విశ్వసిస్తారు. తమ కోరికలు సాకారం కావాలని ఆశించే వారు. అనారోగ్యంతో బాధపడేవారు. మోక్షం పొందాలనుకునేవారు ఇలా వివిధ ప్రయోజనాల కోసం రుద్రాక్షను ధరిస్తారు. బ్రహ్మచర్య, గృహస్థ, సన్యాస.. ఇలా ఏ ఆశ్రమంలోనైనా, స్త్రీలు పురుషులు అనే తేడా లేకుండా ఎవరైనా రుద్రాక్షను ధరించవచ్చు. ఓంకారాన్ని పఠిస్తూ ధరించడం ఉత్తమం–అని శివపురాణం పేర్కొంది. రుద్రాక్షను సాక్షాత్తూ శివుడి స్వరూపంగా భావిస్తారు. ఇదొక అపురూప గింజ. ఇది ఉద్వేగాలను నియంత్రించి అంతర్గత శాంతి, ఆనందాలకు ఆలవాలమవుతుంది. తద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుంది. ఏకాగ్రత, ఆత్మ విశ్వాసాలు చేకూరతాయి. అదృష్టాన్ని పండించి.. ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం, శ్రేయస్సులను అందిస్తుందని చెబుతారు. నుదుట విభూతి రేఖలు, కంఠంలో రుద్రాక్షలు, మనసులో శివనామ జపం–ఈ మూడింటికీ పరస్పర అనుబంధం ఉంది. ఇవి శివుడికి ప్రీతికర మైనవి. అందుకే ఈ మూడు లక్షణాలూ ఉన్న వ్యక్తిని దర్శించుకుంటే త్రివేణీ సంగమంలో స్నానం చేసినంత పుణ్యఫలం కలుగుతుంది. అన్నది పౌరాణికులు చెబుతున్న మాట. రుద్రాక్షలు ధరించడానికి జాతి, లింగ, వయో భేదాలు లేవు. మానసిక, శారీరక స్థితితో సంబంధం లేదు.పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఎవరైనా ధరించవచ్చు. రుద్రాక్షలు మన దేశంలో కేరళ రాష్ట్రంలో నేపాల్, ఇండోనేషియాదేశలు, జావాద్వీపంలోనూ లభిస్తాయి.

# ఆహారం బాగా నమిలి తినాలి!



చాలామంది ఏదో అత్యవసర పని ఉందన్నట్టు గబగబా తినేస్తుంటారు. అయితే ఇలా తినడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోగా ఇతర సమస్యలకు సైతం దారి తీస్తుం దంటున్నారు నిపుణులు. అందుకే ఓ అరగంట సమయం కేటాయించి బాగా తినడం మంచిదంటున్నారు. బరువు పెరగరు.. మనం ఎంత తక్కువ సమయంలో ఆహారాన్ని తడడం పూర్తి చేస్తే అంత ఎక్కువగా బరువు పెరిగే అవకాశాలుంటాయి. అందుకే బరువు తగ్గాలనుకొనే వారికి నిపుణులు ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినమని సూచిస్తుంటారు. వేగంగా, నమలకుండా తినేయడం వల్ల సరిపడినంత ఆహారం తిన్నామన్న భావన కలగదు. దీంతో మనకు తెలియకుండానే ఎక్కువ తినేస్తాం. ఫలితంగా శరీర బరువు కూడా పెరిగిపోతుంది. అదే నిదానంగా.. ఆహారాన్ని నమిలి మింగడం ద్వారా అదనంగా ఆహాన్ని తీసుకునే వీలుండదు. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా తక్కువే అంటున్నారు నిపుణులు. పోషకాలు అందుతాయి: ఆహారాన్ని బాగా నమిలి మింగడం వల్ల అది పూర్తిగా జీర్ణమై దానిలోని పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. మన లాలాజలంలో ఆహారాన్ని జీర్ణ చేసే ఎంజైములు ఉంటాయి. అవి ఆహారంతో కలవడం వల్ల అది తక్కువ సమయంలోనే జీర్ణమైపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థకు సంబధించిన సమస్యలు ఎదురవకుండా ఉంటాయి. దంతాలకు మేలు .. మనం ఆహారాన్ని ఎంత ఎక్కువగా నమిలితే మన దంతాలకు అంత ఎక్కువగా మేలు జరుగుతుందంటున్నారు నిపుణులు. నమలడం వల్ల దవడలకు మంచి వ్యాయామం అందుతుంది. ఆహారాన్ని నమిలేటప్పుడు వెలువడే లాలాజలం దంతాలకు హాని చేసే బ్యాక్టీరియాను నాశనం చేసి దంతక్షయాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా నమలడం వల్ల ఆహారం రుచినీ ఆస్వాదించచ్చు.

# మీరు మైండ్‌ఫుల్ తల్లిదండ్రులేనా !

మనం ఎంత కాదన్నా, వద్దన్నా సామాజిక మాధ్యమాల మాయాజాలం పిల్లల పెంపకం మీదా పడుతుంది. వాళ్లకు పెట్టే ఆహారం దగ్గర్నుంచీ, కొనిచ్చే బొమ్మల వరకూ ప్రతిదానికి మన డిజిటల్ తెరల మీదే ఆధారపడుతున్నాం. దీనివల్ల కలిగే ఉపయోగాల కన్నా.. మనం చేస్తున్నది తప్పా ఒప్పా అన్న గందరగోళమే ఎక్కువ. దాంతో సంకోచిస్తూనే వారికి అన్నీ అందిస్తున్నాం. ఏ చిన్న తేడా వచ్చినా మనల్ని మనం నిందించుకుంటున్నాం. పైగా, ఇలా వచ్చే ఒత్తిడితో పిల్లల పైనా అరుపులు, కోపాలు ప్రదర్శిస్తున్నాం. దాంతో మైండ్‌ఫుల్ పేరెంటింగ్‌కి రోజురోజుకీ దూరమవుతున్నాం. మీరూ ఇలానే చేస్తున్నారా?

ఓ తల్లిగా పిల్లలకు బెస్ట్ ఇవ్వాలనే తాపత్రయం ఉండటం సహజమే. మీకే కాదు ఇది అందరికీ ఉంటుంది. కానీ దీనికోసం మీరు ఎలాంటి విధానాల్ని ఎంపిక చేసుకుంటున్నారు అనే దాని మీదే మీ పేరెంటింగ్ కూడా ఆధారపడి ఉంటుంది. ఒత్తిడీ, ఆందోళనతో కూడిన



పెంపకంతో మీరు సతమతం అవుతూ, పిల్లల్నీ వీటి ప్రభావానికి గురిచేసే బదులు, సాఫీగా ఓ స్పష్టతతో, మనస్ఫూర్తిగా పిల్లల్ని పెంచమంటున్నారు నిపుణులు. మైండ్‌ఫుల్ పేరెంటింగ్ కూడా అదే చెబుతోంది దీనికోసం.. ఇదివరకు అమ్మలు వాళ్ల పిల్లలకు ఏం ఇవ్వాలన్నా, పెట్టాలన్నా పెద్దవాళ్లు, అనుభవం ఉన్న స్నేహితుల్ని అడిగేవారు. వాళ్ల సలహాలూ సూచనల్ని పాటించేవారు. కానీ ఇప్పుడు మనం సామాజిక మాధ్యమాల మీదే ఎక్కువగా ఆధారపడుతున్నాం. ఇలా చేసే ముందు మీరు ఫాలో అవుతున్న ఛానెళ్లు, సైట్లు మెరుగైనవా కాదా అని చెక్ చేసుకోండి.

# 'రెబల్ సాబ్' సాంగ్ లాంఛ్



లాంఛ్ ఈవెంట్ లో డైరెక్టర్ మారుతి రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజాసాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా మ్యూజిక్ ప్రమోషన్స్‌తో ఈ సెలబ్రేషన్స్‌ను బిగిన్ చేశారు మూవీ టీమ్. ఈ రోజు "రాజా సాబ్" సినిమా ఫస్ట్ సాంగ్ 'రెబల్ సాబ్'ను హైదరాబాద్ లో జరిగిన గ్రాండ్ ఈవెంట్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలోక్రియేటివ్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ రెబల్ ఫ్యాన్స్ "రాజా సాబ్" సినిమా కోసం ఎంత ఆకలిగా ఉన్నారో మాకు తెలుసు. ఈ సినిమా మీకు విందుభోజనంలా ఉంటుంది.ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ "రాజా సాబ్" రిలీజ్ కోసం మీ కంటే ఎక్కువగా మేము వెయిట్ చేస్తున్నాం. జనవరి 9న సినిమా వస్తుందా లేదా అనే సందేహాలు కొందరిలో ఉన్నాయి. కానీ ఖచ్చితంగా జనవరి 9న మా సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల చేయబోతున్నాం. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ మీ మొహాల్లో ఈ నవ్వు చూడటం కోసమే కష్టపడుతున్నాం. మా టీమ్ అంతా పడేది మామూలు కష్టం కాదు. ఈ సినిమాతో పండక్కి మీరంతా కాలర్ ఎగరేసు కుంటారు అని చెప్పను.

# తెర

# బాలీవుడ్ 'పద్మభూషణు'డు ధర్మేంద్ర



బాలీవుడ్ హీమ్యాన్ ధర్మేంద్ర ఇక లేరు బాలీవుడ్ హీమ్యాన్, షోలే నటుడు ధర్మేంద్ర ఇక లేరు. ఆయన సోమవారం (24 నవంబర్ 2025)న 89 సంవత్సరాల వయసులో మరణించారు. బాలీవుడ్ హీ మ్యాన్, షోలే నటుడు ధర్మేంద్ర ఇక లేరు. ఆయన సోమవారం (24 నవంబర్ 2025)న 89 సంవత్సరాల వయసులో మరణించారు. ఈ వార్తను ఆయన కుటుంబ ప్రతినిధి అధికారికంగా ధృవీకరించారు. డిసెంబర్ 8న తన 90వ పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడానికి కొద్ది రోజుల ముందు ధర్మేంద్ర మృతి చెందడం అభిమానులను కలచివేస్తోంది. ఫామ్ హౌస్ లో నివాసం.. నిజానికి కొద్దిరోజులుగా ధర్మేంద్ర తీవ్ర అనారోగ్యంతో ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని కథనాలొచ్చాయి. కొన్ని మీడియా చానెల్ లు అత్యుత్సాహంతో ధర్మేంద్ర మృతి చెందారని కూడా కథనాలు వెలువరించాయి. అయితే ఈ వార్తలను కుటుంబీకులు ఖండించారు. ఈనెల ఆరంభం పదిరోజుల పాటు ఆస్పత్రి లో చికిత్స తీసుకోగా ధర్మేంద్ర ఆరోగ్యం మెరుగుపడింది. అనంతరం ఇంటికి తిరిగి వచ్చారు. ప్రస్తుతం ఆయన తన మొదటి భార్యతో కలిసి ముంబై ఔటర్‌లోని 100ఎకరాల సొంత ఫామ్ హౌస్‌లో నివశిస్తున్నారని కూడా కథనాలొచ్చాయి. ధర్మేంద్ర ఆస్పత్రిలో చికిత్సతో కోలుకున్న అనంతరం అతడిని జుహులోని బంగ్లాకు తీసుకుని వచ్చారు. ఆ తర్వాత మీడియా తప్పుడు కథనాలపై ధర్మేంద్ర సహచరి హేమమాలిని తీవ్రంగా విరుచుకుపడ్డారు. భాధ్యతారాహిత్యమైన కథనాలను ప్రచురించారని విరుచుకు పడ్డారు. హృదయాలను ఏలిన నటుడు.. ధర్మేంద్ర బాలీవుడ్ లో లెజెండరీ నటుడిగా మనసులను గెలుచుకున్నారు. ఆయన దశాబ్దాల కెరీర్‌లో దాదాపు 300 పైగా చిత్రాలలో నటించారు. 1960లో దిల్ భీ తేరా హమ్ భీ తేరే చిత్రంతో నటనా జీవితాన్ని ప్రారంభించారు. అర్జున్ హింగోరానీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో బలరాజ్ సాహ్నీ, కుంకుమ్ కీలక పాత్రలు పోషించారు. 100 మిలియన్ల 'చికిరి' షోలా ఔర్ షబ్నం, బాయ్ ఫ్రెండ్, అన్పఢ్, బందిని, పూజా కే ఫూల్ లాంటి చిత్రాలలో ధర్మేంద్ర తన నటనతో ఆకట్టుకున్నారు. అయితే 1964 చిత్రం ఆయే మిలన్ కి బేలాలో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రతో గొప్ప గుర్తింపు దక్కింది. అలాగే దేశభక్తి చిత్రం హకీకత్ లోను తనదైన నటనతో ఆకట్టుకున్నారు. . చుప్కే చుప్కే, డ్రీమ్ గర్ల్, ధరమ్ వీర్, మేరా గావ్ మేరా దేశ్ వంటి చిత్రాలలో మరపురాని నటనతో ప్రజల హృదయా లను ధర్మేంద్ర ఏలారు.ఎప్పటికీ ప్రజల గుండెల్లోనే.. ధర్మేంద్ర మరణించినా ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించి ఉంటారు.

# ఆస్ట్రేలియా టు అమెరికా



రమణ గోగుల మ్యూజిక్ జాతర ట్రావెలింగ్ సోల్జర్ నయా జర్నీ తెలుగు మ్యూజిక్ హిస్టరీలో ఇదే ఫస్ట్ టైమ్ కళ, కథల ద్వారా ఏకం చేయడమే లక్ష్యం భుజాన గిటార్ వేసుకొని..పాటను పరుగు లెత్తించి.. ఒక తరాన్ని ఉర్రూతలూగించిన వాడు! ఆగిపోని పాటల ప్రయాణంతో.. .అలసిపోని స్వరంతో..నిన్నటి జ్ఞాపకాలను,రేపటి ప్రపంచ వేదికపై నిలిపేందుకు మళ్ళీ వస్తున్నాడు మన 'ట్రావెలింగ్ సోల్జర్'! ఇది పాటల ప్రవాహం మాత్రమే కాదు..భావోద్వేగాల ప్రయాణం..! రమణ గోగుల గ్లోబల్ టూర్.. ఆస్ట్రేలియా నుంచి ఆరంభమవుతోంది!!" హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో రమణ గోగులతో పాటు, ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రామ్ కట్టాల, మెల్‌బోర్న్ మామా క్రియేటివ్ స్పేస్ వ్యవస్థాపకుడు సతీష్ వర్మ.. ఈ వరల్డ్ టూర్ వివరాలను వెల్లడించారు. రమణ గోగుల తన సంగీత ప్రస్థానంలో తొలిసారిగా పూర్తి స్థాయి గ్లోబల్ కాన్సర్ట్ టూర్ చేపడుతుండటం తెలుగు సంగీత చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని వారు అభిప్రాయ పడ్డారు.

# 'త్రికాల' డిసెంబర్‌లో రిలీజ్

ప్రస్తుతం మైథలాజికల్ టచ్ ఉన్న పాయింట్‌తో వచ్చే చిత్రాలకు మంచి డిమాండ్ ఉంటోంది. ఆడియెన్స్ కూడా ఈ ఫిక్షనల్ జానర్ చిత్రాలను ఎక్కువగా



ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలోనే రిత్విక్ వేట్సా సమర్పణలో రాధిక, శ్రీనివాస్ నిర్మాతలుగా శ్రీ సాయిదీప్ చాట్లా, వెంకట్ రమేష్ దాడి సహ నిర్మాతలుగా త్రికాల్థ సినిమాను మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్నారు. శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్, సాహితి అవంచ, ఆమని, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మాస్టర్ మహేంద్రన్ చేసిన యాక్షన్ సీక్వెన్స్, నటుడు అజయ్ విశ్వరూపం, సినిమాలోని డైలాగ్స్, శ్రద్ధా దాస్ మేకోవర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

# ప్రపంచ వ్యాప్తంగా' పతంగ్ '



సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రంను ప్రత్యేక్షంగా వీక్షి ంచి, చిత్ర టీమ్‌ను ప్రశంసించిన ఆయన ఖిపతంగ్ఖి చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తన సమర్పణలో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. పతంగుల పోటీతో రాబోతున్న ఈ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ఖి మా చిత్రానికి ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్, అభిరుచి గల నిర్మాత డి.సురేష్‌బాబు సమర్పణలో రిలీజ్ కానుండటం ఆనందంగా ఉంది. ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు. ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. సినిమా చూస్తున్నంత సేపు ఆ పంతగుల పోటీ మీలో ఉత్సుకతను కలిగిస్తుంది.

25-11pg10.qxd:25-11pg10.qxd 1/1/02 6:18 AM Page 1



# సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో భారత్ విక్టరీ

## దక్షిణ కొరియాపై 1-0తో గెలుపు



**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్ 2025 ప్రారంభ మ్యాచ్‌లో భారత్ దక్షిణ కొరియాను ఓడించింది. మలేషియాలోని ఇపోలో దక్షిణ కొరియాపై 1-0 తేడాతో విజయం సాధించి భారత్ అజ్లాన్ షా కప్ ప్రచారాన్ని ప్రారంభించింది. మొదటి క్వార్టర్ చివరి నిమిషంలో మహ్మద్ రహీల్ చేసిన ఒంటరి గోల్ వర్షం కారణంగా భారత్‌కు విజయాన్ని అందించింది. వరుసగా కురిసిన భారీ వర్షం కారణంగా ఆరు గంటలకు పైగా సమయం తర్వాత చివరికి ఈ మ్యాచ్ సాయంత్రం ఆలస్యంగా ప్రారంభమైంది. షెడ్యూల్ అంతరాయం కలిగి ఉన్నప్పటికీ, భారత్ ఆటను త్వరతగతిన పూర్తి చేసింది. 15వ నిమిషంలో దిల్‌ప్రీత్ సింగ్ కుడి వైపున ఒక తెలివైన కదలికను ప్రారంభించి, రహీల్‌కు ఖచ్చితమైన పాస్‌ను అందించడంతో వారికి పురోగతి లభించింది. ఫార్వర్డ్ ఆటగాడు క్లీన్, యాంగిల్ డ్రాగ్ ఫ్లిక్ చేసి భారత్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. దక్షిణ కొరియాకు ఎక్కడా అవకాశం లేకుండా భారత్ ప్రయత్నించింది. భారత్ మిడ్‌ఫీల్డ్, బ్యాక్‌లైన్ రెండింటిలోనూ కాంపాక్ట్‌నెస్‌ను కొనసాగించడంతో కొరియన్లకు స్పష్టమైన స్కోరింగ్ అవకాశాలను పరిమితం చేసింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం రెండవ శ్రేణి జట్టును రంగంలోకి దించిన భారత్, ప్రారంభంలో ఆధిక్యం సాధించిన తర్వాత ఆట వేగాన్ని నిర్వహించడంలో క్రమశిక్షణను ప్రదర్శించింది. ఆరేళ్ల విరామం తర్వాత సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో పాల్గొంటున్న భారత్‌కు ఈ విజయం సానుకూల పునరుజ్జీవనాన్ని కల్పించింది.

# మహిళల కబడ్డీ వరల్డ్ కప్ ఫైనల్స్‌కు భారత్



**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్-2025 సెమీఫైనల్లో ఇరాన్‌పై 33-21 తేడాతో విజయం సాధించింది. ఢాకాలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో తమ అజేయ విజయాన్ని కొనసాగించి మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్లు సమన్వయం, బహుముఖ రైడింగ్ యూనిట్ ద్వారా అద్భుత ప్రదర్శన ఇచ్చారు. ఇరాన్‌తో జరిగిన సెమీఫైనల్లో భారత్ క్రమశిక్షణా ట్యాక్లింగ్ మరియు సమర్థవంతమైన రైడింగ్ ద్వారా ప్రారంభంలోనే ఒత్తిడిని ప్రయోగించింది. ఇరాన్ వేగాన్ని తగ్గించడానికి ప్రయత్నించింది. దీంతో భారత రక్షణ రేఖను ఛేదించడానికి ఇరాన్ ఇబ్బంది పడింది. మ్యాచ్ ముందుకు సాగుతున్న కొద్దీ భారత్ సకాలంలో రైడ్‌లు, కాంపాక్ట్ డిఫెండింగ్‌తో తమ ప్రయోజనాన్ని పెంచుకుంది. ఇది ఇరాన్ స్కోరింగ్ అవకాశాలను పరిమితం చేసింది. ఈ విజయంతో 2012 ప్రారంభ ఎడిషన్‌లో విజయం సాధించిన తర్వాత, రెండవ మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో మరో బలమైన ప్రదర్శనతో ఢాకాలో తమ ఆధిపత్య పోరును ముగించాలని భారత్ పట్టుదలతో ఉంది. కాగా నాకౌట్ దశకు చేరుకునే భారత్ ఇప్పటికే ఆధిపత్యాన్ని నొక్కి చెప్పింది. థాయిలాండ్‌పై 65-20 తేడాతో ఘన విజయం సాధించి ఆ జట్టు టైటిల్ డిఫెన్స్‌ను ప్రారంభించింది. బంగ్లాదేశ్, జర్మనీ (63-22), ఉగాండా (51-16)లను ఓడించి, నాలుగు మ్యాచ్‌లలో 4 విజయాలు, అత్యధిక పాయింట్ల తేడాతో లీగ్ దశను ముగించింది.

# షూటింగ్‌లో ప్రాంజలికి స్వర్ణం



**న్యూఢిల్లీ:** డెఫ్లింపిక్స్ 2025లో భారత్ షూటర్ ప్రాంజలి ప్రశాంత్ ధుమాల్ షూటింగ్ ఈవెంట్‌లో స్వర్ణం సంపాదించింది. దీంతో మూడో పతకాన్ని గెలుచుకున్నట్లయింది. టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో సోమవారం మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో స్వర్ణం గెలుచుకోవడం ద్వారా ప్రశాంత్ తన అత్యుత్తమ ప్రచారానికి మరో టైటిల్‌ను జోడించింది.

అభినవ్ దేశ్వాల్ తో కలిసి మిక్స్‌డ్ పిస్టల్ ఈవెంట్‌లో స్వర్ణం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో రజతం తర్వాత ఈ విజయం ఆమెకు ఈ క్రీడల్లో మూడవ పతకంగా నిలిచింది. ఆమె 600 స్కోరుకు 573 స్కోరుతో కొత్త అర్హత ప్రపంచ రికార్డు మరియు డెఫ్లింపిక్స్ రికార్డును నెలకొల్పిన తర్వాత టాప్ క్వాలిఫైయర్‌గా ఫైనల్‌లోకి ప్రవేశించింది.



## కాశ్మీర్ ఛాలెంజ్ కప్‌లో..

# ఫైనల్ బెర్తుకు జైపూర్ పోలో..

**న్యూఢిల్లీ:** కాశ్మీర్ ఛాలెంజ్ కప్-2025లో థండర్‌బోల్ట్‌పై ఘన విజయంతో జైపూర్ పోలో ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. జైపూర్‌కు చెందిన మహారాజా సవాయి పద్మనాభ్‌సింగ్ అద్భుతమైన ప్రదర్శనఇచ్చాడు. 9గోల్స్ సాధించి జైపూర్ పోలో జట్టును కాశ్మీర్ ఛాలెంజ్ కప్‌లో థండర్ బోల్ట్ జట్టుపై 13-2.5 తేడాతో నిర్ణయాత్మక విజయానికి నడిపించాడు. తొలి చుక్కర్ నుంచే పద్మనాభ్ జైపూర్ జట్టుపై నిరంతరం ఒత్తిడి తెచ్చాడు. అతనికి 3 గోల్స్ చేసిన ప్రణవ్ కపూర్,1 గోల్ చేసిన దక్షిణాఫ్రికా లాన్స్ వాట్సన్‌ను సపోర్ట్ లభించింది. దీంతోజైపూర్ మొత్తం స్కోరును 132.5కి తీసుకువచ్చారు.గట్టిపోటీ ఉన్నప్పటికీ, థండర్‌బోల్ట్ జట్టు ధైర్యంగా పోరాడింది. లెఫ్టినెంట్ కల్నల్ విశాల్ చౌహాన్ ఒక్క గోల్ చేశాడు. వారి 1.5 హ్యాండిక్యాప్‌తో సహా, థండర్‌బోల్ట్ మొత్తం 2.5 గోల్స్‌తో ముగించింది. ఇక ప్రారంభం నుంచే జైపూర్ ఆధిక్యంలో కొనసాగించి, అన్ని చుక్కర్లలో స్థిరమైన ఆధిక్యాన్ని కొనసాగించింది. పద్మనాభ్ యొక్క అద్భుతమైన తొమ్మిది గోల్స్ ప్రదర్శన మ్యాచ్‌ను విజయ తీరాలకు నడిపించింది. అంతకు ముందు హోరాహోరీ పోలో మ్యాచ్‌లో జైపూర్ పోలో 8-7 తేడాతో కనోటా పోలోపై గెలుపొంది కాశ్మీర్ ఛాలెంజ్ కప్ ప్రచారాన్ని ప్రారంభించింది. లాన్స్ వాట్సన్ 4 గోల్స్, పద్మనాభ్ 4 గోల్స్ సాధించి జైపూర్ ఆధిక్యాన్ని కొనసాగించడంలో సహాయపడ్డారు. కనోటా పోలో జట్టు కెప్టెన్ హుర్ అలీ 4 గోల్స్ చేశాడు. డినో ధంకర్ 2 గోల్స్ చేయగా, క్రిస్ ప్రతాప్ సింగ్ కనోటా 1 గోల్ చేసి ఆటను చివరి విజిల్ వరకు పోటీగా ఉంచాడు. మొదటి చుక్కర్ తర్వాత జైపూర్ 3-1తో ఆధిక్యంలో ఉండి, రెండవ ఆట ముగిసే సమయానికి 6-5తో ఆధిక్యాన్ని కొనసాగించింది. చివరి చుక్కర్ తీవ్రమైన పోటీ ఏర్పడినా జైపూర్ 8-7తో మ్యాచ్‌ను గెలుచుకుంది.

# డేవిస్ కప్ వరల్డ్ ఛాంపియన్ ఇటలీ

**న్యూఢిల్లీ:** డేవిస్ కప్-2025, ప్రపంచ ఛాంపియన్‌గా ఇటలీ నిలిచింది. బోలోగ్నాలో జరిగిన బెస్ట్ ఆఫ్‌త్రీ టైలో స్పెయిన్‌పై 2-0 తేడాతో విజయం సాధించింది. ప్రారంభ మ్యాచ్‌లో పాబ్లో కారెనో బస్టాను 6-3, 6-4 తేడాతో ఓడించాడు. ఆ తర్వాత కోబోల్లి 1-6, 7-6(5), 7-5 తేడాతో జౌమ్ మునార్‌ను ఓడించి ఫిలిప్పో వోలాంద్రి జట్టుకు విజయాన్ని నమోదు చేశాడు. ఆరుసార్లు విజేతగా నిలిచిన స్పెయిన్‌పై విజయం ఇటలీకి నాల్గవ డేవిస్ కప్ టైటిల్‌ను అందించింది. 1976, 2023, 2024లో విజయాలు సాధించింది. తదుపరి 1971 ఈవెంట్ తర్వాత ఛాలెంజ్ రౌండ్ రద్దు చేయబడటంతో ఇటలీ వరుసగా మూడు డేవిస్ కప్ టైటిళ్లను గెలుచుకున్న మొదటి ప్రపంచ దేశంగా కూడా నిలిచింది. ఈ రెండు జట్లలోనూ కీలక ఆటగాళ్లు లేకపోవడం విశేషం. స్పెయిన్ జట్టు కార్లోస్ అల్కరాజ్‌ను కోల్పోగా, ఇటలీ జట్టు జానిక్ సిన్నర్ మరియు లోరెంజో ముసెట్టి లేకుండా ఆడింది. కానీ బెరెట్టిని, కోబోల్లి ఆ సందర్భానికి అద్భుతంగా ఆడారు.



ఓపెనర్‌ను ప్రారంభించడానికి వరుస టైట్ సర్వీస్ గేమ్‌ల తర్వాత, బెరెట్టిని కారెనో బస్టాను 5-3 ఆధిక్యంలోకి తీసుకెళ్లి, సెట్‌ను కేవలం 30 నిమిషాల్లోనే సులభంగా ముగించాడు. ఇక రెండవ సెట్ 4-4తో సమమైంది. అయితే నిర్ణయాత్మక సమయంలో మళ్ళీ గోల్ చేసి, మ్యాచ్‌ను 5-4 ఆధిక్యాన్ని సంపాదించాడు.

# టీమిండియా చెత్త ప్రదర్శన

## 314 రన్స్ ఆధిక్యంలో సౌతాఫ్రికా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెంటో టెస్టులో టీమిండియా చెత్త ప్రదర్శనతో ఫ్లాప్ అవుతోంది. గువాహటి వేదికగా తొలుత టీమిండియా బౌలర్లు తేలిపోగా, బ్యాటర్లు కూడా తామేమీ కాదన్నట్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో సౌతాఫ్రికా పట్టు బిగించింది. మూడో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 26 పరుగులు సాధించింది. ర్యాన్ రికెల్టన్ (13), ఐడెన్ మార్‌క్రమ్ (12)లు క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకముందు 9/0 ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన భారత్ మరో 192 పరుగులు జోడించి 10 వికెట్లు కోల్పోయింది. టీమ్‌ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకు ఆలౌట్ కావడంతో సౌతాఫ్రికా 288 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (59; 97 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీ చేయగా, వాషింగ్టన్ సుందర్ (48; 92 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. కేఎల్ రాహుల్ (22), కుల్దీప్ యాదవ్ (19) పర్వాలేదనిపించగా, ధ్రువ్ జురెల్ (0), సాయి సుదర్శన్ (15), రిషబ్ పంత్ (7), రవీంద్ర జడేజా (6), నితీశ్ కుమార్ రెడ్డి(10)లు విఫలం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ 6 వికెట్లు, సైమన్ హార్మర్ 3 వికెట్లు, కేశమ్ మహరాజ్ ఓ వికెట్ సాధించాడు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా ఫాలో ఆన్ ఆడాల్సిన దుస్థితిలో ఉంది. అయితే సఫారీ జట్టు కెప్టెన్ తెంబా బవుమా మాత్రం తాము బ్యాటింగ్ చేయాలనే నిర్ణయం తీసుకోవడంతో టీమిండియా ఊపిరి పీల్చుకుంది.





# బ్రిటన్‌కు గుడ్‌బై చెబుతున్న ఆర్సిలర్ మిట్టల్

వాణిజ్యం



**లండన్, నవంబరు 24:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్ బ్రిటన్‌కు వీడ్కోలు పలకనున్నారన్న వార్తలు గుప్పుమన్నాయి. కీర్ స్టార్మర్ ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త పన్ను విధానం కారణంగా ఆయన ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామం యూకేలోని సంపన్నులలో చర్చనీయాంశంగా మారింది. యూకేలో 226 ఏళ్లుగా అమల్లో ఉన్న 'నాన్‌డోమ్' (నాన్‌డొమిసైల్) పన్ను విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం ప్రకారం, యూకే నివాసితులు తమ విదేశీ ఆదాయంపై బ్రిటన్‌లో పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ వెసులుబాటును తొలగించడంతో మిట్టల్ వంటి ఎందరో సంపన్నులు యూకేను వీడి, పన్నుల స్వర్గధామాలైన ఇతర దేశాల వైపు చూస్తున్నారు. ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సంస్థ అయిన ఆర్సెలార్ మిట్టల్‌లో మిట్టల్ కుటుంబానికి 40 శాతం వాటా ఉంది. సండే టైమ్స్ రిచ్ లిస్ట్ 2025 ప్రకారం, మిట్టల్ సంపద 15.4 బిలియన్ పౌండ్లతో యూకేలో ఎనిమిదో అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. ఆయన కుమారుడు, కంపెనీ సిఇఒ ఆదిత్య మిట్టల్ భవిష్యత్ పెట్టుబడుల కోసం దుబాయ్ వైపు దృష్టి సారించినట్లు సమాచారం.ఆయన దుబాయ్‌కి మకాం మార్చే అవకాశం ఉందని తెలిసింది. ఇకపై పెట్టుబడులన్నీ దుబాయ్‌లోనేపెట్టే యోచనలో మిట్టల్ ఉన్నట్లు బ్రిటన్ పత్రికలు ఘోషించాయి. బ్రిటన్‌లో ఉన్నప్పటికీ వారి శాశ్వత నివాసం ఇతర దేశాల్లోఉంటే విదేశీఆదాయంపై బ్రిటన్‌లో వారు పన్నులు కట్టనక్కర్లేదు. అయితే ఇప్పుడు ఈవిధానాన్ని తొలగించాలని స్టార్మర్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో పన్నుల భారం నుంచి తప్పించుకునేందుకు సంపన్నులు దేశం వీడుతున్నారు. కాగా, రాజస్థాన్‌లో జన్మించిన మిట్టల్ బ్రిటన్‌లో 8వ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన ఆస్తుల విలువ 15.4 బిలియన్ పౌండ్లుగాఉంది. ఆర్సెలార్ మిట్టల్‌సంస్థలో లక్ష్మీమిట్టల్ కుటుంబానికి 40 శాతం వాటాఉంది. సంపన్నులు ఇలా దేశాన్నివీడటం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు!

**ముంబయి, నవంబరు 24:** అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల ధోరణులు కనిపించినప్పటికీ, దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులతో సాగిన ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 331.21 పాయింట్లు నష్టపోయి 84,900.71 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ కూడా 108.65 పాయింట్లు క్షీణించి కీలకమైన 26,000 మార్కు దిగువన 25,959.5 వద్ద ముగిసింది. నిఫ్టీ 26,000 దిగువన ముగియడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీనపరిచిందని, దీనివల్ల సూచీలు 25,800-25,750 స్థాయిల వరకు పడిపోయే అవకాశం ఉందని ట్రేడర్లు అంచనా వేసారు. మార్కెట్ తిరిగి పుంజుకోవాలంటే నిఫ్టీ తప్పనిసరిగా 26,150 స్థాయిని దాటాలని వారు అభిప్రాయపడ్డారు. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్ లాభపడగా బిఇఎల్, టాటా స్టీల్, ఎంఅండ్ఎం, టాటా మోటార్స్ వంటివి ప్రధాన నష్టాల్లో ఉన్నాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ సూచీ 2.05 శాతం పతనంతో రియల్ ఎస్టేట్ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. మెటల్, కెమికల్ స్టాక్స్ కూడా నష్టపోయాయి. అయితే, మార్కెట్ ట్రెండ్‌కు విరుద్ధంగా నిఫ్టీ ఐటీ సూచీ 0.41 శాతం లాభపడింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా నష్టాల్లోనే ముగిశాయి. మరోవైపు, రూపాయి విలువలో కొంత రికవరీ కనిపించింది. వారాంతంలో చరిత్రాత్మక కనిష్ఠ స్థాయి 89.65కు పడిపోయిన రూపాయి, ఈరోజు 35 పైసలు బలపడి 89.20 వద్ద ట్రేడింగ్ ముగించింది. రానున్న రోజుల్లో రూపాయి 88.75-89.50 శ్రేణిలో కదలాడవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇక ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,23,341గా కొనసాగాయి. డాలర్‌సూచీ పరంగాచూస్తే రూపాయి 89.20వద్ద ముగిసింది. బ్రెంట్‌ముడిచమురు 37 సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 62.19 డాలర్లుగా నడిచింది. ఇక స్టాక్స్‌పరంగాచూస్తేకర్ణాటక బ్యాంకు 5.21శాతం పెరిగితే ఆర్కెఇసి ప్రాజెక్టులు 19.46శాతం పెరిగాయి. దిలీప్ బిల్డ్‌కాన్ 2.97శాతం పెరిగింది. ఎన్‌బిసిసి షేర్లు కూడా 3.33శాతంపెరిగాయి. ఇక లెమన్ ట్రీ హోటల్స్ 3.03శాతం క్షీణించాయి. హెచ్‌జి ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ 2.10 శాతం పెరిగితే లూపిన్ 1.60శాతం క్షీణించింది. నాట్కోఫార్మా కూడా 2.59శాతం షేర్లుపతనం అయ్యాయి. బిఆర్ గోయల్ ఇన్‌ఫ్రా షేర్లు 2.57శాతం దిగువన ట్రేడ్ అయినట్లు సాక్ మార్కెట్ డేటా స్పష్టంచేస్తోంది.







## రష్యానుంచి భారత్‌కు భారీ తగ్గింపు ఆఫర్!

**న్యూఢిల్లీ,నవంబరు 24:** రష్యా చమురు వ్యాపారంలో అమెరికా ఆంక్షలు కొత్త మార్పులు తెస్తున్నాయి. రష్యా దిగ్గజకంపెనీలు రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై ఆంక్షలు అమలవుతుండటంతో క్రూడాయిల్‌ధరలు రికార్డుస్థాయికి తగ్గాయి. దీనితో భారత్‌కు చమురుసరఫరాచేసే విధానాలు మారాయి. మన రిఫైనరీలకు భారీ లాభాలను తెస్తుందని నిపుణుల అంచనా. రష్యానుంచి భారత్‌కువచ్చే ముడిచమురుధరలు గతరెండేళ్లలో ఎన్నడూలేనంత తక్కువకకు చేరాయి. రాస్‌నెఫ్ట్, లుకోయిల్‌లపై అమెరికా ఆంక్షలు విధించాక లాభదాయకంగా ఉన్న అక్కడి చమురువ్యాపారం తారుమారైంది. రష్యాప్రధాన చమురు అయిన ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు ధరకంటే బ్యారెల్‌కు ఏడు డాలర్లవరకూ తగ్గింపుతో భారత్ రిఫైనరీలకు అందించేందుకు సన్నద్ధంఅయ్యారు. ఆంక్షలు లేపుడు ఈ తగ్గింపు మూడు డాలర్లుగా ఉండేది. ఈకొత్త ఆఫర్ డిసెంబరులో లోడ్‌చేసి జనవరిలో భారత్‌చేరే చమురుకు వర్తిస్తుంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంప్రారంభించాక తక్కువధరల కారణంగా రష్యా చమురును భారత్ భారీగా కొనుగోలుచేసింది.

# ఐదేళ్లలో జిడిపిలో 20శాతానికి ఉత్పత్తిరంగ వాటా!




**న్యూఢిల్లీ, నవంబరు 24:** భారత్ ఉత్పత్తిరంగా స్థూల దేశీయ ఉత్పత్తి అంటే జిడిపిలో 13శాతంనుంచి 20శాతానికి పెరుగుతుందని ఈక్విరస్ క్యాపిటల్ అంచనావేసింది. 2030 నాటికే జిడిపిలో 20శాతం వాటాతో ఉంటుందని వెల్లడించింది. అంటే జిడిపిలో ఐదోవంతు వాటాకు పెరుగుతుంది. డిమాండ్ పెరుగుతుండటం, పాలసీ సంస్కరణలు తీసుకురావడం, గ్లోబల్ వాల్యూచైన్స్‌కు భారత్ ఏకీకరణ కావడం దీర్ఘకాలిక ప్రయోజనాలతో చైనాకు చెక్‌పెట్టుకోవడం వంటివాటితో ఉత్పత్తిరంగం మెరుగవుతోంది. ఇకసుంకాలు బెడదలనేది మినహాయిస్తే భారతీయ కార్పొరేట్లు వచ్చే ఐదేళ్లలో భారీ వృద్ధిని నమోదుచేయగలరని ఈక్విరస్ క్యాపిటల్ ఎండి మునీష్ అగర్వాల్ అన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, గతిశక్తి, ఇన్‌ఫ్రా విస్తరణపథకాలు వంటివి ఉత్పత్తిరంగానికి కీలక వృద్ధి పునాదులని విశ్లేషించారు. దీనికితోడు సుస్థిర మూలధనవ్యయం, రానున్న రోజుల్లో నిర్మాణాత్మక పథకాలతో లాభాలు రావడం వంటివికూడా జిడిపిలో ఉత్పత్తిరంగ వాటా పెరుగుదలకు దోహదంచేస్తోంది. బిఎస్‌ఇ ఇండస్ట్రియల్ సూచీ గత 2022 జులైలో సెన్సెక్స్, ఇతర విభాగ సూచీలను కూడా అధిగమించిన అంశాన్ని గుర్తుచేసారు. ఇక 32 పారిశ్రామిక ఐపిఒలు వచ్చి 663.2 బిలియన్ డాలర్లు సమీకరించాయి. ఇక విలీనాలు, సమీకరణలు, ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడులు ఐదేళ్ల గరిష్టానికి చేరుకని 1432.8 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఈక్విరస్ క్యాపిటల్ అంచనావేసింది. యాంత్రీకరణ, రోబోటిక్స్, కృత్రిమ మేధ వంటివి మరింత టెక్నాలజీ ఆధునాతన వ్యవస్థలని, మెషిన్ లెర్నింగ్ అనేది పారిశ్రామికవిభాగాలకు ఇపుడు కీలకం అవుతుందని ఆయన వెల్లడించారు. ఇపుడు చిన్న యూనిట్లు కూడా రోబోటిక్స్ అమలుకు సిద్ధం కావడం ఉత్పత్తిరంగ వృద్ధిని సూచిస్తున్నట్లు ఈక్విరస్ వెల్లడించింది.

# డాలర్ వర్సెస్ రుపీ 89.20



**ముంబయి, నవంబరు 24:** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ ఈరోజు లాభాలతో ప్రారంభమైంది. ఈ ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి 26 పైసలు బలపడి 89.14 వద్ద మొదలైంది. శుక్రవారం నాటి ముగింపు ధర 89.41తో పోలిస్తే మెరుగుపడింది. చివరకు 89.20వద్ద కరెన్సీ ట్రేడింగ్ ముగిసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) జోక్యం చేసుకోవడంవల్లే రూపాయివిలువలో ఈ సానుకూల మార్పు కనిపించిందని కరెన్సీ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నెల 21న రూపాయి విలువ 89.49 వద్ద చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే. భారత ఈక్విటీల నుంచి విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్లడం, అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న అనిశ్చితి, ఆ సమయంలో ఆర్‌బిఐ నుంచి స్పష్టమైన జోక్యం లేకపోవడం వంటి కారణాలతో రూపాయి భారీగా పతనమైంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై పురోగతి లేకపోవడంతో అమ్మ కాల ఒత్తిడి పెరిగి, రూపాయి విలువ 89.60 వద్ద సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠానికి పడిపోయింది. ఇటీవల కాలంలో రూపాయి విలువలో తీవ్ర ఒడుదొడుకులను నివారించేందుకు ఆర్‌బీఐ డాలర్ విక్రయాలు చేపట్టడంతో కొంతమేర కట్టడి అయింది. సమీప భవిష్యత్తులో రూపాయి 89.21శ్రేణిలో కదలాడొచ్చని అంచనా.



# 'సందేసర'సోదరులకు సుప్రీం ఊరట!

**న్యూఢిల్లీ, నవంబరు 24:** బ్యాంకులను మోసం చేసి విదేశాలకు పరారైన ఆర్థిక నేరగాళ్లు నితిన్, చేతన్ సందేసర సోదరులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుమారు 1.6 బిలియన్ డాలర్ల బ్యాంకు మోసంకేసులో వారు మూడోవంతు మొత్తాన్ని, అంటే 570 మిలియన్ డాలర్లు చెల్లిస్తే వారిపైఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను నిలిపివేస్తామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసుల్లో ఇది ఒక కీలక మైలు రాయిగా నిలిచిపోనుంది. సందేసర సోదరులతరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. తమ క్లయింట్లు 570మిలియన్ డాలర్లుచెల్లించి, కేసులను ముగించుకోవ డానికి సిద్ధంగా ఉన్నారని కోర్టుకు తెలిపారు. ఈ ప్రతిపాదనకు అంగీకరించిన న్యాయస్థానం, ఆ మొత్తాన్ని చెల్లించేందుకు డిసెంబర్ 17ను తుది గడువుగా నిర్ణయించింది.ఫార్మా, ఎనర్జీ రంగాల్లో వ్యాపారాలు చేసిన సందేసర సోదరులు, బ్యాంకులకు భారీ మొత్తంలో రుణాలు ఎగ్గొట్టి 2017లో అల్బేనియా పాస్‌పోర్ట్‌తో దేశం విడిచి పారిపోయారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ వంటి 14 మంది పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్ల జాబితాలో కేంద్ర ప్రభుత్వం వీరి పేర్లను కూడా చేర్చింది. ఈ తాజా తీర్పుతో, కొంత మొత్తం చెల్లించి కేసుల నుంచి బయటపడేందుకు ఇతర ఆర్థిక నేరగాళ్లు కూడా ప్రయత్నించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, దీనివల్ల బ్యాంకులు భారీ మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందన్న ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



## హాకీ మెన్స్ జూనియర్ వరల్డ్ కప్ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:**

తమిళనాడులోని చెన్నై, మదురైలలో ఈనెల 28 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు జరగనున్న హాకీ మెన్స్ జూనియర్ వరల్డ్ కప్ ట్రోఫీని అంకోసా భవనంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, పి.విష్ణుకుమార్ రాజులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1925 నవంబర్ 7న స్థాపించిన ఇండియన్ హాకీ ఫెడరేషన్ వందేళ్లు పూర్తయిన 8వ పేజీలో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త


## లింగ ఆధారిత వివక్షపై నివారణ చర్యలను బలోపేతం చేయాలి


10లో

**నేటి నుంచి డిసెంబర్ 23 వరకు జరగనున్న జెండర్ క్యాంపెయిన్ పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్**

## ఉక్కు భూములకు



**అర్ధరాత్రి అక్రమంగా 18రేకులు షెడ్డుల నిర్మాణం -పట్టించుకోని ఉక్కు రెవెన్యూ అధికారులు -కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్**

**గాజువాక,నవంబర్ 24,ప్రభాతవార్త :**

భూ కబ్జా దారులు రెచ్చిపోతున్నారు. ఖాళీ స్థలం కనబడితే చాలు పాగ వేసేస్తున్నారు. ఉక్కు కోట్ల విలువైన ఉక్కు భూములకు ఎసరు పెడుతున్నారు. రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలకు పాల్పడు తున్నారు. ఉక్కు రెవెన్యూ అధికారులు పట్టించుకోక పోవడంతో పాటు,కబ్జా కారులతో కుమ్మక్కు అవడంతో కోట్ల విలువైన భూములు కబ్జా కొరల్లో చిక్కు కుంటున్నాయి. వివరాలోకి వెళితే.... పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 65వ వార్డ్ సర్వే నెం 52/2,53/1 లలోని గవర్నమెంట్ న్యూ ఐ టి ఐ సమీపంలో సుమారు 10కోట్లు పైన విలువ చేసే విశాఖ ఉక్కుకు సంభందించిన భూమిని కబ్జా కోరులు అక్రమణలకు తెగబడ్డారు. సుమారు 18 రేకులు షెడ్డు లను ఆదివారం అర్ధరాత్రి అక్రమంగా నిర్మాణం చేపట్టారు. 22నవంబర్ 2005 జి ఓ ఆధారంగా మేజర్ సన్స్ పేరిట ఈ అక్రమణలకు కొంతమంది తెగబడినట్లు ప్రచారం జరుగుతుంది. రెవిన్యూ అధికారులు కబ్జా కారులకు కొమ్ము కాస్తున్నారని,ఈ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతుంది. ప్రజల ఫిర్యాదులు సైతం ఉక్కు రెవెన్యూ అధికారులు భుట్ట దాఖలు చేస్తున్నారని వాదన బలంగా వినబడు తుంది. రెవెన్యూ అధికారులు కబ్జాకోరులకు కొమ్ము కాస్తున్నారని వారిచ్చిన కాసులకు కక్కుర్తి పడు తున్నారని స్థానికులు 8వ పేజీలో

## కౌన్సిల్ టేబుల్ అజెండాలోని 42వ అంశం నియమ నిబంధనలకు విరుద్ధం

**జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్**

**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

ఈ నెల 21న జరిగిన జీవీఎంసీ కౌన్సిల్‌లో టేబుల్ అజెండా 42 అంశమును అత్యవసరంగా భావించడం పూర్తిగా కౌన్సిల్ కార్యనిర్వహణ, నియమ నిబంధనలకు విరుద్ధమని తనతో సహా ఇతర సభ్యులు కూడా వ్యతిరేకిస్తున్నామని పేర్కొం టూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్ కు డిప్యూటీ మేయర్ కే.సతీష్ వినతిపత్రం సమర్పించారు. ఈ అంశం అవసరమని ఎగ్జిక్యూటివ్ అథారిటి వారు భావిస్తే, పూర్తి చర్చ కొరకు 8వ పేజీలో



## సీఎం చంద్రబాబు ఆశీస్సులు తీసుకున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్





**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో, విజయ్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి వారి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చింతకాయల విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సేవే లక్ష్యంగా విజయ్ మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా దీవించారు.

**వైఎస్సార్సీపీ ప్రచార విభాగం విశాఖ జిల్లా అధ్యక్షులు జీలకర్ర నాగేంద్ర ఆధ్వర్యంలో**

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:**

వైఎస్సార్సీపీ ప్రచార విభాగం విశాఖ జిల్లా అధ్యక్షులు జీలకర్ర నాగేంద్ర ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం 72వ వార్డు పాత గాజువాక చైతన్య నగర్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, గాజువాక నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్, గాజువాక నియోజకవర్గం సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పల్లా చిన్నతల్లి, మంత్రి శంకర్ నారాయణ, బొడ్డా గోవింద్, గొందేసి శ్రీనివాస రెడ్డి, గొందేసి వెంకటరమణ రెడ్డి, 8వ పేజీలో

## మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**గాజువాకలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం -రూ.30 కోట్ల 38 లక్షల నిధులతో శంకుస్థాపన : విశాఖ ఎంపి శ్రీ భరత్**




10లో

## ప్రజాదర్బార్‌కి వచ్చే వినతుల పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**


10లో

## నర్సీపట్నంలో అంబరాన్నంటిన చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు


10లో

## 27 నుంచి గీతంలో బిజినెస్ ఇన్నోవేషన్స్ సదస్సు



**విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త**

సుస్థిర సమాజ అభివృద్ధికి సరికొత్త వాణిజ్య నమూనాలు అనే అంశంపై నవంబర్ 27, 28 తేదీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 8వ పేజీలో

## సోషల్ మీడియాలో మారుమ్రోగిన చింతకాయల విజయ్ పుట్టినరోజు


10లో

**ఇండియాలోనే నెంబర్ 1 ట్రెండింగ్‌గా నిలిచిన 'హ్యాపీ బర్త్ డే విజయ్ అన్న' హ్యాష్ ట్యాగ్**

**హిందీ సేవా సదన్ ఆధ్వర్యంలో హిందీ టాలెంట్ టెస్ట్ నిర్వహణ** 10లో

## నర్సీపట్నంలో అంబరాన్నంటిన..

**30 అడుగుల భారీ కటౌట్‌కు క్రేన్‌తో గజమాల.. మిన్నంటిన సంబరాలు -ఎన్టీఆర్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ -ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు విజయ్: టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ**

నర్సీపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలను సోమవారం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 30 అడుగుల చింతకాయల విజయ్ భారీ కటౌట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కటౌట్‌కు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం భారీ కేకును కట్ చేసి, తీన్మార్ డప్పుల మోతతో, బాణసంచా పేలుస్తూ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ, చింతకాయల విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నైజం ఉన్న నాయకుడని, "చెప్పాడంటే చేస్తాడు అంతే" అని కొనియాడారు.



రానున్న రోజుల్లో ఆయన మరిన్ని గొప్ప పదవులు చేపట్టాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి రిజర్వాయర్ చైర్మన్ రాజేశ్వరరావు, టీడీపీ వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 27 నుంచి గీతంలో బిజినెస్ ఇన్నోవేషన్స్ సదస్సు

9వ పేజీ తరువాయి ..

సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 150 మందికి పైగా పరిశోధకులు, పారిశ్రామిక వేత్తలు, ప్రజావిధాన నిపుణులు, వాణిజ్య నిపుణులు ఈ సదస్సుకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఆర్థిక రంగంలో వస్తున్న మార్పుల వాటి ప్రభావంతో రూపు దిద్దుకుంటున్న వాణిజ్య నమూనాలపై ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ సదస్సులో వాణిజ్యరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం, డిజిటల్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై సహితం సదస్సులో చర్చిస్తామని తెలిపారు. అమెరికా, చైనా, యుకే, కెనడా తదితర దేశాల నుంచి విద్యా రంగ నిపుణులు సహితం సదస్సులో పాల్గొంటున్నారని వెల్లడించారు.

## ప్రజాదర్బార్‌కి వచ్చే వినతుల ..

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

వీఎంఆర్‌డీఏ ప్రజా దర్బార్‌కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి, వాటిని పరిష్కరించటానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం వి.ఎం.ఆర్.డి ఏ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, ఇరువురు పాల్గొని ప్రజా దర్బార్‌కి వచ్చిన పిటిషనర్ల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులను పరిష్కరించుటకు నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలకు వాటిని క్రమబద్ధీకరించుకొనే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఐఆర్ఎస్ ×2020 పథకానికి కొనసాగింపు కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కి విభాగాల వారీగా ప్రణాళిక ఎ 9, పరిపాలనా-2, ఎస్టేట్-2, సాంకేతిక-1 మొత్తంగా 14 వినతులు వచ్చాయి. జాయింట్ కమిషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారి శిల్పా, కార్యదర్శి మురళీకృష్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ఆశీస్సులు తీసుకున్న..

గాజువాక, నవంబర్ 24,ప్రభాతవార్త

మహిళల అభ్యున్నతి, భద్రత, రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విశాఖపట్నం గాజువాకలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి అనుమతులను మంజూరు చేశాయని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పలువురు కార్పొరేటర్లతో కలిసి గాజువాక 87వ వార్డు వడ్లపూడి ఫైర్ స్టేషన్ ప్రాంతంలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎం పి శ్రీ భరత్ మాట్లాడుతూ విశాఖ నగరంలో మూడు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి 172 కోట్లు రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేశాయని, ముందుగా గాజువాక వడ్లపూడి ఫైర్ స్టేషన్ ప్రాంతంలో 30 కోట్లు 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నాలుగు అంతస్తులలో 63 రూమ్‌లతో "స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ 2024-25" పథకం కింద గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం చేపట్టేందుకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఉద్యోగాలు చేస్తున్న మహిళలు ఎంతో దూరం నుండి వారి ఉద్యోగాలకు వెళ్తున్నారని, మహిళల అభ్యున్నతి, రక్షణ, భద్రత దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ నిర్మాణం చేపట్టి మహిళలకు చేరువ చేయాలనే దృఢ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ నిధులను వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణాలకు తీసుకురావడం జరిగిందన్నారు. విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించాలని కమిషనర్ కు మేయర్ తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగం చేస్తున్న మహిళలకు వర్కింగ్ ఉమెన్ హాస్టల్ గాజువాకలో నేడు శంకుస్థాపన చేయడం మహిళా ఉద్యోగులకు చాలా సౌకర్యంగా, భద్రత దిశగా ఉంటుందన్నారు. గాజువాక ప్రాంతంలో ఆట స్థలాలను మరిన్ని అభివృద్ధిపరచి బాక్స్ క్రికెట్ ప్రాక్టీస్ కొరకు ఏర్పాటు చేయాలని పార్లమెంట్ సభ్యులను ,జీవీఎంసీ కమిషనర్ ను పల్లా కోరారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా ఈ నిర్మాణాలు చేపడుతున్నామని, అన్ని మౌలిక సదుపాయాలతో ఈ హాస్టల్ నిర్మాణం సౌకర్యవంతంగా 18 నెలలలో పూర్తి చేసి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్, వార్డు కార్పొరేటర్లు బొండా జగన్, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, లేళ్ల కోటేశ్వరరావు ,కాకి గోవింద రెడ్డి, మొల్లి ముత్యాల నాయుడు, బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో మారుమ్రోగిన ..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువనేత చింతకాయల విజయ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షల వెల్లువ కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు మరియు యువత ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఆయనకు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు చూపిన ఈ అభిమానంతో ట్విట్టర్‌లో హ్యాపీ బర్త్ డే విజయ్ అన్న అనే హ్యాష్ ట్యాగ్ ఏకంగా భారతదేశంలోనే మొదటి స్థానంలో (నెంబర్ 1 ట్రెండింగ్ ఇన్ ఇండియా) ట్రెండ్ అయ్యింది. ఒక పక్క పుట్టినరోజు వేడుకలు, మరోపక్క సోషల్ మీడియాలో ఈ అరుదైన రికార్డుతో అభిమానుల ఆనందం రెట్టింపైంది. యువనేత చింతకాయల విజయ్‌కి యువతలో ఉన్న క్రేజ్ కు ఈ ట్రెండింగ్ నిదర్శనంగా నిలిచింది.

## హాకీ మెన్స్ జూనియర్ వరల్డ్ కప్ ట్రోఫీ ఆవిష్కరణ

9వ పేజీ తరువాయి ..

సందర్భంగా హాకీ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. జింబాబ్వే, శ్రీలంక తదితర అనేక చిన్న దేశాలకు క్రీడలతోనే ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యం చెందాయని అన్నారు. 1928 నుంచి 1980 మధ్య హాకీలో భారత్ 8 ఒలింపిక్స్ బంగారు పతకాలు సాధించిందని, మళ్ళీ హాకీ పూర్వ వైభవం తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నిర్వాహకులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఉక్కు భూములకు..

9వ పేజీ తరువాయి ..

ఆరోపిస్తున్నారు. పేద వాడు గుడిసె వేసుకుంటే గెడ్డల వాలిపోయే ఉక్కు రెవెన్యూ అధికారులు ఇంత విలువైన భూములు అన్యాక్రాంతం అవుతున్న ఇటుగా చూడక పోవడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఇది ఇలావుంటే కబ్జాలపై ఉక్కు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని కానీ వచ్చి చూసి వెళ్లి పోయారని తగిన చర్యలు తీసుకోలేదని వార్డ్ టీడీపీ అధ్యక్షులు రట్టి వాసు ఆరోపిస్తున్నారు. కాలు చెల్లిన జి ఓ ఆధారంగా ఆక్రమణదారులకు కబ్జా కోరులు కబ్జాకు పాల్పడుతున్నారని అది చెల్లని జీఓ అని ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారులు ఆక్రమణ దారులకు కొమ్ము కాస్తున్నారని వారిచ్చే పైసలకు రెవెన్యూ అధికారులు దాసోహం అవుతున్నారని,కోట్ల విలువైన భూములను కబ్జా కారులకు దారదత్తం చేస్తున్నారని మండి పడ్డారు. దీనిపై తక్షణమే జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఉక్కు యాజమాన్యం దృష్టి సారించి భూమి కబ్జా కు సంబంధించిన కోట్ల విలువైన భూములు కాపాడాలని లేని యెడల కోర్ట్ ద్వారా తేల్చుకుంటామని వార్డ్ టీడీపీ అధ్యక్షులు రట్టి వాసు ఉక్కు రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.

## హిందీ సేవా సదన్ ఆధ్వర్యంలో హిందీ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:

అనంతపురం హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సీబీఎస్సీ మరియు రాష్ట్ర ప్రభుత్వ హిందీ సిలబస్‌పై 6 నుండి 12 తరగతి చదువుతున్న విద్యార్థులు హిందీ ప్రతిభా పరీక్షకు హాజరయ్యే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హిందీ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని హిందీ మంచ్ సంస్థ ఉత్తరాంధ్ర కమిటీ ప్రతినిధులు బమ్మిడి రాజారావు, కోనే శ్రీధర్ లు కోరారు. స్వల్ప ప్రవేశ రుసుంతో 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ఆయా తరగతుల హిందీ పాఠ్య పుస్తకంపై 100 బహుళ ఐచ్చిక ప్రశ్నలకు 100 మార్కుల రూపంలో ఉంటుందన్నారు. పాఠశాల స్థాయి పరీక్ష డిసెంబర్ 8న, జిల్లాస్థాయి పరీక్ష జనవరి 4న ఉంటుందన్నారు. సంస్థ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలల సొసైటీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలకు సర్కులర్ పంపారని వారు తెలిపారు. ఇటువంటి ప్రతిభా ప్రోత్సాహక, పోటీ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించాలని రాష్ట్ర కార్యదర్శి పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను కోరడంపై ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. వీటిలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్, తరగతి/పాఠశాల స్థాయి టాపర్స్‌కు మెడల్స్, జిల్లా స్థాయి టాపర్స్‌కు మెడల్స్, రాష్ట్రస్థాయి టాపర్స్‌కు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రధానం చేస్తామన్నారు. హిందీ ఉపాధ్యాయులు, హిందీ భాషాభి మానులు విద్యార్థులను ఈ పరీక్షలకు ప్రోత్సహించాలని వారు కోరారు.

## వైఎస్సార్సీపీ ప్రచార విభాగం విశాఖ జిల్లా అధ్యక్షులు..

9వ పేజీ తరువాయి ..

కర్రి ప్రసాద్, పరిధల శ్రీనివాస, అమ్మిరాజు, దాడి సంతోష్, ఫణి దీప్తి, చక్రి, ఇప్పిలి గణేష్, ముగిడి క్రిష్ణ, వాడపల్లి వెంకట్, కిలారి హర్ష, పైలా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ టేబుల్ అజెండాలోని 42వ అంశం నియమ నిబంధనలకు విరుద్ధం

9వ పేజీ తరువాయి ..

అవకాశం ఇస్తూ వచ్చే సాధారణ సమావేశం లో కానీ, ప్రత్యేక సమావేశంలో కానీ ప్రవేశ పెట్టి పూర్తి స్థాయి చర్చ చేపట్టేందుకు తగు నిర్ణయం తీసుకోవలసిందిగా ఆయన కోరారు.

## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస మహోత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మార్గశిర మాస మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతీ గురువారం ఈ నెల 27,డిసెంబర్ 4, 11, 18వ తేదీలలో అమ్మవారు దర్శనమునకు వేలాదిమంది భక్తులు తరలి వస్తారని ఈ మేరకు తలెత్తుపోయే ట్రాఫిక్ సమస్యన నివారించడానికి గాను భక్తులు పోలీసులు సూచించిన ట్రాఫిక్ కాన్సులను పాటించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.

### ట్రాఫిక్ ఆంక్షలు ఇవే...

- పూర్ణమార్కెట్ నుండి వచ్చే వివిఐపి/విఐపి ల వాహనములు సున్నపు వీధి, టౌన్ కొత్తరోడ్ జంక్షన్ చేరుకొని ఎడమవైపునకు తిరిగి చెంగాలరావు పేట, పంజా జంక్షన్ మీదుగా గోషా హాస్పిటల్ (విక్టోరియా హాస్పిటల్) వద్ద తమ ఫోర్ వీలర్ వాహనాలను పార్కింగ్ చేసుకుని దర్శనానికి వెళ్ళవలెను. - జగదాంబ, పూర్ణమార్కెట్, ఏబీఎన్ కాలేజీ డౌన్ రోడ్డు మీదుగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు తమ వాహనాలను సున్నపువీది దగ్గర కుడివైపునకు మళ్ళించి టూ వీలర్ , త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలను ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లోపల పార్కింగ్ చేసుకుని దర్శనానికి వెళ్ళవలెను. - జగదాంబ, పూర్ణమార్కెట్ నుండి వచ్చే సాధారణ వాహనదారులు సున్నపువీధి దగ్గర కుడివైపునకు మళ్ళించి, వెలంపేట రోడ్డు మీదుగా, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద ఎడమవైపునకు తిరిగి గోపాల్ ఆటో జంక్షన్ నుండి లక్ష్మిటాకీస్ మీదుగా రాణి బొమ్మ జంక్షన్ కు చేరుకోవలెను. - కాన్వెంట్ జంక్షన్ నుండి వచ్చే భక్తులు, అద్వానీ జంక్షన్, స్టేడియం పెట్రోల్ బంకు జంక్షన్ దగ్గర చేరుకొని తమ యొక్క టూ వీలర్,త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలను ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లోపల పార్కింగ్ చేసుకుని దర్శనానికి వెళ్ళవలెను. - కాన్వెంట్ జంక్షన్ నుండి వచ్చే సాధారణ వాహనదారులు అద్వానీ జంక్షన్, స్టేడియం పెట్రోల్ బంకు జంక్షన్, సి - హార్స్ జంక్షన్, గోపాల్ ఆటో జంక్షన్ నుండి కుడివైపునకు మళ్ళీ లక్ష్మిటాకీస మీదుగా రాణి బొమ్మ జంక్షన్ కు చేరుకోవలెను. - కోట వీది, రాణి బొమ్మ వైపు నుండి వచ్చే భక్తులు తమ యొక్క టూ వీలర్ వాహనాలను కురుపాం-జంక్షన్ వద్ద పార్కింగ్ చేసుకుని దర్శనానికి వెళ్ళవలెను, అదేవిధంగా ఎం వి డి ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర కూడా పార్కింగ్ చేసుకుని దర్శనానికి వెళ్ళవలెను, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలను గోపాల్ ఆటో జంక్షన్ వరకు వచ్చి అక్కడ పోలీసుల సూచన మేరకు ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వైపు గోపాల్ ఆటో జంక్షన్ కు 50 మీటర్ల దూరంలో ఉన్న మున్సిపల్ వాటర్ ప్లాంట్ నందు వారి వాహనాలను పార్క్ చేసుకొని అక్కడనుండి టౌన్ కొత్త రోడ్ వరకు నడుచుకొని దర్శనానికి వెళ్ళవలెను. - నావెల్ కోస్టల్ బ్యాటరీ మీదుగ వచ్చే ప్రయాణికులు నావెల్ క్యాంటీన్, గాంధీ బొమ్మ మీదుగా ఫిషింగ్ హార్బర్ వాటర్ ట్యాంక్ చేరుకొని అక్కడ ఉన్న వీసీటీపిఎల్ కు ఎదురుగా , వాటర్ ట్యాంక్ దగ్గర తమ యొక్క టూ వీలర్,త్రీ వీలర్ మరియు ఫోర్ వీలర్ వాహనాలను పార్కింగ్ చేసుకోవలెను. - శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు ప్రతి గురువారాల్లో బయటకు వెళ్ళవలసి వస్తే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించవలెనని సిపి శంఖబ్రత బాగ్చి తెలిపారు. భక్తులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించగలరని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో కమిషనర్ ఆఫ్ పోలీస్, విశాఖపట్నం సిటీ :- 7995095799, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) :- 9440796004, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) :- 9490619450, హార్బర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ :- 9440796017 ఫోన్ నెంబర్లలను సంప్రదించాలని తెలిపారు

## లింగ ఆధారిత వివక్షపై నివారణ చర్యలను బలోపేతం చేయాలి

**నేటి నుంచి డిసెంబర్ 23 వరకు జరగనున్న జెండర్ క్యాంపెయిన్ పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్**

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:

లింగ ఆధారిత వివక్షపై పోరాటం చేసేందుకు పౌరులందరిలో బాధ్యత పెరగాలని, క్రియాశీల అవగాహన కల్పించటం ద్వారా నివారణ చర్యలను బలోపేతం చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. స్త్రీ, పురుషుల సమానత్వం ద్వారానే సమాజం అనుకున్నదానికంటే వేగవంతంగా ఎదుగుతుందని, అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి డిసెంబర్ 23వ తేదీ వరకు నయీ చేతన 4.0- మార్పు కోసం ముందడుగు అనే పేరుతో చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్ను సోమవారం సంబంధిత అధికారులు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి డిసెంబర్ 23వ తేదీ వరకు నాలుగు వారాల పాటు నిర్వహించబోయే జెండర్ క్యాంపెయిన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లాలో కార్యక్రమ నిర్వహణ సమన్వయకర్తగా డీఆర్డీఏ పీడీ వ్యవహరిస్తారని, సంబంధిత అన్ని విభాగాల అధికారులు పూర్తి సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ నిర్దేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, ఏడీసీ వర్మ, ఎన్.ఐ.సి. అధికారి పాషా తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 119 వినతులు ..నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 119 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 119 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 21, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 9, 5వ జోన్ కు 14, 6వ జోనుకు 14, 7వ జోనుకు 01, 8వ జోన్ కు 17, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 27 ఫిర్యాదులు అందాయని తెలిపారు. మొత్తంగా 119 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. జీవీఎంసీ అదనపు కమీషనర్ డి.వి.రమణ మూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు శ్రీనివాస్, గోవింద రావు, డిసిపిలు వెంకటేశ్వరరావు, రామమోహన్, డిపిఒ శాంతి కుమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన ట్రాఫిక్ చలానాల మొత్తాన్ని చెల్లించండి

**- అదనపు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ కుమార్**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):

వాహన చోదకులు వాహన ట్రాఫిక్ చలానాల మొత్తాన్ని చెల్లించాలని అదనపు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత ఏడాది జనవరి 26 నుండి ఆంధ్రప్రదేశ్ పోలీస్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ల వారి కోసం ఈ చలానా యాప్ ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ రూపొందించిన ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవేస్ చే ఆమోదించ బడిందని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వార ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగించిన వాహనదారులపై చలానాలను విదించడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది జనవరి 26 కంటే ముందు ఉన్న ఏ ఒక్క ట్రాఫిక్ చలానా కూడా విశాఖ ట్రాఫిక్ పోలీస్ ద్వారా ఈ చలానా యాప్ లో అప్లోడ్ చేయడం జరగలేదని పేర్కొన్నారు. కానీ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ అధికారులు మాత్రం అప్పట్లో నగరంలోని ప్రధాన జంక్షన్ లలో, సిగ్నల్ జంపింగ్ చేసిన వాహనదారుల చిత్రాలను సర్వర్ లో భద్రపరిచారని, ప్రస్తుతం వాటిని ఈ యాప్ లో ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ అప్లోడ్ చేయడం జరిగిందని వివరించారు. అందువలన ఆకస్మికంగా పెండింగ్ చలనాలు ఈ చలానా యాప్ లో కనిపిస్తున్నాయని, అయితే ఆ ఉల్లంఘించిన చిత్రాలు మాత్రం యాప్ లో కనిపించటలేదని తెలిపారు. కావున పెండింగ్ లో ఉన్న చలానా జరీమానా మొత్తాన్ని చెల్లించాలని కోరుతూ, అయితే చెల్లింపులపై ట్రాఫిక్ పోలీసు ఎటువంటి ఒత్తిడి చేయడం లేదని ప్రకటనలో వివరణ ఇచ్చారు.

## అన్న క్యాంటీన్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:





విశాఖ నగరంలో గల అన్నా క్యాంటీన్లలో పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని నిర్వాహకులకు కమిషనర్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన జీవీఎంసీ 3వ జోన్ రామ టాకీస్ విశాఖ కంటి ఆసుపత్రి సమీపంలోనున్న అన్నా క్యాంటీన్ ను జోనల్ కమిషనర్ శివ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా అన్న క్యాంటీన్లో భోజనం టోకెన్లు జారీ చేస్తున్న విధానాన్ని తనిఖీ చేశారు. రోజు ఉదయం, మధ్యాహ్నం భోజనానికి ఎంతమంది అన్న క్యాంటీన్ కు వస్తున్నారని నిర్వాహకురాలని ఆరా తీశారు. క్యాంటీన్ అంతా పరిశీలించి. క్యాంటీన్లో పరిశుభ్రత సరిగా పాటించడం లేదని ఇకపై నిత్యం పరిసరాల పరిశుభ్రత తో పాటు క్యాంటీన్లో రుచికరమైన వేడి ఆహారాన్ని ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ వారికి ఆదేశించారు. అనంతరం ఆహారం వడ్డిస్తున్న పరిసరాలను పరిశీలించారు. భోజనం చేస్తున్న వారితో మాట్లాడుతూ ఎక్కడి నుంచి వచ్చారని, ఆహారం వేడిగా రుచిగా ఉందా అని అడగగా వివిధ పనులపైన, చిన్న చిన్న కూలీ పనులు చేసుకుంటున్నామని తెలిపారు. ఆహారం వేడిగా చాలా బాగుందని కమిషనర్ కి వారు వివరించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు అన్న క్యాంటీన్లను పరిశీలించి పరిసరాలు తో పాటు మంచి ఆహారం అందించేలా చూడాలని జోనల్ కమిషనర్ను ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్ రావు, సహాయక ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపాదించిన పనులు పరిశీలించిన 'గ్రేటర్' కమిషనర్

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:



జీవీఎంసీ అభివృద్ధి పనులకు ప్రతిపాదించిన అంచనాలు, సంబంధిత వివరాలు స్పష్టంగా వుండాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించా రు. సోమవారం ఆయన జీవీఎంసీ పరిధిలోని రెండవ జోన్ 12వ వార్డులోని శ్రీకాంత్ నగర్, సుందరయ్య నగర్, 4వ జోన్ లోని 29వ వార్డులో ఆంటోనీ నగర్, సింధు నగర్, బుద్ధవరపు గార్డెన్ తదితర ప్రాంతాలలో ప్రతిపాదించిన బీటీ రోడ్లు, హార్ట్ మిక్సింగ్ రోడ్లు మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రతిపాదించిన పనుల్లో అంచనాలు సంబంధిత వివరాలు స్పష్టంగా నమోదు చేసి సంబంధిత ప్రతిపాదిత పనులను అధికారులు ముందుగా స్వయం గా పరిశీలించాలని, స్పష్టత లేని వాటిపై సూక్ష్మ పరిశీలన చేసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. సమగ్ర కొలతలతో అంచనాలను తయారు చేసి ప్రతిపాదనలు పంపించాలన్నారు. 12 వార్డు సుందరయ్య కాలనీలో బీటీ రోడ్డు యొక్క అంచనాలు సమగ్రం గా తయారు చేయలేదని, ఒక కిలోమీటర్ గల రోడ్డు ప్రతిపాదనలో డోర్ నెంబర్లు పూర్తిగా నివేదిం చకపోవడంపై జీవీఎంసీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులను సూక్ష్మ పరిశీలన జరిపి ప్రతిపాదాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు శాంతి రాజు, రాయల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 27, 28వ తేదీల్లో విశాఖ వేదికగా జాతీయ స్థాయి సదస్సులు

**పటిష్ట ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు -27న బాల్ వివాహ్ ముక్త్ భారత్, కారా కాంక్లేవ్, 28న పార్లమెంటు సంప్రదింపుల కమిటీ సమావేశం**

విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త:





మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, అధికార యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27, 28వ తేదీల్లో విశాఖపట్టణం (నోవాటెల్ హెూటల్) వేదికగా మూడు ప్రధాన కార్యక్రమాలు నిర్వహించేం దుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, నోడల్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నిర్దేశించారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాల్ వివాహ్ ముక్త్ భారత్ (బీవీఎంబీ) తాలూక ప్రత్యేక నేపథ్య ఔట్రీచ్ ప్రచారాన్ని 27న విశాఖపట్నంలో ప్రారంభిస్తోందని, ఇది దేశవ్యాప్తంగా 100 రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. అదే రోజు మధ్యాహ్నం సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (కారా), నేషనల్ అడాప్షన్ అవేర్‌నెస్ కాన్క్లేవ్‌ను నిర్వహిస్తోందని, దీనికి సారా, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు (డీసీపయూ), అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ప్రాస్పెక్టివ్ అడాప్టివ్ పేరెంట్స్ (పి ఎ పి) ప్రతినిధులు హాజరవుతారని వివరించారు. అలాగే 28న మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న పార్లమెంటు సంప్రదింపుల కమిటీ (సీసీపీ) ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తోందని, కేంద్ర మంత్రులు, ప్రముఖులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు.

### ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి..

అతిథుల రాక నిమిత్తం సంబంధిత ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం వాహనాలను ఏర్పాటు చేయాలని, లైజన్ అధికారులను నియమించాలని చెప్పారు. విమానాశ్రయంలో శాస్త్రీయ నృత్య కళాకారుల సాయంతో సంప్రదాయ స్వాగత ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రముఖులందరికీ నిర్దేశించిన ప్రోటోకాల్ ప్రకారం బందోబస్తు/భద్రతా ఏర్పాట్లు అందించాలని, ట్రాఫిక్ క్లియరెన్స్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రెజెంటేషన్ల కోసం వేదికలో ఎల్.ఈ.డి. స్క్రీన్ ఏర్పాట్లు, రెండు రోజుల కార్యక్రమాలలో ఐటీ, డిజిటల్ సాంకేతిక సిబ్బందిని నియమించడం, అవసరమైన అన్ని సాంకేతిక ఏర్పాట్లు చేసుకోవాలని, కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం కోసం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను దత్తత తీసుకోవడం (దివ్యాంగం) అనే లఘు చిత్ర ఏర్పాటు ప్రారంభోత్సవం, ప్రదర్శనకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేదిక వద్ద అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రముఖులు, భారత ప్రభుత్వ సీనియర్ అధికారులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కుటుంబాలకు ఆలయ సందర్శనలు, స్థానిక పర్యాటక ప్రాంతాల సందర్శనకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/24/2025 11:53 PM Page 1






## నక్కపల్లి శాఖ గ్రంధాలయంలో ప్రత్యేక కార్యక్రమం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



చదువు పట్ల పిల్లల్లో ఆసక్తి పెంపొం దించేందుకు నక్కపల్లి గ్రంథాలయంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్త కాలు చదివే చిన్నారులను ప్రోత్స హించాలనే లక్ష్యంతో, గ్రంథాలయ నిర్వాహకుడు (లైబ్రరీ మాస్టర్) గోవింద్ ఈశ్వరరావు పిల్లలతో కొంత సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడ శ్రీనివాసరావు లైబ్రరీ మాస్టర్‌కు మద్దతుగా ఉంటూ, పిల్లలను ప్రోత్సహించడంలో బహుమతులు అందజేయడంలో చురుకుగా పాల్గొన్నారు. పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను, చదువును ఎలా అలవాటుగా మార్చుకోవాలో పిల్లలకు సరళంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు"చదవడం నాకు ఇష్టం" అనే అంశంపై మాట్లాడమని చెప్పారు. ఆసక్తిగా స్పందించిన పిల్లలలో ప్రతిభ చూపిన ఏడుగురు చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు అల్లాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అందుకున్న విద్యార్థినిలు కే లీలావతి, వి. కావ్య, వి రోషిని, పావని, సత్య, ఏ. అమూల్య, రేవతి లు ఉన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు అభినందనలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో పలు గ్రామాలకు చెందిన మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని పారిశ్రామిక వేత్త గా ఎదిగిన జై భవాని గ్రూప్ సభ్యురాలు పోతుల లక్ష్మి లను లను జిల్లా అధికారులు అభినందించారు సోమవారం ఆమె ప్రారంభించిన దీపపు ఒత్తులు తయారీ పరిశ్రమను సందర్శించారు. ఆమెతో పాటు ఒక 50 మంది డ్వాక్రా మహిళలు కి రోజుకు 300 నుండి 350. వరకూ లభించే విధంగా ఉపాధి కల్పించడం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ పథకాన్ని ఏ విధంగా నిర్వహింస్తున్నారు పరిశీలించదానికి జిల్లా నుండి సిఎంఎస్ జిల్లా కో ఆర్డినేటర్ పద్మిని, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ, ఏపీఎం అనురాధ వచ్చి సభ్యురాలును పని చేస్తున్న ఇతర డ్వాక్రా మహిళలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి వెలుగు శ్రీనివాస్ ఉన్నారు.

## నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా అధ్యక్షుడిగా గంట్యాడ రమేష్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గ ఐ టీడీపీ సోషల్ మీడియా అధ్యక్షుడిగా మండలంలోని రే బాకా గ్రామానికి చెందిన గంట్యాడ రమేష్ లను నియమించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నియమితులైన రమేష్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసే విషయంలో కష్టించి పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తన నియామకం పట్ల పేట నియోజకవర్గం పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడపూజ

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నక్కపల్లి సంత సంత మార్కెట్ వద్ద ఉన్న అల్లాడ సత్యనారాయణ మనవడు తాతారావు కుమారుడు పండు ఇంటి వద్ద ఆదివారం రాత్రి ఘనంగా పడపూజ కార్యక్రమం నిర్వహించారు. పూజారి శ్రీపాద పండు వేదమంత్రాలు నడుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి పట్టణానికి చెందిన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ తో పాటు ఉప సర్పంచ్ అచ్చిరాజు, పోలినాటి వీరబాబు తదితరులు ఉన్నారు.

## కోటి సంతకాల సేకరణలో వైకాపా శ్రేణులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయొద్దు అంటూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో మండలంలోని పలు గ్రామాల్లో వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈ మేరకు ఆదివారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల్లో ఉప సర్పంచ్ వీసం రాజు, జిల్లా బీసీ నాయకులు ఏల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీనివాసరావు లు ప్రచారం చేపట్టి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలు విషయంలో వ్యవహరిస్తున్న తీరును వారికి తెలియజేశారు. అనంతరం సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగుల బంగారాజు, గిడుతూరి నాగబాబు, గుతకాల రాజు, శ్రీనివాసరావు, మాడెం రాజు, నర్సింగరావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మెరుగు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అన్నదాత సుఖీభవ కార్యక్ర మంలో మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో సోమవారం నిర్వహించారు ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు పాల్గొని కూటమి ప్రభుత్వం అన్నదాత రైతులకు కల్పించిన గొప్ప వరంగా వారికి తెలియజేశారు.

## ఆ.. చంటి బిడ్డను చూసి మురిసిపోయిన మంత్రి అనిత.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో హాజరైన ఒక తెలుగు మహిళ బిడ్డను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దగ్గరికి తీసుకొని కొంతసేపు ఆ బిడ్డను చూస్తూ మురిసిపోయారు.

# టిడీపీలో పదవి అలంకారం కాదు బాధ్యత: రాష్ట్ర హోంమంత్రి అనిత

### టిడిపి శ్రేణుల ఐక్యతే పార్టీ బలం..పార్టీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో హోం మంత్రి అనిత







**నక్కపల్లి, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీలో పదవులు అలంకారం కాదని పదవులు స్వీకరించే ప్రతి వ్యక్తి బాధ్యతగా బాయ్ బాయ్ చేసేందుకు కృషి చేయాలని అప్పుడే ఆ పదవికి వన్నె తెచ్చిన వాళ్ళు అవుతారని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మండల క్లస్టర్ల వారిగా పదవులు పొందిన పలువురు ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముందుగా పార్టీ జెండాను మంత్రి అనిత ఎగురవేశారు. అనంతరం టీడీపీ సీనియర్ కార్యకర్తలతో జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పదవుల పండుగ సందర్భంగా హోం మంత్రి క్యాంప్ కార్యాలయం పసుపుమయంగా మారింది. బూత్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో వివిధ బాధ్యతలు పొందిన నాయకులతో ప్రమాణస్వీకారం మంత్రి అనిత చేతుల మీదుగా చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం కేక్ కట్ చేసి, పదవులు స్వీకరించిన నేతలకు మంత్రిఅనిత శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లా డుతూ పండగ వాతావరణంలో ప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు. టిడీపీలో పదవి అలంకారం కాదని, అది బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్య మని అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అయితే అన్ని అవమానాలను తట్టుకుని ప్రజాస్వామ్యం కోసం పోరాడామని తెలిపారు. గత ప్రభుత్వ అరాచక పాలన నుండి ప్రజలకు స్వాతం త్రం లభించినట్లు పేర్కొన్నారు. మునుపటి పెట్టుబడిదారుల సమ్మిట్‌లో వైసీపీ శ్రేణులే హడావిడి చేశారని, భోజనాల కోసం కొట్టుకున్న సందర్భాల్ని వివరించారు. ఇటీవలే విశాఖలో జరిగిన పెట్టుబడిదారుల సమ్మిట్‌లో 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వెల్లడించారు. అనకాపల్లి జిల్లాకు అత్యధిక పెట్టుబడులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం వలన జిల్లా తలసరి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. పాయక రావుపేట అభివృద్ధినే తాను లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కోటఉరట్ల-అడ్డురోడ్డు ఎన్డిపి రోడ్డు పనులు ఆలస్యమైనప్పటికీ త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటిలో ఒక ఉద్యోగి ఉండేలా భవిష్యత్తు కార్యశరణ రూపొందిం చడం జరిగిందని అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నక్కపల్లిలో బొమ్మల పరిశ్రమకు ఇప్పటికే జి.ఓ జారీ అయిందని, మహిళలకు భారీగా ఉపాధి కలిగిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి శ్రేణుల ఐక్యతే పార్టీ బలం అని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. టిడీపీలో యువతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి నారా లోకేష్ లు పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి ఈ వేదిక నుంచి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ తాతయ్య బాబు మాట్లాడుతూ పాయక రావుపేట నియోజక వర్గం వైపు ప్రతి ఒక్కరు చూపు ఉందని, దానికి ప్రధాన కారణం పారిశ్రామికంగా ఎదుగు తున్న తీరని దానికి కష్టిస్తున్న హోం మంత్రి అనితని అభినందిం చాల్సి న అవసరం ఎంతైనా ఉందని, అటువంటి వ్యక్తి దొరకడం మీ అందరి అదృష్ట మని అన్నారు. కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర కాపు కార్పొ రేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, నాటక పరిషత్తు రాష్ట్ర డైరెక్టర్ విలియం కేరితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనా రాయణ, వినోద్ రాజు, గుర్రం రామకృష్ణ, కురం దాసు నూకరాజు, అమలకంటి అబద్ధం, పైల లింగం నాయుడు, గింజల లక్ష్మణ రావు, చించుల పు పద్దు, దార్ల కృష్ణ, వెలగా శ్రీనివాసరావు, నానేపల్లి రాఘవులు, నల్లల వెంకటరాజు, వైబోయిన వెంకటరమణ, గంట్యాడ రమేష్, కాశీ విశ్వనాథ్, ఏళ్ల వరహాలు, అయినంపూడి అప్పలరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ శివరామ కృష్ణంరాజు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజీమ్, సర్పంచ్ మునిషా బేగం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పంచాయతీ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు..

### అధికారులు ఉన్నారా అంటూ ప్రశ్నించిన సర్పంచ్..

### మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల ఆవేదన..

**ఎలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త**




పట్టణములోని మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోదుపు గోవింద్ అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రేగుపాలెం సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు జరుగుతు న్నాయని ఇవి కొద్ది రోజుల్లో పూర్తి కూడా అవుతాయని కానీ అధికారులు ఎందుకు స్పందించడం లేదంటూ ప్రశ్నించారు. అసలు పంచాయితీ పరిధిలో గల అధికారులు ఉన్నారా లేదా అంటూ సర్పంచ్ ఎంపీడీవో కొండలరావు ఎంపీపీ బోదుపు గోవిందు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మర్రిబంద జగనన్న లేఔట్ ను పంచాయతీ నిర్మాణాలు లేకుండా ఎలా పంచాయతీలోకి వెళ్లిన చేస్తారని బోదుపు గోవిందు ప్రశ్నించారు. పంచాయతీలో తీర్మానం చేసి దానిని మండల సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చిన తర్వాత సభ్యులందరూ ఏకాభిప్రాయంతో అనుమతించాలని అలా లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు తీర్మానం చేస్తే ఎలాగని ప్రశ్నించారు. పులపర్తి గ్రామంలో వీధిలైట్లు పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉంటున్నాయని వీటివల్ల బల్బులు కాలిపోవడంతో పాటు కరెంటు బిల్లులు పంచాయతీ అధికంగా వస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారులకు దృష్టికి తీసుకురాగా త్వరలోనే దీని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచులు అందరూ సమావేశంలో అధికారులు తాము తెలియజేసిన సమస్యలను పూర్తి చేస్తున్నామని అంటున్నారే తప్ప ఎక్కడ అలా జరగలేదని తిరిగి సమావేశంలో పాల్గొన్నప్పుడు ఇదిగో చేస్తామని మరల సమావేశం వచ్చేవరకు ఆ పనిని పూర్తిగా చేయడం లేదని వాపోయారు. రేగుపాలెం జంక్షన్ నుండి గాజువాక బైపాస్ రోడ్డు మధ్య గల రోడ్డు పూర్తిగా గుంతలు గా ఉందని గత సమావేశంలో అధికారులు దృష్టికి తీసుకురాగా, తాత్కాలికంగా గుంతలు పూడ్చారని తిరిగి మల్ల యధాస్థితికి వచ్చాయని పూర్తిస్థాయిలో గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టాలని సర్పంచులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తమ పరిధిలో గల అభివృద్ధి కార్యక్రమాలను సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీలు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సూర్య ప్రకాష్ పాల్గొని మండలంలో గల విద్యార్థులకు ఆధార్కు సంబంధించిన క్యాంపులు నిర్వహించమని దీనిని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. డిసెంబర్ ఐదో తారీఖున మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వైయస్సార్సీపి పార్టీ మారిన వారు తిరిగి ప్రజాక్షేత్రంలో గెలిచి పదవులు పొందాలి.. ఎంపీపీ బోదుపు గోవింద్

**ఎలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త**




పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ బోదుపు గోవిందు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవిందు మాట్లాడుతూ ఇదే నా ఆఖరి సమావేశమని పార్టీ మారిన వారు మారిన పార్టీ నుండి ప్రజాక్షేత్రంలో గెలుపొంది పదవులు పొందాలే తప్ప గెలుపొందిన పార్టీని వెన్నుపోటు పొడవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రజలు నిర్ణయించిన వారే పదవులు చేపట్టాలి తప్ప అక్రమార్గంగా పదవులు పొందడం ఏమిటని ప్రశ్నించారు. ఉద్యోగస్తులు తమ విధులను జాగ్రత్తగా ఉండాలని రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఈ మండల సమావేశానికి తాను పాల్గొనని ఎంపీడీవోకు తెలియజేశానని కానీ అధికారులు ఆదేశాలను అనుగుణంగా తాను ఎంపీపీగా ఇంకా కొనసాగుతున్నానని మీరు తప్పకుండా ఈ సమావేశానికి మీరే అధ్యక్షత వహించాలని అన్నారనే నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నానని అన్నారు. నాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన వారు వైసీపీ పార్టీ నుండి ఆ పార్టీ గుర్తుపైన గెలిచి పదవులను పొందాలని అన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టిన నాయకులు పార్టీ మారారు గానీ అధికారికంగా వారు వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులుగానే కొనసాగుతున్నారని అన్నారు. పదవులు కావాలంటే పార్టీని కి పదవికి రాజీనామా చేసి ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో నిరూపించుకోవాలని అన్నారు.తాను వైసీపీ పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లోనే నడుస్తానని అన్నారు. ఏది ఏమైనా తనకు ఈ సమావేశమే ఆఖరి సమావేశం అని అధికారులతో అన్నారు. తనకు 50 నెలల ఎంపీపీ పదవీకాలంలో అధికారులందరూ సహకరించి మండలం అభివృద్ధికి అందరూ కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామాలలో వైయస్సార్ పార్టీ కమిటీలను వెంటనే నియమించుకోవాలి..

### ఎంపీపీ బోదుపు గోవింద్. ఎర్రయ్య దొర

**ఎలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త**




పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ మండల నాయకులతో ఎంపీపీ బోదుపు గోవిందు ఎర్రయ్య దొర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో కమిటీలను పూర్తిచేసి అధిష్టానానికి పంపించాలని నాయకులను కోరారు. కమిటీలను నియమించేటప్పుడు వారి పూర్తి వివరములతో కూడిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. ఇప్పటికే కోటి సంతకాలు కార్యక్రమం పూర్తయిందని కొక్కిరాపల్లి గ్రామంలో మాత్రం ఇంకా పూర్తి చేయలేదని అక్కడ కూడా పూర్తి చేసి వెంటనే పంపించాల్సిందిగా నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు మున్సిపాలిటీ మండలం చెందిన నాయకులు పాల్గొన్నారు.

# మా పిల్లల భద్రతకు భరోసా ఏది..?

*తాత్కాలిక భవనాల్లో తరగతులు నిర్వహణ..*

*పెదబోదుగల్లం హైస్కూల్‌లో తీవ్ర వసతుల లేమి..*

*మా పిల్లలను ఎలా చదివించాలంటూ తల్లిదండ్రుల ఆవేదన*

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌లో గత కొంతకాలంగా తరగతి గదుల వసతుల కొరత తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఈ పాఠశాలలో సుదూర ప్రాంతాలైన రామకృష్ణాపురం సీతంపాలెం గ్రామాల నుండి విద్యార్థులు వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ఏడాది 76 మంది విద్యార్థులు పాఠ శాలలో చదువుతున్నారు. ఈ పాఠశాలలో గతంలో ఏడు తరగతి గదులు ఉండగా వానిలో ఐదు తరగతి గదులు తో కూడిన భవనము శిథిలావస్థకు చేరుకుని విద్యార్థులకు తరగతులు నిర్వహించుటకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఇటీవల కురిసిన మోంథా తుఫానుకు పై పెచ్చులు ఊడిపోయి శ్లాబ్ కూడా పూర్తిగా దెబ్బతిని కిందకు జారిపడుచున్నది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా వారి యొక్క అనుమతితో శిధిలమవుతూ క్రిందకు పెచ్చులూడిపడుతున్న తరగతిగదులను పూర్తిగా కూల్చివేయడం జరిగింది. గత్యంతరం లేక దాతలు ద్వారా ఒక చిన్న తరగతి గదిని నిర్మించుకొనుట జరిగినను ఆ పనులు కూడా అసంపూర్తిగానే ఉన్నవి. ప్రస్తుతం పాఠశాలలో నూతన తరగతి గదులతో కూడిన భవన నిర్మాణము అత్యవసరమైనది. ఇదే విషయమై పలుమార్లు పాఠశాలకు విద్యార్థులు తల్లిదండ్రులు వచ్చి పాఠశాల పరిస్థితి ఇలా ఉంటే మా పిల్లలను ఏ విధంగా పాఠశాలకు పంపించాలి. మా పిల్లల భద్రతకు భరోసా ఏది? అని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్నారు. తక్షణం నూతన తరగతి గదుల నిర్మాణము చేపట్టి పిల్లలకు భద్రత కల్పించకపోతే మా పిల్లలను వేరొక పాఠశాలలో చదివించుకొనుటకు వెనుకాడబోమని తల్లిదం డ్రులు అంటున్నారు. ప్రస్తుతం పాఠశాలలో తరగతులు



నిర్వహించుటకు ఏమాత్రం అవకాశం లేకపోవడం వలన నీడ ఉండే ప్రాంతాలలో మాత్రమే తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యా పరంగా గత మూడు సంవత్సరముల నుండి విశేషమైన ఫలితాలను సాధిస్తున్నప్పటికీ, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అంది స్తున్నప్పటికీ,పలు పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ అందించి రాణిస్తున్నప్పటికీ తరగతి గదుల కొరత తీవ్రంగా ఉండుటచే తమ పిల్లలను వేరొక పాఠశాలలో చదివించుటకు కూడా వెనుకాడ బోమని తల్లిదండ్రుల వాపోతున్నారు. ప్రస్తుతం పాఠశాలలో తరగతి గదులు నిర్వహించడానికి ఏమాత్రం అవకాశం లేకపోవడం వలన చెట్ల క్రింద నీడ ఉండే ప్రాంతాలలో మాత్రమే తరగతులను నిర్వహిస్తున్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతాధికా రులు పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్ర వసతి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

### నూతన తరగతి గదులు వెంటనే నిర్మించాలి

**షేక్ మహబూబున్నీషా, పేరెంట్, పెదబోదుగల్లం.**



మా అమ్మాయి బషీర్ వహీమున్నీషా ఈ పాఠశాల లోనే ఆరవతరగతి చదువు కుంటుంది. పాఠశాలలో తరగతి గదులు లేక ఉన్న తరగతి గదులు ఇటీవల తుఫానుకు కూలిపోవడంతో మా అమ్మాయిని ఎలా చదివించాలో తెలియక ఇబ్బందిపడుతున్నాము. పలుమార్లు మా పిల్లలకు భద్రత, రక్షణ ఏదని ఉపాధ్యాయులను ప్రశ్నించినా ఫలితం కనబడడంలేదు నూతన తరగతి గదులు వెంటనే నిర్మించాలని కోరుతున్నాము.

### చదువు బాగుంది వసతులేలేవు



మా అమ్మాయి పేరు సైనాజ్ షాహిన్.తొమ్మిదవతరగతి చదువుతుంది. గత కొంతకాలంగా మా పాప చదువులో రాణిస్తున్నప్పటికీ పాఠశాల తరగతి గదుల పరిస్థితి చూస్తే మాకు భయాందోళనకు గురికావలసి వస్తుంది.పలుమార్లు విజ్ఞప్తి చేసినా వసతి సమస్య పరిష్కారం కావడంలేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వసతి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/24/2025 11:53 PM Page 1






## ఏటపాకలో రైతన్న మీ కోసం కార్యక్రమం

**ఏటపాక: నవంబర్ 24, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనల మేరకు ఎటపాక సచివా లయ పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాత లకు సుఖీభవ నగదు ను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిన సందర్భంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం యొక్క సందేశాన్ని రైతన్నలకు వివరించడం జరిగింది. అలాగే అండగా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి పాటి చలపతిరావు. సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు. ఐటిడిపి ఛాంపియన్ బాచినేన్ శ్రీకాంత్ గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న. వార్డ్ నెంబర్ చిర్రా వెంకన్న. దాడి. చిన్న సూరయ్య. దాడి రాజేష్ దాడి ప్రవీణ్. సగర్తి శంకరం. దాడి ప్రకాష్ రావు. సద్దెనపు సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

## రైతన్న శ్రేయస్సు టిడిపి ప్రభుత్వ లక్ష్యం..

**టిడిపి మండల అధ్యక్షుడు ఎండి జమాల్ ఖాన్**

**చింతూరు, ప్రభాతవార్త**



రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలో రైతుల ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ నుండి రైతులకు చేస్తున్న సహాయం, వ్యవసాయ మెలుకువలు, సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్, మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, బిజెపి మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ పసుపులేటి సాల్మన్ రాజు, నాయకులు ఎస్కె జానీ, మాజీ సర్పంచ్ సోడా శ్రీనివాసరావు, డి ఎల్ డి ఓ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి మోహన్, విఆర్ఓ రామచంద్రం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ కోసం సంతకాల సేకరణ

**హుకుంపేట, నవంబరు 24, ప్రభాతవార్త**



హుకుంపేట మండలం అడ్డుమండ, సన్యాసమ్మపాలెం గ్రామంలో సెల్ టవర్ కావాలని సంతకాల సేకరణ గ్రామస్తులు నిర్వహించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల పరిధిలో ఉన్న అడ్డుమండ, సన్యాసం పాలెం గ్రామాలకు, ఫోన్ సిగ్నల్, ఇంటర్నెట్ సౌకర్యం, లేదని గ్రామస్తులు తెలియజేశారు, ఏ ఎమర్జెన్సీ అయినా తెలియజేయటానికి సిగ్నల్ లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతుందని, అలాగే ప్రభుత్వ పథకాలు, తెలియాలన్న ఇంటర్నెట్ ఫోన్ సిగ్నల్ అవసరం వస్తుందని వాపోయారు. 2000 మందికి పైగా మా పంచాయతీలో నివసిస్తున్నామని దాదాపు 1500 మందికి పైగా ఫోన్ వాడుతున్నారని, కావున తక్షణమే మాకు ఒక సెల్ టవర్ మంజూరు చేయాల్సిందిగా, పాడేరు ఐటీడీఏ పీవో గారికి పంచాయతీ ప్రజల సంతకాలు తో దరఖాస్తు అందజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డుమండ, సన్యాసం పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతన్నా మీకోసం వ్యవసాయం రైతులకు అవగాహన

**పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న పి.గొందూరు గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి సుబ్బారావు, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, వ్యవసాయ శాస్త్రవేత్త పి.ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, మండల ఉద్యానాధికారి శరణ్య మాధురి ఆధ్వర్యంలో "రైతన్నా మీకోసం" కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 5 వ్యవసాయ విధానాలు ఇంటింటికి వెళ్లి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయ పద్ధతిలో సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం మద్దతు, ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పంటలు సాగు చేసుకోవాలని, ఎరువులు, పురుగులు మందులు వాడరాదని ఈ ఐదు సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ కె. వెంకట లక్ష్మి, జి. రవికుమార్, యం. రామునాయుడు, ఫిషరీస్ అసిస్టెంట్ లీలప్రసాద్, అగ్రికల్చర్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది సన్నిబాబు, మహేష్, బాలరాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబానికి సహాయం అందించిన దాతలు

**రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త**



అమ్మిరేకుల గ్రామంలో ఆదివారం జరిగిన ఆకస్మిక అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన సుంద్రు రాజబాబు తాటాకు ఇల్లు సర్వం కాలిపోయింది. సోమవారం రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, పీసా కమిటీ వైస్ ప్రసిడెంట్ గొల్లపూడి సత్తిబాబు ప్రమాద కుటుంబీకులను పరామర్శించారు. బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలను అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొడ్డంరెడ్డి చిన్నతల్లి, టిడిపి నాయకులు నీలాద్రి అబ్బులు, గంగరాజు, శివప్రసాద్ పాల్గొన్నారు. సోమవారం మధ్యాహ్నం ఉపాధ్యాయుడు చదల సత్యనారాయణ, భార్య కృషవేణి అగ్ని ప్రమాద కుటుంబీకుల పరామర్శించారు. రూ. 5 వేలు నగదు సహాయాన్ని అందించారు.

## సికిల్ సెల్ ఎనీమియా బాధితురాలికి కలెక్టర్ చేయూత

**పాడేరు,నవంబర్24: ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సోమవారం కొయ్యూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సరమండ లక్ష్మి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చేయూతనందించారు. సికిల్ సెల్ ఎనీమియా అనే తీవ్రమైన రక్తహీనత వ్యాధితో బాధపడుతున్న బాధితురాలికి, ఆమెకు జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో కలెక్టర్ స్వయంగా కుట్టు మిషన్ను అందజేశారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. లక్ష్మికి కుట్టు మిషన్ ఇవ్వడం ద్వారా ఆమె ఆర్థికంగా కొంత స్థిరపడటానికి అవకాశం కలుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

# పాడేరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన

**పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త**

గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుతో భాగంగా సోమవారం పాడేరు ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేసారు. ఈసందర్భంగా అల్లూరి జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందరరావు, విఆర్ఎ ల జిల్లా అధ్యక్షులు బి.కొండబాబు, మాట్లాడుతూ ప్రభుత్వ వచ్చి 16నెలలు గడిచినప్పటికి తమ సమస్యలు పరిష్కరించాలేదని అనేక మార్లు అధికారులకు వినతిపత్రాన్ని ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఎ లకు పేస్కేలు అమలు చేయాలని, విఆర్ఓలుగా, రికార్డ్ అసిస్టెంట్ లుగా ప్రమోషన్స్ కలిపించాలని, ఏళ్ల తరబడి నామినిలుగా పనిచేస్తున్న వారికి విఆర్ఎ లుగా నియమించాలని, అటెండర్ మరియు నైట్ వచ్మెన్ లకు ప్రమోషన్ కోటను 20 శాతం నుండి 70 శాతం పెంచాలని, అక్రమ డ్యూటీలు రద్దు చెయ్యాలి, రీ సర్వే పేరుతో ఇతర గ్రామాలకు డ్యూటీ రద్దు చేయాలని, రెవెన్యూ శాఖ లో ఖాళీగా ఉన్న విఆర్ఓ, రికార్డ్ అసిస్టెంట్ అటెండర్, నెట్ వాచిమెన్ లు, పోస్టులు విఆర్ఎ ల ద్వారా నియామకం చెయ్యాలని, ప్రభుత్వం ఎటువంటి నోటిఫికేషన్ విడుదల చెయ్యకూడదాని, విఆర్ఎలకు అన్యాయం చెయ్యకుడదని వారు కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ ఆర్డిఓ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కొరకు ఏవో అప్పలస్వామి కి వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించి మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని సమస్యలు పరిష్కారం చేయడం కొరకు మా వంతు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం, రామకృష్ణ నీలకంఠం, కృష్ణంరాజు, సత్తిబాబు, అప్పారావు, సదరు జిల్లా వీఆర్ఏలు పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతం

*పాడేరు మండలంలో రైతుల సమస్యలపై ముఖాముఖి*

*ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఎ పిఓ శ్రీపూజ*

**పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త**



పాడేరు మండలంలో రైతుల సమస్యలపై ముఖాముఖి కార్యమంలో పాల్గొన్న ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఎ పిఓ శ్రీపూజ గిరిజన ప్రాంత రైతుల సంక్షేమం లక్ష్యంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం పాడేరు మండలంలో విజయవంతంగా జరిగింది. స్థానిక తుంపాడ రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా తీసుకోవాల్సిన పంట జాగ్రత్తలు, కొత్త రకాల విత్తనాల వినియోగంపై వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాల గురించి, వాటిని పొందే విధానం గురించి పూర్తి వివరాలను తెలియజేశారు. ఎరువులు, పురుగు మందుల సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేందుకు తోడ్పడే సేంద్రీయ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రైతులు, తమ ప్రాంతంలో ఉన్న నీటిపారుదల సమస్యలు, పంటలకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం వంటి ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తుంపాడ రైతు సేవా కేంద్రం అధికారి మాట్లాడుతూ రైతుల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం రైతులకు, అధికారులకు మధ్య మంచి వారధిగా నిలిచిందని పేర్కొన్నారు.

## జిల్లాలో 10 టైప్ ఫోర్ కేజీబీవీలు..!

**కేజీబీవీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. స్వామి నాయుడు**

**కొయ్యూరు, నవంబర్ 23, ప్రభాతవార్త**



జిల్లాలో 10 టైప్ ఫోర్ కేజీబీవీ భవనాలను నిర్మిస్తున్నట్టు కేజీబీవీ అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డా. స్వామి నాయుడు తెలిపారు. సోమవారం మండలానికి విచ్చేసిన ఆయన మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఒక్కో టైప్ ఫోర్ కేజీబీవీకి రూ. 2.25 కోట్ల చొప్పున జిల్లాలో పది మంజూరైనట్టు ఆయన వివరించారు. ఇందులో పాడేరు, అరకు కేజీబీవీ లను ఇప్పటికే ప్రారంభించినట్టు ఆయన వివరించారు. ప్రస్తుతం కొయ్యూరు, సీలేరు, పెదబయలు చింతపల్లి, తదితర ఎనిమిది చోట్ల నిర్మాణాలలో ఉన్నాయని ఆయన తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ కల్లా వాటిని ప్రారంభించనున్నట్టు ఆయన వివరించారు. ఈ టైప్ 4 కేజీబీవీ లలో 9,10 ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లోని విద్యార్థులు ఒక్కో క్లాస్కు 25 మంది విద్యార్థులు చొప్పున మొత్తం 100 మందికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రపాలెం కేజీబీవీలో అనుమానాస్పదంగా ప్రక్క గదిలో ఉన్నటువంటి 15 బస్తాల బియ్యంపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేస్తూ, పూర్తి వివరాలు విచారణలో కనుగొంటానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## అగ్నివీర్‌కు జిల్లా నుండి గిరిజన విద్యార్థి ఎంపిక

**రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా నుండి అగ్నివీర్ కు ఒకే గిరిజన విద్యార్థి ఎంపిక కావడం జరిగింది. రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి రాయి కన్నారెడ్డి పెద్దాపురంలో డిగ్రీ చదువుతూ జూన్ నెలలో అగ్నివీర్ కు పరీక్షలను వ్రాసాడు. అగస్టు నెలలో కాకినాడలో జరిగిన అన్ని ఈవెంట్లు గెలుపొండటం, ధ్రువపత్రాలు కూడా పరిశీలన జరిగిందని తండ్రి, ఉపాధ్యాయుడు మంగారెడ్డి తెలిపారు. నవంబరు 22 తేదీన ఎంపికైనట్లు కళాశాలకు ఆర్డర్ వచ్చిందని విద్యార్థి కన్నారెడ్డి తెలిపారు. వైజాగ్ జోన్ లో 1,600 మంది ఎంపిక కాగా, అల్లూరి జిల్లా నుండి ఒక్కరే ఎంపిక కావడం విశేషం. వచ్చే నెల 10 తేదీన ఆరు నెలలు శిక్షణకు బెంగుళూరులో వెళుతున్నాడు. అగ్నివీర్ కు ఎంపికైన విద్యార్థిని సర్పంచ్ కోండ్ల సూరిబాబు, మాజీ సర్పంచ్ కొచ్చా భద్రం, జనసేన మండల యువజన అధ్యక్షులు కొచ్చా లోకేష్, పలువురు అభినందించారు.

## స్వామియే.. శరణం అయ్యప్ప..!

**కొయ్యూరులో కోలాహలంగా అయ్యప్ప భక్తుల విరుముడులు**

**కొయ్యూరు నవంబర్ 24 ప్రభాతవార్త**



మండలంలోని రాజేంద్ర పాలెంలో గణేష్ యూత్ ఆధ్వర్యం లో 18 మంది అయ్యప్ప భక్తులు దీక్షలు తీసుకోని నేటికీ నలుబది రోజులు పూర్తి చేసుకొని సోమ వారం విరుముళ్లు కట్టుకొని శబరి మలైకు బయలు దేరారు. కార్తీక మాసంలో మాలలు వేయటం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అలాగే ప్రతి వారిలో మంచి భక్తి భావన కలిగి ఉంటారని రాజేష్, అంజి లోవరాజు, గురు స్వామీలు తెలిపారు.

## గింజర్తిలో రైతన్న మీకోసం కార్యక్రమం

**రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త**



గింజర్తి గ్రామంలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమం సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. పంచసూత్రాలను ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు రైతులకు చదివి వివరించారు. భూసార పరిరక్షణకు రబీ సాగుగా మినుములు, నువ్వులు ఇవ్వడం జరుగుతుందని ఏ. ఓ. చక్రధర్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అగూరి సుబ్బలక్ష్మీ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. ఓ చక్రధర్, పంచాయితీ కార్యదర్శి బాలురెడ్డి, సచివాలయ ఉద్యోగులు తరుణ్, రామలక్ష్మి, చినబాబు, రాజేశ్వరి, ఇన్ ఛార్జి వీఆర్వో సూర్యకాంతం పాల్గొన్నారు.

## కొయ్యూరు మండల సమస్యల పరిష్కారంపై ఆర్డీఓ సమీక్ష

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: ఆర్డీఓ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు**

**పాడేరు,నవంబర్24, ప్రభాతవార్త:**



కొయ్యూరు మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు పాడేరు డివిజన్ ఆర్డీఓ ఎం.వి.ఎస్. లోకేశ్వరరావు సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసీల్దార్, రెవెన్యూ, సర్వే సిబ్బంది, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్షలో ముఖ్యంగా రెవెన్యూ, రీసర్వే పనులు, మీ కోసం గ్రీవెన్సులు, సివిల్ సప్లై అంశాలు, జాతీయ రహదారి 516 ఈ భూసేకరణ సమస్యలు, మరియు ఆర్ ఓ ఎఫ్ అర్ పట్టాల జారీకి సంబంధించిన పెండింగ్ సమస్యలపై ఆర్డీఓ లోకేశ్వరరావు లోతుగా చర్చించారు. ఈ పెండింగ్ అంశాలన్నింటినీ సత్వరం పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, సరిగా పనిచేయని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ తీవ్రంగా హెచ్చరించారు.

## మండల బారత ఆదివాసీ పార్టీ ఇన్‌ఛార్జిగా స్వామిరెడ్డి

**రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం బారత ఆదివాసీ పార్టీ ఇన్చార్జిగా గడుఓకుర్తి పంచాయితీ చీడిపాలెం గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి స్వామిరెడ్డిని సోమవారం ఆగ్రామంలో సమావేశం నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందని మద్దేటి అంజిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీప్రాంతంలో జీ. వో నెంబర్ 3 రద్దు కావడంతో కనీస ఉద్యోగ రిజర్వేషన్ ల్లో గిరిజనులు ప్రాదాన్యత లేదన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనుల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన ఐ. టి. డి. ఏ లో ఏళ్ల తరబడి పాతుకు పోయిన ఉద్యోగులు వల్ల గిరిజనులకు వచ్చే సబ్సిటీ పథకాలపై సమాచారం గిరిజన గ్రామాలకు చేరడం లేదన్నారు. జీవో నెంబర్. 3 రద్దు, గిరిజనులకు అందాల్సిన పదకాలు తెలియకుండా ఉంటున్నా, ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఐ. టి. డి ఏ తోబాటు కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు ఉద్యోగ విరమణ వరకూ వారసత్వంగా వ్రాసి ఇచ్చారో జిల్లా కలెక్టర్, ఐ. టి డి. ఏ ప్రాజెక్ట్ అధికారి పరిశీలన చేయాలన్నారు. రంపచోడవరం కేంద్రంలో గిరిజన నిరుద్యోగులు కోసం ఏర్పాటు చేసిన ఎంప్లాయిమెంట్ ఆఫీస్ కొనసాగుతుందా అని ప్రశ్నించారు. గిరిజనులకు అన్యాయం జరుగు తుంటే ప్రతిపక్ష పార్టీ వారు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈకార్యక్రమంలో భారత్ ఆదివాసి పార్టీ ఇన్చార్జి మద్దేటి అంజిరెడ్డి, రంపచోడవరం మండల అధ్యక్షులు పండా కృష్ణమూర్తి, గంగవరం మండలం అధ్యక్షులు కుంజం తమ్మన్నదొర, వైరామవరం మండల అధ్యక్షుడు కురసం సత్యనారాయణ దొర, మారేడుమిల్లి మండల అధ్యక్షులు బలిజ చిన్నారెడ్డి, దేవీపట్నం మండల అధ్యక్షుడు సి. హెచ్. విద్యాసాగర్ దొర, గంగవరం మండలం ఇన్చార్జి ఎస్. బాబురావు అడ్డతీగల మండల ఇన్చార్జి సారపు రెడ్డి అబ్బాయిరెడ్డి, ఆదివాసి విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు కత్రం రామదాసు దొర, చీడిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రశంసలు

**రాజవొమ్మంగి, నవంబరు 24, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడంపై సోమవారం పాఠశాలలో ఇన్ ఛార్జి హెచ్. యం జంపా రాంబాబు అధ్యక్షతన అభినందన కార్యక్రమం జరిగింది. ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు వాసా నదీప్, కోట జానకిరామ్, కోపూరి రవికుమార్ ఎంపిక కావడం జరిగిందని యం. ఇ. ఓ కె. వి. వి సత్యనారాయణదొర తెలిపారు. 23 తేదీన ముసురుమిల్లిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని యం. ఇ. ఓ అన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు మైలబోయిన రాంబాబు, జారగడ్డ చిట్టిబాబులను యం. ఇ. ఓ లు అభినందించారు. గిరిజన విద్యా స్ఫూర్తిగా రాష్ట్ర పోటీలకు వెళుతున్న ముగ్గురుకి రూ. 5 వేలు విలువైన నూతన వస్త్రాలను యం. ఇ. ఓ కె. వి. వి సత్యనారాయణదొర అందించారు. ఈకార్యక్రమంలో యం.ఇ. ఓ. 1 కె. వి. వి సత్యనారాయణ దొర, యం. ఇ. ఓ. 2 సూరయ్యరెడ్డి, ఇన్ ఛార్జి హెచ్. యం జంపా రాంబాబు, సి.ఆర్పీ డి. శ్రీనివాస్, సతీష్, మంగరాజు, వార్డెన్ కోపూరి రాజబాబు, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, చిన్నబ్బాయి, కృష్ణ, వెంకటరెడ్డి, సుజనదొర, వెంకటరమణ, బాలచైతన్య, మునిబాబు, కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి సూచనలు

**మోతుగూడెం, ప్రభాతవార్త**



తులసిపాకల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నకు చెందిన మెడికల్ ఆఫీసర్ డా. ఎస్. ఉదయ్ కుమార్ రెడ్డి లక్కవరం ఈయమ ఆర్ ఎస్, స్కూల్ మరియు తులసపాక ఏహెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలను సోమవారంనాడు సందర్శిం చారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలోని కిచెన్ రూమ్ కూరగాయల నిల్వగది తాగునీటి శుభ్రత టాయిలెట్స్ పరిశుభ్రత పాఠశాల పరిసరాల పరిశుభ్రత మిడ్ డే మీల్ నిర్వహణ హ్యాండ్‌వాషింగ్ స్టేషన్లు చెత్తపరిష్కరణ విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన సూచనలు సంబంధిత సిబ్బందికి అందజేశారు విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమం నిర్వహించారు, శీతకాలంలో ఎక్కువగా కనిపించే స్కిన్ జలుబు, దగ్గు వైరల్ జ్వరాలు మలేరియా డెంగ్యూ కండువులు పుట్టే సమస్యలు వంటి వ్యాధుల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. జలుబుదగ్గు ఉన్నప్పుడు వెచ్చని నీరు తరచుగా తాగాలని తేలికైనసూపులు వేడి ఆహారం తీసుకోవాలని పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తినాలి చల్లని పదార్థాలు, ఐస్ క్రీములు, చల్లని నీరు నివారించాలని చర్మ సంబందిత నివారణకై తదితర వ్యాదులు బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా విద్యార్థులకు అవగాహనకల్పించారు ఆరోగ్య సమస్యలు ఉంటే హెల్త్ అసిస్టెంట్ కి తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఆరోగ్య శాఖ తరపున కే.గంగరాజు (ఎంపిహెచ్ ఎస్) కే.లతాశ్రీ ఎంఎల్ హెచ్పి బి. అంజిబాబు (హెల్త్ అసిస్టెంట్), ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/24/2025 11:54 PM Page 1



## మేరా యువ భారత్, యూనిట్ మార్చ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి నవంబర్ 24 ప్రభాతవార్త



నియోజకవర్గం అచ్చుతాపురంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర యువజన సర్వీసులు యువజన శాఖ ఆధ్వర్యంలో మేరా యువభారత్ అనే అంశంపై సోమవారం నిర్వహించిన యూనిట్ మార్చ్ లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పారిశ్రామిక కేంద్రముగా నిత్యం అభివృద్ధి చెందుతున్న అచ్చుతాపురంలోని భారత్ తొలి ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన యూనిట్ మార్చిలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో సంస్థలను విలీనం చేయడంలో పటేల్ ముఖ్య భూముఖ పోషించారన్నారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం యువతలో నైపుణ్య మానసిక శారీరక నైపుణ్యాలను పొందించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నియమాలను తెలియజేస్తున్న పట్టణ ఎస్సై సావిత్రి..

### పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను ఎక్కించుకోకూడదు

ఎలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త



పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఆటో డ్రైవర్లతో సమావేశమైన పట్టణ ఎస్సై సావిత్రి. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు నియమ నిబంధనలను ఎస్ఐ సావిత్రి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై సావిత్రి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి విద్యార్థులను తరలించరాదని, నియమ నిబంధనలో తప్పకుండా పాటించాలని, ఆటోకి అటు ఇటువైపు బ్యాగులను బయటికి తగిలించకుండా ఆటో లోపలే ఉండేలా చూసుకోవాలని అలా ఎవరైనా బయటికి తగిలిస్తే వారిపై చర్యలు తీసుకుంటానని సూచించారు. ప్రతి ఒక్కరికి విధిగా లైసెన్సులు ఉండాలని ఆటో కి సంబంధించిన పత్రాలను అన్ని సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా తగు భద్రతను పాటించాలని వేగంగా ఆటోను నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఏవో ప్రకాష్, ఏ ఎస్ ఐ చెల్లారావు, హోంగార్డ్ లొట్ల మహేష్ బాబు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## బయ్యవరం గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న రూరల్ ఎస్సై ఉపేంద్ర..

ఎలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం గ్రామంలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన రూరల్ ఎస్సై ఉపేంద్ర. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై ఉపేంద్ర గ్రామస్తులతో మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాలతో పరవాడ డిఎస్పి, ఎలమంచిలి సెల్ఫ్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు ఆదేశాలతో గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, గంజాయి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియని వారు ఫోన్ చేసిన తమ బ్యాంకు సమాచారాన్ని పూర్తిగా తెలియజేయరాదని ఫోన్ లో ఎవరైనా బెదిరించిన అటువంటి వారిపై సమీప పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్త చట్టాలను రూపొందించారని వాటిని ఏపీ చట్టాలు ఏ ఏ పరిధిలోకి వస్తాయో గ్రామస్తులకు పూర్తిస్థాయిలో వివరించారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, భద్రత నియమాలు పాటించాలని గ్రామస్తులను కోరారు. గంజాయి సంబంధించి ఎవరైనా సేవించిన విక్రయించిన తమకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చే వారి వివరాలు గోపిక ఉంచుతామని అన్నారు. గ్రామసులందరూ కలిసికటుగా ఉంటే గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి స్వాముల మనోభావాలు దెబ్బతీనేలా మాట్లాడకూడదు... గణేష్ స్వామి, గోపీనాథ్...

ఎలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త



అయ్యప్ప స్వామి మాలధారులలో ఉన్న వారిని స్వాములను ఎవరు వారి మనోభావాలను దెబ్బ తీసేలా మాట్లాడకూడదని ఇలా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ఎస్సై సావిత్రి, సీఐ ధనంజయరావుకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, అయ్యప్ప స్వామి ఆలయం గురుస్వామి గణేష్ స్వామి మాట్లాడుతూ ఇటీవల స్వామి మాలలో ఉన్న వారిపై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని అయ్యప్ప స్వామి మాలధారులలో ఉన్న వారిని కించపరిచేలా మాట్లాడడం ఎంతవరకు సబుని, హిందూ దేశంలో ఉండి హిందూ మతాలను గౌరవించాలి తప్ప మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో గల స్వాములు పాల్గొన్నారు.

## ఫలించిన చర్చలు..తాత్కాలికంగా శాంతియుతం ఆందోళన వాయిదా..! స్పష్టం చేసిన మత్స్యకారులు..

నక్కపల్లి, ప్రభాతవార్త



బల్క్ (డ్రగ్స్) పార్క్ ను ప్రక్రియను రద్దు చేయాలని కోరుతూ మండలంలోని రాజయ్యపేట కేంద్రంగా మత్స్యకారులు చేపట్టిన శాంతియుత ఆందోళన తాత్కాలికంగా వాయిదా వేశారు. మత్స్యకారులు బల్క్ పార్క్ ను వ్యతిరేకిస్తూ 72 రోజులుగా చేస్తున్న శాంతియుత ఆందోళన విషయం తెలిసిందే.! బల్క్ డ్రగ్స్ పార్కు విషయంలో మత్స్యకారులు చేస్తున్న ఆందోళనపై స్పందించిన ప్రభుత్వం హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లు మత్స్యకారులను కమిటీగా ఏర్పడి ముందుకొస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల వద్దకు తీసుకెళ్లి సమస్యను తెలియజేసేటట్లు ఏర్పాటు చేస్తామని ,ముందుకు రావాలని పలుమార్లు చెప్పిన విషయం తెలిసినదే.! ముందుకు రాని మత్స్యకారులు పూర్తిస్థాయిలో ఆలోచించి కమిటీగా ఏర్పడితే మమ్మల్ని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్తామని రాష్ట్ర హోం మంత్రి అనిత చెప్పిన మీదట 62 మంది కమిటీ ఏర్పాటు అయింది. ఈ కమిటీ సభ్యులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం మాట్లాడారు. మీరు నా మనుషులు మీకు అన్యాయం చేయాలని ఆలోచన ఏనాడు లేదని నామీ దగ్గరికి వచ్చి మీ సమస్యలు తెలుసుకుందామని ఆ విషయాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అని అనుకుంటే కొంతమంది మాటలు నమ్మి అపోహలు మానుకోవాలని, అయినప్పటికీ నేను బాధ పడలేదని, ఎందుకంటే మీ మనిషిని మీరు నా మనుషులు కనుక ఆలోచించాని వారితో మాట్లాడే సందర్భంలో అన్నారు. ఐదే కాకుండా ఏర్పడిన కమిటీ సభ్యులు ఎప్పటి లాగానే ముఖ్యమంత్రి వద్దకు వెళ్లేటప్పుడు కూడా శాంతియుతంగా వ్యవహరిస్తే పర్యాలేదని అక్కడ కూడా ఎవరో చెప్పిన మాటలకు ఆందోళన చేస్తామని మాట్లాడితే ముఖ్యమంత్రి వద్ద ఇబ్బందులు పడాల్సి వస్తుందని ,అటువంటి పరిస్థితిలు ఎదురుకాకుండా ఆలోచించి వెళ్లేందుకు సిద్ధం అవ్వాలని కోరారు. హోం మంత్రి అనిత మాటలకు తలొగ్గిన మత్స్యకారులు సిద్ధమయ్యారు. చర్చలు ఫలించడంతో ముఖ్యమంత్రి వద్దకు వెళ్లేందుకు అంగీకరించిన మత్స్యకారులు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, సీఐ జూలెబ్బ మురళి లకు జెడ్పిటిసి గోసల కాసులమ్మ, స్వామి, పిక్కి తాతీలు, గంగరాజు, కొండరావు,స్వామి, ఎరిపల్లి నగేష్, మహేష్, కృష్ణ లు కలిసి వ్రాత పూర్వకంగా వినతిపత్రం అందజేశారు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి వచ్చిన తర్వాత చర్చలు మత్స్యకారులకు అనుకూలంగా జరగకపోతే మళ్లీ యధావిధిగా ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా అధికారులకు తెలియజేశారు. హోం మంత్రి అనిత మత్స్యకారులతో చర్చించిన సందర్భంలో ఆర్డీవో వివి రమణ, నర్సీపట్నం డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్‌లో చోడవరం విద్యార్థులు పథకాల పంట

### కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటిన మొల్లు హరికృష్ణ

చోడవరం, నవంబరు 24, ప్రభాతవార్త




ఈ నెల 23 న జరిగిన 1వ రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ 2025 హేమంత్ కరాటే కుంగ్ ఫు కిక్ బాక్సింగ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం 7వ రోడ్డు జంక్షన్ వైయస్సార్ కళ్యాణ మండపంలో పోటీలు నిర్వహించారు. కిక్ బాక్సింగ్ లో చొడవరంనికి చెందిన ఏం హరి కృష్ణ 80 కేజీల కేటగిరి విభాగంలో లో గోల్డ్ మెడల్స్, ఆలూరి జిల్లా కు చెందిన, వంతాల, బాలేష్, కిక్ బాక్సింగ్ లో 58 కేజీల విభాగంలోగోల్డ్ మెడల్స్, పాడేరు డిగ్రీ కళాశాల స్టూడెంట్ ఉల్లి చరణ్ 50 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్స్, అలాగే తామర్ల రమేష్ బాబు సబ్బవరంలో చదువుతున్నా విద్యార్థి కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించారు. ప్రత్యర్థులు ఎంత తెలివిగా ఆడిన వారినీ మట్టికరిపిస్తూ ఛాంపియన్స్‌గా నిలుస్తున్నారు. ఒకే శిక్షణ కేంద్రం నుంచి 4 బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కిక్ బాక్సింగ్ శిక్షకులు చొడవరం కోచ్,షేక్ హుస్సేన్, అల్లూరి జిల్లా కోచ్ నందక దోర, రామారావు సోమవారం మాట్లాడుతూ అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పోటిపడి బంగారు సాధించి దేశ గౌరవాన్ని పెంచే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఒలంపిక్స్‌లో కూడా తమ విద్యార్థులు సత్తా చాటే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తమ అకాడమీ నుంచి 20మంది స్టూడెంట్ ను తయారు చేశామన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమంలో కంబాల

నక్కపల్లి, ప్రభాతవార్త




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేట్ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు మండలంలోని ఉద్దండ పురం లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి లు ఉన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు పొడగట్ల పాపారావు ,సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు లతోపాటు పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఎన్నికైన రామకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల హాకీ పోటీలు.!

నక్కపల్లి,ప్రభాతవార్త





మండల కేంద్రంలో మూడు రోజులపాటు జరిగిన అండర్ 19 అంతర జిల్లాల హాకి పోటీలు సోమవారం తో విజయవంతం గా ముగిసాయి. ఈ కార్యక్రమానికి హాజరైన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, వైస్ ఎంపిపి వీసం నానాజీల చేతుల మీదుగా హాకీ రాష్ట్రస్థాయి పరిశీలకులు రవి రాజు, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పుష్పలతల ఆధ్వర్యంలో గెలుపొందిన విద్యార్థులకు కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరావు. రాంబాబు, ఉమా, తరుణ్ వివిధ కళాశాల పిడి లు,బియస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, చిన్న అప్పారావు, కొల్నాటి తాతాజీ, వీసం రాజు, మేడేటి శంకర్,రామచంద్రరావు, రాంబాబు, నానాజీ తదితరులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన బాలికల విభాగంలో ఈస్ట్ గోదావరివిశాఖపట్నం తలపడగా 21తో ఈస్ట్ గోదావరి విజయం ప్రధమ స్థానం పొందగా ద్వితీయ స్థాన విశాఖపట్నం సాధించింది. తృతీయ స్థానానికి అనంతపురం చిత్తూరు తలపడగా 21తో విజయం సాధించి అనంతపురం తృతీయ స్థానం సాధించింది. బాలురు విభాగం లో నెల్లూరు ఈస్ట్ గోదావరి తలపడగా 30 తో నెల్లూరు విజయం సాధించి ప్రధమ స్థానం పొందగా, ఈస్ట్ గోదావరి ద్వితీయ స్థానం సాధించింది. స్థానానికి విశాఖపట్నం కడప తలపడగా 20 తో విశాఖపట్నం తృతీయ స్థానం సాధించింది. వీరిని రామకృష్ణ తో పలువురు అభినందించారు.

## జి కొత్తూరు గ్రామంలో చింతకాయల విజయ్ పుట్టిన రోజు వేడుకలు

గొలుగొండ నవంబర్ 24, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టినరోజు వేడుకలను గుండుపాల కొత్తూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ రవి వర్మ, నర్సీపట్నం కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, గోవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను గ్రామ మహిళలు కట్ చేసి విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చోద్యం కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ గోపి జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల సీతరామమూర్తి గింజర్తి మాజీ సర్పంచ్ గెడ్డం సత్యనారాయణ, కె ఎల్లవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకుడు కె. కృష్ణ జి కొత్తూరు సీనియర్ నాయకులు కొరుప్రోలు గోవింద, మహిళలు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు భారీగా హాజరయ్యారు.

## దేశానికి అన్నదాత సేవలు చాలా అవసరం

### రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి

పాయకరావుపేట,నవంబర్ 24,ప్రభాతవార్త



మానవాళికి పట్టెడన్నం పెట్టడం కోసం ఆరుగాలం శ్రమిస్తు న్నఅన్నదాతల సేవలు దేశానికి చాలా అవసరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉద్ఘటించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించి నరైతన్న మీకోసం రైతు వారోత్సవాలలో భాగంగా మండలంలోని పెద రామభద్ర పురంలో సోమవారం ఆమె రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హోమ్ మంత్రి అనిత మండల వ్యవసాయ విభాగం అధికారులు, ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆ గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఆ తర్వాత ఆమె గ్రామంలోని రైతులతో ముఖాముఖీ మాట్లాడిన మీదట వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుకు అండగా ఉంటుందన్నారు. అశేష ప్రజానీకానికి అన్నం పెట్టే రైతన్న దేశానికి వెన్నుముకగా నిలుస్తున్నా రని అంటూ ఆమె అన్నదాతను రారాజుగా అభివర్ణించారు. రామభద్రపురం గ్రామంలోని రైతన్నలు వినూత్న పద్ధతుల్లో వ్యవసాయం చేయడం అభినందనీయ మన్నారు. రామభద్రపురం గ్రామం ఎరువులు వినియోగించని గ్రామంగా నిలుస్తుండటం గర్వకారణ మన్నారు. తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఇంచార్జ్ సహాయ సంచాలకులు ఉమా ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు ఆదినారాయణ, సౌజన్య, వ్యవసాయ విస్తరణ అధికారులు సహా పలు ప్రభుత్వ విభాగాల అధికారుల ఆధ్వర్యంలో జరిగి నఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవ ర్గకన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులు పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ సభ్యులు పల్లా విలియం కేరి,మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవరపు సత్యనారాయణ, వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు, మజ్జురి నారాయణరావు, దేవవరపు ఆనంద్, కూరం దాసు నూకరాజు, గ్రామశాఖ నాయకులు కలిగట్ల శ్రీనివాసరావు సహా ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.



## సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమ్స్,మెయిన్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్

### 26 తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి: డిడి పరిమళ

పాడేరు, నవంబర్ 24, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్ కోసం అర్హులైన ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు పరిమళ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. డిగ్రీ పూర్తి చేసిన ఎస్టీ అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, రెండు పాస్ ఫోటోలు, విద్య, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డ్ మరియు ఇతర జిరాక్స్ కాపీలతో ఆన్లైన్లో దరఖాస్తులను సమర్పించాలనీ డి డి తెలిపారు. విజయవాడ (40), తిరుపతి (40), విశాఖపట్నం (20) కేంద్రాల్లో గిరిజన విద్యార్థులకు మొత్తం 100 సీట్లు కేటాయించడం జరిగిందనీ డిడి పరిమళ పేర్కొన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ/ 8 లక్షల లోపు ఉండాలనీ.రెగ్యులర్ డిగ్రీ అర్హత తప్పనిసరి. ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించడానికి ఈ నెల 26 తేదీ లోగా దరఖాస్తు చేయాలన్నారు.. ఈ నెల 27 నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చనీ ఈ నెల 30న దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. స్క్రీనింగ్ టెస్టో ఎంపికైన అభ్యర్థులకు డిసెంబర్ 10వ తేదీ నుండి కోచింగ్ తరగతులు ప్రారంభకానున్నాయని అర్హత మరియు ఆసక్తి ఉన్న గిరిజన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖపాడేరు డిప్యూటీ డైరెక్టర్ పి.బి.కె. పరిమళ కోరారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లై చేయాలనీ కమ్యూనిటీ సర్టిఫికేట్, విద్యా సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటో అప్లోడ్ చేయాలన్నారు.కావున గిరిజన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనవలసినదిగా డిడి పరిమళ పిలుపు నిచ్చారు.

## మూడు కుటుంబాలకు ఆర్ధికసాయం

### టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర

అనంతగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలం పరిధిలోగల జీనబాడు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రైవాడ జలాశయంలో ఆదివారం నాటు పడవ బోల్తాపడిన ఘటన ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరు గల్లంతైన విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు సోమవారం జినాబాడు వెళ్లి, మూడు కుటుంబాలను పరామర్శించారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర కుటుంబాలను కలిసి ఓదార్చారు. ప్రమాదంపై ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి, మూడు కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం మృతుడు గంజాయి జీవన్ కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గల్లంత్తైన గాలి అప్పలరాజు, డి. రమేష్ కుటుంబాలకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు జంప్రాంగి.దేముడు బిడ్డ.లక్ష్మణరావు స్టేట్ ఎస్.సి.సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.నిర్మల డీ.నూకరాజు కే.చంటి కె.గణేష్ గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## సాయంలో దాతలు.. సందడిలో నేతలు..!

### వీరికి అంతా మానవత్వం.. వారిలో అంతా రాజకీయం

కొయ్యూరు నవంబర్ 24 ప్రభాతవార్త



మానవతా దృక్పథంతో సేవ కోసం కొంతమంది దాతలు పాకులాడుతుండగా,రాజకీయ ఉనికికోసం స్వార్థపూరిత స్వభావాలతో కొంత మంది నేతలు సందడి చేస్తున్నారు. మండలంలో ఇటీవల జరిగిన కొన్ని యాదృచ్ఛిక సంఘటనలే ఇందుకు ఉదాహరణ. ఇటీవల మండలంలోని మూలపేట పంచాయితీ, కొండసంత గ్రామానికి చెందిన మునోజీ అనిత లక్ష్మి (14) అనే బాలిక కుటుంబ సభ్యులందరినీ పోగొట్టుకొని అనాథ గా మిగిలిన విషయమై పత్రికలలో ప్రముఖంగా ప్రచురితమయింది. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు కనీసం రొట్టె, పాలు అందించలేని ఈ నేతలు పత్రికా ప్రకటనలు మాత్రం గట్టిగానే గుప్పించారు. ఈ విధంగా ఉచితంగా తమ ఉనికిని చాటుకున్న కొంతమంది రాజకీయ నేతలు, అనాథ బాలిక ఉదాంతంపై ఎందుకు స్పందించలేకపోయారనేది స్థానికంగా చర్చనీయాశమైంది. దీనికి కారణం ఉచిత పబ్లిసిటీయే నని, నిజంగా వీరికి ప్రజలపై ఏమాత్రం ప్రేమానురాగాలు లేవని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## రైవాడ జలాశయంలో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు

అనంతగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని జినబాడు పంచాయితీ రైవాడ జలాశయంలోని ఆదివారం నాటు పడవ బోల్తా పడిన ఘటనలో ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. వీరి కోసం స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా గంజాయి జీవన్ నీట మునిగి మృత్యవాత పడ్డాడు. గంజాయి జీవన్ మృతదేహాన్ని ఆదివారం వెలికి తీశారు. అయితే గాలి అప్పలరాజు, డేబర రమేష్ ఆచూకీ లభ్యం కాలేదు. సోమవారం ఉదయం నుంచి వారి ఆచూకీకోసం ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. సోమవారం జినబడు చేరుకున్న డీఎస్పీ షెహబాజ్ అహ్మద్, అరకు సీఐ హిమగిరి, తహశీల్దారు వీరభద్రచారి, అనంతగిరి, దుంబ్రిగుడ ఎస్ఐలు శ్రీనివాసరావు, పాపి నాయుడు పర్యవేక్షణలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అయితే సాయింత్ర అయిన ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టనున్నారు. రెవిన్యూ, పోలీస్ శాఖ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన కొణిదెల నాగబాబు

ఎలమంచిలి నవంబర్ 24 ప్రభాతవార్త



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు కోళ్లపాటి సన్యాసిరావు పాముకాటుకు అకాల మరణం సంభవించడంతో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు చేతులమీదుగా మృతిని భార్యకు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. మృతిని భార్య లక్ష్మి జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ కొఠారు నరేష్, కే నగేష్, కే శ్యామ్ పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు భవనాల నిర్మాణం..21కోట్ల మంజూరు ఎమ్మెల్యే కేఎస్ఎన్


చోడవరం, నవంబర్ 24, ప్రభాతవార్త



గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మంజూరైన చోడవరం జిల్లా కోర్టు భవనాల నిర్మాణ పనులు త్వరలో పునః ప్రారంభిస్తామని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చెప్పారు. సోమవారం సాయంత్రం ఆయన స్థానిక న్యాయవాదులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోర్టులో భవనానికి 19 కోట్ల 54 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, అప్పట్లో టెండర్లు పిలిచి పనులు కూడా ప్రారంభించిన తర్వాత తొలి దశలో నిర్మాణాలు జరిగి వివిధ కారణాలు మూలంగా పనులను నిలిచిపోయాయని తెలిపారు. గత ఆరు ఏడు సంవత్సరాలుగా ఈ పనులు ముందుకు సాగలేదని చెప్పారు. దీంతో మరల మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిధులు తిరిగి మంజూరు చేయించామని ఇప్పుడు 21 కోట్ల 18 లక్షల రూపాయలు మంజూరయ్యా న్నారు. ఆధునిక అంగులతో అన్ని సదుపాయాలతో ఏడియం కోర్టు, పిడిఏం కోర్టు, సబ్ కోర్టు, జిల్లా కోర్టు భవనాలు పూర్తిచేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. న్యాయమూర్తులకు న్యాయవాదులకు కక్షి దారులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను న్యాయవాద సత్కరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు కే వెంకట్రావు, టిడిపి స్టేట్ లీగల్ సెల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, చీపురుపల్లి సూర్యనారాయణ, కొల్లి శ్రీను, మాజీ ఏపిపి కృష్ణవేణి, కొల్లి శ్రీనివాసరావు, వేచలపు వెంకటరావు, భూపతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో అర్జీలను సేకరిస్తున్న ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, నవంబర్ 24, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజల నుండి అర్జీలను సేకరిస్తున్న రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులు తెలిపే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతం చేయాలి

మెళియాపుట్టి, నవంబర్ 24 ప్రభాతవార్త:

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం మెళియాపుట్టి మండలంలో 24 నుండి 29వ తేదీ వరకు అన్ని రైతు సేవ కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆధ్వర్యంలో జరుగుతుందని మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ ఉద్యాన సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ పశుసంవర్ధక సహాయకులు, గ్రామ ఇంజనీరింగ్ సహాయకులు, గ్రామ విద్యుత్ సహాయకుల, అభ్యుదయ రైతులు, నీటి సంఘ సభ్యులు. పిఏసిఎస్ మెంబర్స్ పాల్గొని ముందుగా రైతులకు ముఖ్యమంత్రి సందేశాన్ని తెలియజేస్తారు. ప్రతి మూడు రైతు కుటుంబాలను ఒక క్లస్టర్‌గా చేసుకొని ప్రభుత్వం తీసుకొచ్చిన 5 సూత్రాలను వివరంగా తెలియపరిచి, రైతుల వివరాలను ఏపీఏఐఎంఎస్ యాప్‌లో పొందుపరుస్తారు. అలాగే రైతులకు ఏపీఏఐఎంఎస్ యాప్ వినియోగం గురించి తెలియజేస్తారు. ప్రతిరోజు 90 కుటుంబాల వివరాలను యాప్‌లో పొందుపర్చడం జరుగుతుందని తెలియజేశారు. తదుపరి తేదీ 30 నుండి 2వ తేదీ వరకు రైతులను సేకరించిన వివరాలను కంపల్ చేసుకుని మూడవ తేదీన వర్క్ షాప్ తయారు చేసి రానున్న ఖరీఫ్, రబీ 2025-26 అలాగే రబీ 2025కి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు. కాబట్టి రైతన్న మీకోసం కార్యక్రమానికి ప్రతి రైతులు కూడా సహకరించి విజయవంతం చేయాలని కోరారు.



## అయ్యప్ప స్వాములకు విరాళం

కంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త

అయ్యప్ప మాల వేసుకున్న స్వాములకు భక్తుడు గుమ్మడి రామదాస్ విరాళం అందజేశారు. మండలంలో అనేక సన్నిధానాల్లో ఉన్న స్వాములకు లక్ష రూపాయలు వరకు ఇప్పటికే విరాళం అందించిన గుమ్మడి రాందాస్ సోమవారం మండలంలో బొగాబెణి గ్రామంలో స్వాములకు 5000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అడక్కుండా సహాయం అందజేస్తున్న రామదాసు ఎంతో ఉదారత గల వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, బంగారు కురయ్య, గుమ్మడి వెంకటరావు, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గర్భాశయ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి

### -ప్రముఖ డాక్టర్ దానేటి శ్రీధర్ -భానోజీనాయుడు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

రణస్థలం, నవంబర్ 24 ప్రభాతవార్త



గర్భాశయ సమస్యలపై స్త్రీలు అవగాహన కలిగి ఉండాలని శ్రీకాకుళం టౌన్ ప్రముఖ డాక్టర్ దానేటి శ్రీధర్ సూచించారు. మండలంలోని రణస్థలంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ వ్యాధుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండి మెరుగైన వైద్యం పొందాలని కోరారు. ఇటువంటి మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వైద్యం కోసం వచ్చిన మహిళలకు ఆయన ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ శ్రీధర్‌ను భానోజీనాయుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహాదాసు రమణయ్య, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ, జనసేన నాయకులు సువ్వాడ రామారావు, కెల్లా హేమంత్, అప్పలనాయుడు, గొర్లె హరి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రణస్థలం, నవంబర్ 24 ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తనయుడు నడుకుదిటి తేజ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని వేల్పురాయి గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ పద్ధతులపై ఆయన వ్యవసాయాధికారులతో కలసి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నారని తెలిపారు. సోమవారం నుంచి ఈ నెల 29వరకు వ్యవసాయ అధికారులు ప్రతి రైతుల సమాచారాన్ని సేకరించడంతో పాటు, వ్యవసాయ పద్ధతులపై పలు ముఖ్య సూచనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి విజయ భాస్కర్, వేల్పురాయి, తిరుపతిపాలెం సర్పంచులు, బాలి శ్రీనివాసరావు, ఆకుల రవికుమార్, వెలిచేటి చిన మౌళి, తెదేపా సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, బాలి రామునాయుడు, కలిశెట్టి కన్నంనాయుడు, కోట్ల అప్పలనాయుడు, ఏర్నెని అప్పారావు, హరిదాసు శ్రీను, కోట్ల ఈశ్వరరావు,బాలి సత్యనారాయణ, చింతపల్లి గోవిందరావు, హరిదాసు జానికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మన ఊరే మన ఊపిరి కార్యక్రమం

నరసన్నపేట, నవంబర్ 24 ప్రభాతవార్త




మన ఊరే మన ఊపిరి అనే పేరుతో అపురూప ఆత్మీయ కలయిక ఉర్లాంలో ప్రైవేటు కల్యాణ మండపంలో జరిగింది. సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి, నడిమింటి అప్పలనాయుడు, ఆర్ధి వెంకట్రావు, తిరుపతి, ఈ విధంగా చాలామంది కృషితో ఈ ఆత్మీయ కలయిక సమావేశం గ్రాండ్‌గా జరిగిందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మన ఊరే మన ఊపిరి కార్యక్రమానికి బహ్రెయిన్ నుండి వచ్చిన ఆసిరియా ఇంతియాజ్, హైదరాబాద్ నుండి వచ్చిన శైలజ శ్రీనివాస్ ఈ రోజు మా జీవితంలో మరపురాని మధురానుభూతులు ఇచ్చిందని మీరు మళ్ళీ ఇటువంటి కార్యక్రమం ఎప్పుడు నిర్వహించినా కూడా మేము తప్పకుండా ఎక్కడ ఉన్నా సరే హాజరు అవుతాము అని చెప్పడం చాలా సంతోషం. అలాగే మీరు ఉర్లాంలో ఏ కార్యక్రమం చేసిన మా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యంగా అప్పలనాయుడు మాస్టారుకి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మీలాగే చాలా చాలా దూర ప్రాంతాలు నుండి ఇంకా చాలా మంది వచ్చి మన ఊరే మన ఊపిరి కార్యక్రమంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ గ్రామస్తులు హృదయ పూర్వక ధన్యవాదంలు తెలిపారు.

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

### వీడిన వివాహిత హత్య కేసు -సత్వరమే ఛేధించిన పోలీసులు -విలేకరుల సమావేశంలో టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు

సంతబొమ్మాళి, నవంబర్ 24 ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం నౌపడలో గుర్తు తెలియని వివాహిత మృతి కేసును పోలీసులు త్వరిత గతిన ఛేదించారు. కలకాలం తోడుంటానని చెప్పిన భర్తే చివరకు ఆమె పాలిట యముడై పథకం ప్రకారం హతమార్చాడు. ఈ కేసుకు సంబంధించి నౌపడ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు వివరాలు వెల్లడించారు. కట్టుకున్న వాడే కడతేర్చాడని డీఎస్పీ వివరాలు తెలిపారు. టెక్కలి మండలం కొండభీంపురం గ్రామానికి చెందిన దాసరి బాలకృష్ణతో నందిగామ మండలం శివరాంపురం గ్రామానికి చెందిన కొనారి పుష్పలతతో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. అన్యోన్యంగా ఉన్న ఈ దంపతులు గత మూడు సంవత్సరాలుగా కుటుంబంలో కలహాలు తలెత్తాయి. భర్త బాలకృష్ణ వ్యసనాలకు బానిసై భార్య పుష్పలతను అనుమానిస్తూ పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటూ తరచూ ఇరువురి మధ్య గొడవలు జరిగేవి. దీంతో భార్య పుష్పలత గ్రామ పెద్దలను సంప్రదించి భర్తపై ఫిర్యాదు చేయగా, గ్రామ పెద్దలు భర్తను మందలించి సరిగా కాపురం చేసుకోవాలని చెప్పి పంపివేశారు. అందరి ఎదుట తన భార్య అవమానించిందని భావించి ఆమెపై కక్ష పెంచుకొని చంపడానికి నిర్ణయించుకున్నాడు. భర్త పెట్టిన బాధలను భరించలేక అతని పుష్పలత తన పిల్లలను తీసుకుని వెళ్లిపోయి తన కన్నవారి ఇంట్లో ఉంచి నందిగాం గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకొని ఒంటరిగా ఉంటున్నది. భర్తపై మెయింటెనెన్స్ కేసు కూడా భార్య వేసింది. భార్యను చంపడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్న బాలకృష్ణకు ఈలోగా ఈనెల 20వ తేదీన భార్య పుష్పలత ఫోన్ చేసి పిల్లల గురించి మాట్లాడాలని అన్నది. బాలకృష్ణ ఇదే అవకా శంగా భావించి భార్య పుష్పలతను టెక్కలిలో కలుసుకున్నారు. ఎవరు లేని చోట మాట్లాడు కుందామని చెప్పి నమ్మించి అతని ద్విచక్ర వాహనం పైన భార్య పుష్పలతను ఎక్కించుకొని నౌపడ మూడు రోజుల జంక్షన్ సమీపంలో ఉన్న ముళ్ళ పొదల వద్ద తీసుకుని వెళ్లి ఆపాడు. అక్కడ మాట్లాడు తున్నట్లు నటించి తనతో తీసుకుని వచ్చిన వెదురు కర్రతో తల, ముఖంపై బలంగా కొట్టి చంపేశాడు. ఆ తర్వాత ఆమె సెల్ ఫోను, కర్రను అక్కడకు దగ్గరలోనే ముళ్ళపొదలో దాచిపెట్టి ద్విచక్ర వాహనం పైన బాలకృష్ణ వెళ్లిపోవడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. నౌపడ వీఆర్వో డి.జోగారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాసరి బాలకృష్ణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈయనతో పాటు టెక్కలి రూరల్ సీఐ శ్రీనివాసరావు, నౌపడ ఎస్సై నారాయణస్వామి ఉన్నారు.

## స్వయంభు శ్రీవరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కళాకారులకు సత్కారం

కొత్తూరు, నవంబరు 24 ప్రభాతవార్త



మండలంలోని కర్లేమ్మలో వెలసిన స్వయంభు శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం ఆలయ ధర్మకర్త గోగుల వరప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో మూడు జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు తమ సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం తరపున మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి సుమారు 200 మందికి దుస్తులతో సత్కారం చేశారు. అదనంగా దేవస్థానం తరపున సాంస్కృతిక కళాకారులకు చిన్న మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ బి.ఎ. మోహన్‌రావు (శ్రీకాకుళం), రణస్థలం మండలంలోని కోస్టా గ్రామ పంచాయతీ సర్పంచ్ పిసిని లక్ష్మణరావు, ఏ టు జెడ్ కాంట్రాక్టర్ రామారావు, సూర్య మాస్టారు (తమలాపురం గ్రామం), కలియుగ ఆంజనేయులు ఆర్.అప్పన్న బాబు, నంది అవార్డు గ్రహీత సిహెచ్. మోహిని, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు. శ్రీశ్రీ సూర్యకళ నాట్య మండలి, జానపద సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కొండేటి పార్వతీశం అధ్యక్షతన ఈ వేడుక ఘనంగా జరిగింది.

## సాంఘిక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా గడే అప్పలనాయుడు

సంతకవిటి, నవంబర్ 24 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర టీచర్స్ ఫోరం విజయనగరం ఆధ్వర్యంలో పోర్ట్ సిటీ స్కూల్‌లో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడిపల్లిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గడే అప్పలనాయుడు సాంఘిక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకోవడం జరిగింది. ఈయనకు రాష్ట్ర డిసోర్స్ పర్సన్‌గా జిల్లా రిసోర్స్ పర్సన్‌గా అనేక సంవత్సరాలుగా సేవలను అందించినందుకు గాను ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌టిఎఫ్ కార్యవర్గ సభ్యులు జిల్లాలో ఉన్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కింజరాపు హరివరప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

కోటబొమ్మాళి, నవంబర్ 24 ప్రభాతవార్త:



ఆత్మ నిర్భరభారత్ సంకల్ప అభియాన్ ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీలో భాగంగా టీడీపీ సీనియర్ నాయకులు కింజరాపు హరివరప్రసాద్‌ను నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం బిజెపి నాయకులు బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు, జిల్లా సెక్రెటరీ రాజేశ్వరి కలిసి కింజరాపు హరివర ప్రసాద్‌కు దుశ్శాలువతో సత్కరించడంతో పాటుగా ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అనే ముద్ర కలిగిన టీ కప్పును బహుకరించారు.



## కేశవరావు కుటుంబానికి ఎమ్మెల్సీ ఆర్థికసాయం

కవిటి, నవంబర్ 24 ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన పెద్ద కర్రివానిపాలెం గ్రామం వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త ఎం.కేశవరావు కుటుంబాన్ని, చిన్న కర్రివానిపాలెం గ్రామంలో చీకటి సీమరావు కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు పరామర్శించి వారి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్వర్గీయ కేశవరావు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చీకటి బోసు, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, వైసీపీ మత్స్యకార నాయకులు అర్జాల అప్పన్న సూర్ని రమేష్ పాల్గొన్నారు.

## చెకుముకి విజేతలకు అభినందనలు

కవిటి, నవంబర్ 24 ప్రభాతవార్త



ఇటీవల శ్రీకాకుళం బాలికోన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు పోటీలలో కవిటి మండలం మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 85 టీంలు పాల్గొన్న ఈ పోటీలలో మాణిక్యపురం విద్యార్థులు సాయికుమార్ బెహరా, సంతోష్ సాహు, హర్షవర్ధన్ సాహు బృందానికి 4వ బహుమతి వచ్చిందని ప్రధానోపాధ్యాయులు మజ్జి వైకుంఠరావు అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో సైన్స్ ఉపాధ్యాయులు జి.తిరుపతిరావు, పి.వేణుగోపాల్, ఎన్.రవి, లక్ష్మీబాల నాయక్, దున్న రవికుమార్, ఆర్.శైలజల కృషిని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు పంచసూత్రాల ద్వారా మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కంచిలి, నవంబర్ 24 ప్రభాతవార్త



వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు ఇంకా మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను అమలు చేయబోతున్నాం. వచ్చే నెల 3వ తేదీన ప్రతి ఆర్‌ఎస్‌కె పరిధిలో వర్క్‌షాపులు నిర్వహణ, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు, రైతులకు అవగాహన కార్యక్రమాల ప్రధాన అంశాలు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు, ఆక్వా, పాడి, పౌల్ట్రీ, గొర్రెల పెంపకందారులందరికీ అవగాహన కల్పించాలనే దిశా నిర్దేశం. రైతన్న మీకోసం కార్యక్రమాలను రైతు సేవా కేంద్రాల సిబ్బంది ముందుండి నడిపించాలి. ప్రతి రైతు సేవా కేంద్రంలో కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి. మండల టీడీపీ అధ్యక్షులు మాదిన రామారావు, హార్టికల్చర్ అసిస్టెంట్ యస్.గంగరాజు హార్టికల్చర్, షేక్ వలి వెటర్నరీ అసిస్టెంట్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆది దేవుని ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

సంతబొమ్మాళి, నవంబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో భక్తులు సహకారంతో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ సూర్య నారాయణ స్వామి ఆలయం కోసం కొండాల రామినాయుడు రూ.50వేలు విరాళం అందించారు. తన తండ్రి కొండాల గణపతి నాయుడు జ్ఞాపకార్థం తన వంతు ఆలయ నిర్మాణంలో భాగస్వాములయ్యారు. స్వర్గీయ గణపతి నాయుడు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందుండి నడిపేవారు. ఇలాంటి దాతలు ఉన్నంత వరకు ధర్మమైన భక్తి కార్యక్రమాలు చేయుటకు మాలాంటి వారికి చేయూత దొరుకుతుందని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పప్పు రాజు స్వామి అన్నారు. ఇలానే మరింత మంది భక్తులు ముందు కొచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని అయన పిలుపు నిచ్చారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణి చేసిన ఉపాధ్యాయులు

సంతబొమ్మాళి, నవంబర్ 24 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కానూరు ఆనందరావు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ ఉపాధ్యాయులు ప్రతి ఏటా నిరుపేద విద్యార్థులకు స్వంత నిధులు వెచ్చించి దుప్పట్లు అందిస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా 64మంది పేద విద్యార్థులను ఎంపిక చేసి వారికి దుప్పట్లు పంపిణి చేశారు. పిఎసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు, ఎంఈఓలు జలుమూరు చిన్నవాడు డి.అర్జున్‌రావు, పప్పు కృష్ణారావు, పాఠశాల కమిటీ చైర్మన్ చింతలపూడి అప్పన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగూరి రామారావు ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఉన్నత పాఠశాల విద్యార్థిని

కోటబొమ్మాళి, నవంబర్24 ప్రభాతవార్త:



కర్నూల్‌లో ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు జరిగిన అండర్ 17 కబడ్డీ పోటీలలో శ్రీకాకుళం జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించడంలో కీలక పాత్ర వహించిన ఎన్.గీతికకు ఆంధ్రప్రదేశ్ బాలికల జాతీయ కబడ్డీ జట్టులో స్థానం లభించింది. ఈమె ఈ నెల 24 నుంచి 28వరకు మహారాష్ట్రలోని కోకంతాన్‌లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటుందని నిర్వాహకులు తెలియజేశారు. గీతిక ప్రతిభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సి.హెచ్. వాసుదేవరావు, గణేష్,ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ బోయిన వెంకటరమణలు అభినందనలు తెలియజేశారు.

## దళితుల సాగు భూములకు వెంటనే పట్టాలివ్వాలి

### కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట దళితుల ధర్నా రీసర్వే చేసి న్యాయం చేస్తామని ఉప తహశీల్దార్ హామీ

కొత్తూరు, నవంబరు 24 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కుడుము గ్రామంలో దళితులు సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే సర్వే నిర్వహించి, వారికి పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట దళితులతో కలిసి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం అక్కడికి చేరుకున్న ఉప తహశీల్దార్ మురళీకృష్ణకు నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్, నాయకులు దీబారి సంజీవరావు, జగన్నాధం మాట్లాడుతూ కుడుము గ్రామంలో నిరుపేదలైన దళితులు ఎంతో కాలంగా భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటున్నారని తెలిపారు. సాగులో ఉన్న వారందరికీ వెంటనే సర్వే చేపట్టి, హద్దులు చూపించి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ఉప తహశీల్దార్ మురళీకృష్ణ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి, రీ సర్వే చేయించి అర్హులైన దళితులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు కుప్ప అప్పారావు, దిండి కృష్ణమూర్తి, కె.ఆదెమ్మ, కె.కాకమ్మ తదితరులు పాల్గొన్నారు.


## చెత్త సంపద కేంద్రం పరిశీలన

పాతపట్నం, నవంబర్ 24 ప్రభాతవార్త:




పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని డీఎల్‌పీఓ ఐవీ రమణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్తను సేకరించే సిబ్బంది తడి, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సంపద సృష్టి కేంద్రాల తొట్టెల్లో తడి చెత్త కుళ్ళబెట్టి వానపాములు వదిలి వర్మీ కంపోస్ట్ తయారు చేసుకోవడం ద్వారా పంచాయతీ ఆదాయం సృష్టించుకోవాలన్నారు. ఈ విషయపై సిబ్బందికి తగు సూచనలు ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ వి రామచంద్రరావు, డిప్యూటీ ఎంపీడీవో వానపల్లి రవీంద్ర, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### 'రైతన్న మీకోసం అన్నదాత సుఖీభవ'పై అవగాహన

కొత్తూరు, నవంబరు 24 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతన్న మీకోసం-అన్నదాత సుఖీభవ పథకాలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు ఈ సందర్భంగా వివరించారు. రాబోయే ఐదేళ్ల కాలంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రూపొందించిన ప్రణాళికలను రైతుల ముందు ఉంచారు. అన్నదాతలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సు పట్ల రైతుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపీటీసీ లోతుగడ్డ జయలక్ష్మి, తెదేపా నాయకులు లోతుగడ్డ జనార్దన్ రావు, శ్రీకాకుళం పార్లమెంటరీ ట్రేడ్ కమిటీ ఉపాధ్యక్షులు పెద్దిన అమర్నాథ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, వ్యవసాయ అధికారి ఊయక శ్రీలక్ష్మి, పంచాయతీ వెల్ఫేర్, అగ్రికల్చర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి .. పోలీసు ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 52 వినతలు

శ్రీకాకుళం, నవంబర్ 24 ప్రభాతవార్త:



ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో (పబ్లిక్ గ్రీవెన్స్)లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహించకుండా, త్వరితగతిన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 52 మంది నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్ (జూమ్ కాన్ఫరెన్స్) ద్వారా తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియపర్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా వృద్ధులు వికలాంగుల అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులు ఆదేశించారు. ఫిర్యాదులు వివరాలు మొత్తం 52 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, తగాదాలు, మోసపూరితమైనవి, ఆస్తి తగాదాలు, సివిల్, ఇతరత్రా అంశాలపై స్వీకరించారు.

## కేంద్రమంత్రిని కలిసిన రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్

ఇచ్ఛాపురం, నవంబర్ 24 ప్రభాతవార్త



కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి కలిశారు. తనకు పదవి లభించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. శంకర్‌రెడ్డికి రామ్మోహన్‌నాయుడు సత్కరించి అభినందించారు. సామాజికవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## బాహుదా వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయండి

ఇచ్ఛాపురం, నవంబర్ 24 ప్రభాతవార్త



బాహుదానదిపై వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ను వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం 20కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆ ఉత్తర్వులను రద్దు చేసిందని చెప్పారు. వంతెన లేకపోవడంతో బెల్లుపడ రహదారిపై ట్రాఫిక్ పెరిగి జాతీయరహదారి మలుపు వద్ద ప్రమాదాలు అధికమవుతున్నాయని అన్నారు. రోగులకు, విద్యార్థులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని అన్నారు. నిర్మాణ పనులు ప్రారంభించకపోతే న్యాయస్థానంలో పిల్ దాఖలు చేస్తామని అన్నారు. డయాలసిస్ రోగులకు పింఛన్లు మంజూరు చేయాలని, మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అరికట్టాలని కోరారు.

## కనుమరుగవుతున్న రంగస్థల కళకు పూర్వవైభవం తేవాలి

### ఆదరణ లేక కళాకారుల కుటుంబాలు వీధిన పడుతున్నాయి : గోగుల వరప్రసాద నాయుడు .. 200 మంది నాటక రంగ కళాకారులకు ఘన సన్మానం

కొత్తూరు, నవంబరు 24 ప్రభాతవార్త

ఆధునిక పోకడల మధ్య మరుగున పడుతున్న ప్రాచీన రంగస్థల కళను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఎంతైనా ఉందని స్వయంభూ శ్రీ నరసింహ స్వామి దేవా లయ కమిటీ నేత గోగుల వరప్రసాద నాయుడు పిలుపునిచ్చారు. రంగస్థల కళకు తగ్గుతున్న ఆదరణ పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, కళాకారులకు భరోసా కల్పించేం దుకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సుమారు 200 మంది నాటక రంగ కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వరప్రసాద నాయుడు మాట్లాడుతూ ఒకప్పుడు వెలుగు వెలిగిన నాటక రంగానికి నేడు ఆదరణ కరువైందన్నారు. ఈ కళనే నమ్ముకున్న అనేక కుటుంబాలు ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, అంతరించిపోతున్న ఈ కళకు తిరిగి జీవం పోయాలని కోరారు. నాటక రంగాన్ని అభివృద్ధి చేసి, కళాకారులకు తగిన ప్రోత్సాహం అందిం చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కళను బ్రతికించుకుంటున్న కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. హాజరైన కళాకారులను దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి గౌరవించారు. తమను గుర్తించి ఇంతటి గౌరవం అందించినందుకు కళాకారులు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ కమిటీ యాజమాన్య సభ్యులు గోగుల వరప్రసాద నాయుడు, ఇప్పిలి జానకి రామయ్య, ఆశపు ముకుంద శెట్టి, భానోజీరావు, పిన్నింటి రామారావు నాయుడు తదితరులు పాల్గొని కళాకారులకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు జన్మదిన వేడుకలు

పాతపట్నం, నవంబర్ 24 ప్రభాతవార్త :

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ సాయి గణేష్ జన్మదిన వేడుకలు పాతపట్నం టిడిపి పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో నాయకులు, కార్య కర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీ నీల మణి దుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో పలువురు అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కథల పోటీలలో రమేష్ కుమార్ మాస్టారికి జూరీ అవార్డు



నెల్లిమర్ల, నవంబర్ 24 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా రచయితల సంఘం, విశాఖ సంస్కృతి మాస పత్రిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ బెహరా వెంకట సుబ్బారావు స్మారక జాతీయ స్థాయి కథల పోటీలలో నెల్లిమర్లకు చెందిన ఉపాధ్యాయుడు ఎం.రమేష్ కుమార్‌కు జ్యూరీ బహుమతి లభించింది. రమేష్ కుమార్ రాసిన 'పరుగు' కథకు ఈ బహుమతి లభించింది. విజయనగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు ఎస్.ఎస్.ఎస్.వి.ఆర్.ఎం రాజు, అధ్యక్షులు జి.వి.శ్రీనివాస్, కార్యదర్శి కెకె రఘునందనల చేతుల మీదుగా రమేష్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించి అవార్డును, ప్రశంసాపత్రాన్ని, నగదు బహుమతిని అందజేశారు. రమేష్ కుమార్ మాస్టారికి బహుమతి లభించడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్జాడ అప్పారావు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పుట్టినరోజు వేడుకలు

విజయనగరం, నవంబర్ 24 ప్రభాతవార్త



శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సింహాచలం దేవస్థానం, పైడితల్లి అమ్మవారి దేవస్థానం, రామతీర్థం దేవస్థానం వేదపండితులు వారి ఆశీర్వచనాలు అందించారు, తదుపరి మాన్సాస్ విద్యాసంస్థల సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.పట్టణంలో గల పేర్లవారి వీధిలో గల డెఫ్ అండ్ డంబ్ పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పేర్లవారి వీధిలో గల డెఫ్ అండ్ డంబ్ పాఠశాల విద్యార్థులను దత్తత తీసుకొను నిమిత్తం వారి కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులు మొత్తం రూ.1,84,000లు విరాళాలు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తాన్ని పాఠశాల యాజమాన్యం వారికి శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా ప్రేమ సమాజంలో ఉన్నవారి కోసం శాసనసభ్యురాలు పూసపాటి అదితి గజపతి రాజు సౌజన్యంతో 25 స్వెట్టర్స్, ఫైర్ ఆఫీస్ వద్ద గల పట్టణ నిరాశ్రయుల వసతిగృహంలో ఉన్నవారికి 25 దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. తదుపరి విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో ఉన్న ఏపీసీ వృద్ధాశ్రమంలో వారికి పండ్లు, స్వీట్స్, భోజనాలను పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా వి.టి.అగ్రహారం బాలికల వసతి గృహంలో పార్టీ నాయకుల సహకారంతో ఏర్పాటు చేసిన రూ.45,000 విలువైన 100 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ఆమె ప్రారంభించారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే కిమిడి కళావెంకట రావు

చీపురుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామంలో జరిగిన "రైతన్న మీకోసం" వారోత్సవాల్లో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు కిమిడి కళావెంకట రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రె త్రిమూర్తుల రాజు, దన్నాన రామచంద్రుడు, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏడి కోటేశ్వరరావు, ఎంపీడీవో ఐ సురేష్, మండల వ్యవసాయ శాఖ అధికారిని సూర్య కుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు మారుతున్న మా తలరాతలు మారడం లేదు.. వీఆర్ఏల సంఘం ఆవేదన..

చీపురుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త..



ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంత మంది మంత్రులు మారుతున్న తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదంటూ వీఆర్ఏల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం నాడు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఒ కు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్నప్పటికీ తమ డిమాండ్లు ఏవి పరిష్కారం కాలేదని వాపోయారు. ప్రత్యేకించి వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించడంతోపాటు ఏళ్ల తరబడి నామినేటెడ్లు పనిచేస్తున్న వారిని వీఆర్ఏ్ గా నియమించాలని డిమాండ్ చేశారు. అటెండర్ నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటకు 20 శాతం నుండి రిజర్వేషన్లు 70% పెంచాలని కోరారు. వీఆర్ఏల సంఘ ప్రతినిధులు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఫీడే అర్బిటార్గా ప్రసాద్...



చీపురుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని. శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పనిచేస్తున్న ఊడిఎంఎస్ వి ప్రసాద్ చెస్ పోటీలలో ఇంటర్నేషనల్ ఫీడే అర్బిటార్గా జాతీయస్థాయిలో ఎంపిక అయ్యారు. ఈ మేరకు సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు ప్రసాదును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయనగరం జిల్లా ఇంటర్మీడియట్ జిల్లాధికారి శివాల తవిటి నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాగేశ్వరరావు, సీతం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మజ్జి శశిభూషణరావు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు , పలు ప్రైవేట్ కళాశాల కరస్పాండెంట్లు సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకునిగా జమ్ము

గరివిడి నవంబర్,24 ప్రభాత వార్త



ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, చీపురుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జమ్ము ఆదినారాయణ ను విశాఖపట్నం జిల్లా పరిశీలకునిగా పిసిసి హై కమాండ్ నియమించింది.ఈ మేరకు పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి నుండి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. విశాఖపట్నం జిల్లా లోగల అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా జమ్ము ఆదినారాయణ స్పష్టం చేశారు. కాగా తనకు విశాఖపట్నం జిల్లా అబ్ జర్వర్ గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ జె.డి శీలం కాంగ్రెస్ పార్టీపెద్దలు, అధిష్ఠానానికి జమ్ము కృతజ్ఞతలు తెలిపారు.

## పక్కి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బొబ్బిలి నవంబరు 24 ప్రభాతవార్త



మండలంలో లక్ష్మీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు లకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని గత ఏడాది కన్నా మద్దతు ధర ఎక్కువ ఇస్తుందని తెలియజేశారు రైతులు నాణ్యతలో రైతులు దళ్ళారులు వారి ఖాతాల్లో జమ చేస్తుందని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి అందజేయాలని అన్నారు టిడిపి అల్లా భాస్కరరావు వాసిరెడ్డి సత్యనారాయణ బంకురు బాబురావు రెడ్డి బాబూరావు రాపాక స్వామినాయుడు. వ్యవసాయ శాఖ అధికారులు మజ్జి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బైరీపురంలో వయసు నిర్ధారణ సర్టిఫికేట్లు పంపిణీ

మెరకముడిదాం,నవంబరు 24 ప్రభాతవార్త



ఆధార్ కార్డులో వయసు తక్కువ పడ్డ వ్యక్తులను విజయనగరం మహారాజ హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరిగింది. 12 మందికి వయసు నిర్ధారణ సర్టిఫికెట్లను మంజూరు చేశారు. బైరీపురం గ్రామానికి చెందిన 1. గొర్లి రాము నాయుడు 2కి నవతి అప్పల నాయుడు 3 కె నవతి ఆది నారాయణ 4 రాగోలు చిన్నయ్య 4 సాలాపు రామారావు 5 తాడేల రామారావు 6 ఫకీర్ 7.మంత్రి అప్పారావు, ఉగాదికి వయసు నిర్ధారణ సర్టిఫికెట్లు మాజీ సర్పంచ్ కెంగువ భీమయ్య ఇంటి వద్ద అయన చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి కె.ధనంజయ, మోహన్ రావు,గొరి నాయుడు, రవి,రాము పాల్గొన్నారు.

## ఎం.వి.జి.ఆర్ కళాశాలలో క్వాంటమ్ మెషిన్ ఆన్లైన్ సదస్సు ప్రారంభం

విజయనగరం, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి



ఎం వి జి ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో క్వాంటమ్ మెషిన్ లెర్నింగ్ ఫర్ నెక్స్ట్ జనరేషన్ కమ్యూనికేషన్ సిస్టమ్స్" అనే అంశంపై ఐదు రోజుల ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.డీ.పీ) సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కళాశాల ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహిస్తున్నది. ఈ ఎఫ్.డీ.పీని ఏక్ టెక్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్రినిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ( హైదరాబాద్) స్పాన్సర్ చేశాయి. ఈ ఐదు రోజుల ఎఫ్.డీ.పీ, రాబోయే కమ్యూనికేషన్ టెక్నాలజీలకు అవసరమైన నైపుణ్యాలతో అధ్యాపక సభ్యులను సన్నద్ధం చేయడం, అలాగే ఇంజనీరింగ్ విద్య మరియు పరిశోధనలలో అవకాశాలను పెంపొందించడానికి క్వాంటం కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు యొక్క కన్వర్జెన్స్ రంగాలలో ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించడమే ఈ ఎఫ్.డీ.పీ యొక్క ముఖ్య లక్ష్యమని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ టి. షణ్ముక్ నాదం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.క్వాంటం మెషిన్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యత భవిష్యత్తు పరిధిని ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి. శేఖర్ ఈ ఎఫ్.డీ.పీ లో పాల్గొన్న వాళ్లందరికీ వివరించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ టి. షణ్ముక్ నాదమ్ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలను వివరించారు. క్వాంటం ఫిన్‌టెక్ యూటిలిటీస్, 6జి యూటిలిటీస్ టెక్నాలజీ, భవిష్యత్ కమ్యూనికేషన్ వ్యవస్థల కోసం మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ యొక్క అనువర్తనాలపై అవసరమైన అంతర్దృష్టులు వంటి కీలకమైన అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ 5 రోజుల ఆన్లైన్ ఎఫ్.డీ.పీ కార్యక్రమంలో, డా. జావీద్, శ్రీ వెంకటేశ్వర్లు కెటినెంట్ డా. బి.టి కృష్ణ, శ్రీ డా. శ్రీనివాస్ ప్రసాద్.. రాజర్షి మహాపాత్ర, . ఆకాష్ కుమార్ ప్రధాన్, హెచ్ కె ప్రసాద్, కాకినాడ లోని డా. కె వెంకటరావు, పాల్గొని క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం ఐ.ఓ.టీ ఎడ్జ్ కంప్యూటింగ్, డీప్ లెర్నింగ్ మోడల్స్, క్వాంటం ఈ.సి.జీ సిగ్నల్ ప్రాసెసింగ్ మొదలైన వివిధ అంశాలపై ఉపన్యాసం ఇస్తున్నారు. ఈ.సి.ఈ హెచ్.ఓ.డి డా. రమాదేవి, ఎఫ్.డీ.పీ కోఆర్డినేటర్ డా. ఎం. సత్యనారాయణ, టీ అండ్ పీ డీన్ డా. ఎం. సునీల్ ప్రకాష్, ఈ.సి.ఈ లోని అన్ని ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు




నెల్లిమర్ల, నవంబర్ 24, ప్రభాతవార్త

విజయనగరం శాసనసభ్యురాలు, తెలుగుదేశం పార్టీ నాయకురాలు పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్, టిడిపి నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి సోమవారం ఆమెకు గజమాలవేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రవి శేఖర్, ఆనంద్ కుమార్, వనజాక్షి లతోపాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, పార్టీ రైతు విభాగం నాయకుడు తాడ్డి సత్యనారాయణ, జమ్ము వెంకటరమణ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలి : ఎంపిడిఓ ఎం.బి.సుబ్రహ్మణ్యం

గరివిడి నవంబర్,24 ప్రభాత వార్త



ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలని ఎంపిడిఓ ఎం బాల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని కొండలక్ష్మి పురంలో సోమవారం రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రైతులకు వ్యవసాయ అంశాలపై పలు సూచనలు చేశారు. నీటి భద్రత పాటించాలన్నారు. ఉద్యాన రైతులకు ఉజ్వల భవిత ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.కాగా మండలం లోగల 16 రైతు సేవా కేంద్రాల్లో నిర్వహించిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా గెద్దపువలస లో తహశీల్దార్ చింత బంగారాజు, ఇతర రైతు సేవా కేంద్రాల్లో ఎం ఈ ఓ పి.రామారావు, అప్పన్న, పక్కి ప్రసాదరావుతదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



పార్వతీపురం,నవంబర్,24 ప్రభాత వార్త

పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, ఉల్లిభద్ర గ్రామంలో సోమవారం రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు గౌరవ తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేస్తూ అన్నదాతలకు మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. సాగునీటి యాజమాన్యంలో మేటి, 90% సబ్సిడీపై బిందు సేద్యం, సబ్సిడీపై మెలైన విత్తనాలు, ఉద్యాన రైతులకు ఉజ్వల భవిత, పొలం పిలుస్తుంది, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ, సంచార రైతు బజార్లు వంటి అంశాలపై రైతులకు అవగాహన పరచడం జరిగింది. ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర డైరెక్టర్స్ అక్కేన మధుసూదన్ రావు, అంబటి రాంబాబు, మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి నాయుడు, నాయకులు మరడాన తవిటినాయుడు, మర్రాపు పురుషోత్తం నాయుడు, విజయాకుంశం, కోట సుమన్, అధికారులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్..

పార్వతీపురం,నవంబర్,24 ప్రభాత వార్త



పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి గారు హాజరయ్యారు. పలు శాఖలపై సమీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉరిటి రామారావు, ఎంపిడిఓ పైడితల్లి, ఎంపిటిసి సత్యనారాయణ, సర్పంచ్ రాంబాబు ఎపిటిసిలు, సర్పంచులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి- చింతల రామకృష్ణ



రామభద్రపురం ,నవంబర్,24 ప్రభాత వార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని,విత్తనాలు,ఎరువులు సరఫరా నుండి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా రైతు బరోసా మంజూరు చేసిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు.స్థానిక మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం వద్ద సోమవారం ఉదయం మండల వ్యవసాయ శాఖ అధికారి అమరా శివ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యమంత్రి రైతులకు అందించిన సూచనలు తెలియచేసారు.నీటి భద్రత,పంటలను డిమాండ్ బట్టి సాగు చేయడం,అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయ పద్ధతులు, ఆహార శుద్ధి, రైతులకు ప్రభుత్వ మద్దతు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అన్నదాత సుఖీభవ,సూక్ష్మ సేద్యం పధకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది పి.వేంకటరమణ,జి.వరలక్ష్మి,యన్ జ్యోత్స్న, రైతులు, మహిళలు పాల్గొన్నారు.అనంతరం మండల పరిధిలోని సోంపురం రామ మందిరం వద్ద సర్పంచ్ చౌక్కాపు చినప్పలనాయుడు ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు.

## బాడంగి మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం

బాడంగి, నవంబర్,24 ప్రభాత వార్త



బాడంగి మండలంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తాసిల్దార్, మండల వ్యవసాయ అధికారి వారు బాడంగి మండలంలో గల బాడంగి, ముగడ రైతు సేవా కేంద్రాలను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమం నవంబరు 24 నుండి నవంబరు 29 వరకు ప్రతి రైతు హౌస్ టు హౌస్ వెళ్లి సర్వే చేయడం జరుగుతుందని తెలియజేశారు. పంచ సూత్రాలను రైతులకు తెలియజేయడం జరిగింది.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్



నెల్లిమర్ల నవంబర్ 24 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకుకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో జరుగుతున్న అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం వారోత్సవాల్లో రవిశేఖర్ పాల్గొన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామంలో ఆయన సోమవారం పర్యటించారు. అన్నదాత సుఖీభవ ద్వారా లబ్ధి పొందిన రైతుల ఇళ్ళకు ప్రభుత్వ సచివాలయ సిబ్బందితో రవి శేఖర్ వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. రైతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని అన్నారు. రవి శేఖర్ తో పాటు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు , పార్లమెంట్ రైతు విభాగం అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచ సూత్రాలతో రైతన్న మీకోసం

పాచిపెంట, నవంబర్ 24 ప్రభాతవార్త



పంచ సూత్రాలతో రైతులను అభివృద్ధి కోసం ఇంటింటా రైతుల సర్వే నిర్వహించి రాబోయే మూడు సీజన్లకు వ్యవసాయ ప్రణాళికను రూపొందించే లక్ష్యంగా రైతన్న మీకోసం కార్యక్రమం ఉపయోగపడుతుందని ఏఎంసి చైర్మన్, ముఖి సూర్యనారాయణ రైతులకు సూచించారు. మండలంలో మోసూరు గ్రామంలో రైతుల సర్వే కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ నీటి వనరుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలు వంటి ఐదు పంచ సూత్రాల తో రైతులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈరోజు నుండి శనివారం అనగా 29 వరకు ఇంటింటి సర్వే జరుగుతోందని అన్నారు. పాంచాలి సర్పంచ్ యుగంధర్ పీఏసీఎస్ ప్రెసిడెంట్ సింహాచలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింగరావు వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటీకరించడం దారుణం



గరివిడి నవంబర్,24 ప్రభాత వార్త

ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటీకరించడం దారుణమని గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి లు ఆక్షేపించారు. ప్రభుత్వ వైద్య విద్య పేద విద్యార్థులకు అందకుండా కూటమి సర్కారు కుట్ర పన్నిందని వారు ఆరోపించారు. ప్రభుత్వ వైద్య కళాశాల లు ప్రభుత్వం ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ వైకాపా ఆధ్వర్యంలో మండలం లోని శేరీపేట ,కోడూరు గ్రామాల్లో కోటిసంతకాలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా వైకాపా మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వారు కూటమి సర్కారు తీరు పై ధ్వజమెత్తారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు గుడివాడ శ్రీరాములు నాయుడు, యలకల అప్పలనాయుడు, గేదెల ఆదినారాయణ, గేదెల శంకర రావు,గుడివాడ తమ్మినాయుడు బమ్మిడి కార్తీక్, పి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## చిల్ల వీధిలో సిమెంట్ రోడ్డు కాలు వ పనులు ప్రారంభం



దత్తరాజేరు నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలో పెదమానాపురం గ్రామంలో టిడిపి నాయకులు చిల్ల వీధిలో సిమెంట్ రోడ్డు మరియు కాలువ పనులును సోమవారంప్రారంభించారు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రోత్సాహంతో సిమెంట్ రోడ్డు మంజూరు చేశారని స్థానిక సర్పంచ్ గొటివాడ సుందరమ్మ తెలిపారు గత ఎన్నో ఏళ్లుగా ముంపుకు గురై మురుగునీరుతో ఇబ్బందులు పడుతూ చిల్ల వీధి వాసులకు తారు రోడ్డు సిమెంటు కాలువ వేయడం వల్లఇబ్బందులు ఉండవన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చుక్క ఈశ్వరరావు గేదెల రామసత్యం వినోద్ రామచంద్ర రావు సంతోష్ రాము పాల్గొన్నారు.

## 4.5 కోట్లతో రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

బొబ్బిలి నవంబరు 24 ప్రభాతవార్త



చిలకపాలెం - రామభద్రపురం రాయగడ రోడ్డు పనులకు సోమవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు భూమి పూజ చేశారు. గత కొంతకాలంగా ఈ రోడ్డుపై వెళ్లాలంటే అష్ట కష్టాలు పడి నరకయాతన పడుతూ ప్రయాణం సాగించవలసి వస్తుంది. ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి 4.5 కోట్లు రూపాయలు మంజూరు చేయించారు ఇక ఈ పనులకు పూర్తి చేయడానికి అధికారులు నిమజ్జనం అవుతున్నారు నేడు గొర్ల సీతారాంపురం గ్రామం వద్ద భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ టెంటు లక్షలనాయుడు. గొర్ల సీతారాంపురం సర్పంచ్ గొర్లి ఈశ్వర ప్రసాద్ పువ్వుల మాధవరావు రామభద్రపురం చింతల రామకృష్ణ పట్టణ చైర్మన్ ఆర్ శరత్ బాబు జనసేన పార్టీ ఇంచార్జ్ గిరి అప్పలస్వామి అప్పలస్వామి. బిజెపి జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ తదితరులు ఆర్ అండ్ బి డి ఈ. ఏఈ అప్పలరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.......



గజపతినగరం, నవంబర్ 24 (ప్రభాతవార్త)

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి సత్యసాయి మందిరం ఆవరణంలో బాలవికాస్ విద్యార్థిని ,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సత్య, ధర్మ ,శాంతి, ప్రేమలను తెలియజేసే సందేశాత్మక నాటికలు, పలు ఆధ్యాత్మిక గేయాలకు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రోతలు అత్యంత ఈ సాంస్కృతిక కార్యక్రమాలను శ్రద్ధగా తిలకించారు. అనంతరం మంగళహారతి, ఉయ్యాల ఉత్సవంతో వేడుకలు ముగిశాయి. ఈ వేడుకల్లో సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మావుడి సోదరులను పరామర్శించిన జడ్పీ చైర్మన్

మక్కువ నవంబర్ 24 ప్రభాతవార్త:



ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర సోమవారం మావుడి సోదరులను, కుటుంబీకులను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మావుడి అరుణమ్మ చిత్రపటానికి వారు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోసూరులో ధాన్యం కొనుగోలు ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ ముఖి



పాచిపెంట, నవంబర్ 24 ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో " ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని "మోసూర్లో సాలూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ ప్రారంభించారు. అయన మాట్లాడుతు సీఎం చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని కొనియాడారు. అదేవిధంగా శిశు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చొరవతో నియోజకవర్గ అభివృద్ధికి ఆమె ఎల్లవేళలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు సింహాచలం, వ్యవసాయ అధికారి కే తిరుపతిరావుమండల యువత కార్యదర్శి సిహెచ్ కనక ఏఎంసి డైరెక్టర్ పి నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల ప్రక్షాళన : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, నవంబర్ 24, ప్రభాతవార్త



పరిశుభ్రత, మౌలిక వసతులపై తనిఖీ నివేదికలు తప్పనిసరని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ పరిశుభ్రంగా, మెరుగైన మౌలిక వసతులతో ఉండేలా చూసేందుకు ఆయా శాఖల అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు, సిబ్బందికి కీలక ఆదేశాలు జారీచేశారు. ప్రధానంగా కార్యాలయ ప్రాంగణాలు, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, అందుబాటులో ఉన్న పనికిరాని వస్తువులు, పాత ఫైళ్లను వెంటనే డిస్పోజ్ చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. కార్యాలయాల వద్ద ప్రజల వినియోగం కోసం మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. వాటిని పరిశుభ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయాలు, పరిసరాల, తాజా ఫొటోలు, వీడియోలను తీసి తక్షణమే జిల్లా అధికారుల ప్రత్యేక గ్రూపులో పంపాలని అన్నారు. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## రైతు శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది..పీఏసీఎస్ చైర్మన్ జీఎస్.నాయుడు



శృంగవరపుకోట,నవంబర్24,ప్రభాతవార్త..

రైతు శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు తెలిపారు. మండలంలోని వెంకటరమణ పేట గ్రామంలో రైతు సేవా కేంద్రంలో సోమవారం ధాన్యం కొనుగోలు కార్యక్రమం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆదేశాలు మేరకు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,తహశీల్దార్ శ్రీనువాసరావు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, ఏఓ రవీంద్ర,పీఏసీఎస్ డైరెక్టర్ గేదెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కూటమి సర్కార్‌లో అభివృద్ధి ఎక్కడా : జెట్.పి.టి.సి.చైర్మన్ చిన్నశ్రీను

సాలూరు నవంబర్ 24 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు 18 నెలలు గుడుస్తున్న అభివృద్ధి ఎక్కడ కనబడడం లేదని జిల్లా పర్షత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) పలు ఆరోపణలు చేశారు. సోమవారం మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ చైర్మన్ హాజర య్యారు. ఆయన మాట్లాడుతు గత వైసీపీ ప్రభు త్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశా మని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజల కోసం పట్టణంలో 100 పడకల ఆసుపత్రి మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర హయంలో తీసుకు వచ్చేందనని గుర్తు చేశారు.వైసీపీ నాయకులు రెడ్డి. సురేష్,గిరి.రఘు, గొర్లె.రమణ,జగన్, పిరిడి.రామకృష్ణ పాల్గొన్నారు.

## మృతదేహాలు లభ్యం

కొమరాడ నవంబర్ 24 ప్రభాతవార్త

కొమరాడ మండలం జంఝావతి రబ్బర్ డ్యాం వద్ద ఆదివారం ముగ్గురి వ్యక్తులు గల్లంతైన విషయం తెలిందే. వీరిలో ప్రతాప్, గోవింద నాయుడు మృతదేహాలు గుంప సోమేశ్వర స్వామి ఆలయ సమీపంలో సోమవారం ఉదయం లభించగా సాయంత్రం శరత్ కుమార్ మృతదేహం కోటిపాం కారెడ్లు వద్ద లభించినట్లు కొమరాడ ఎస్సై నీలకంఠం తెలిపారు. పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించనున్నట్లు ఎస్సై తెలిపారు.

## పెద్దిపాలెంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



ఆనందపురం, నవంబర్ 24, ప్రభాతవార్త

యువరాజ్ సింగ్ క్యాన్సర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో పెద్దిపాలెంలో సోమవారం క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బిజెపి వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవి కుమార్, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ మహిళలు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును వినియోగించుకోవాలని వైద్య సలహాలు పొందాలని సూచించారు. స్త్రీలలో తరచుగా వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నివసించే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందచేయాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యమన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ పెద్దిపాలెంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి మౌలిక వసతులను, త్రాగునీరు, కల్పించాలని అధికారులను కోరారు. ఈ ఆస్పత్రి ద్వారా రాయన్నపేట, చిట్టీల అగ్రహారం, పెద్దిపాలెం గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కన్వీనర్ మరుపిల్ల సురేష్ బాబు, డాక్టర్ వై డి కళ్యాణి, కమ్యూనిటీ హెల్త్ అధికారి పి రాముడమ్మ, సిబ్బంది సిహెచ్.అనూష, సిహెచ్ .మంగ, ఎం సోములమ్మ, ఎం జ్యోతి, ఎం కుసుమ, బిజెపి నాయకులు మరగడ గౌరీ రెడ్డి, వార్డు మెంబరు ఉప్పాడ కొండమ్మ బోని లక్ష్మి, ఉప్పాడ నవీన్ కుమార్ సహాయ సహకారాలు అందించారు. వైద్యశిబిరంలో సుమారు వంద మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, బీపీ, మధుమేహం టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## గాజువాకలో "ట్రాఫిక్ జామ్" సమస్యకు చెక్

### - ఫార్మా బస్సులకు ప్రత్యేక ప్రత్యామ్నయం -గాజువాక ట్రాఫిక్ సిఐ హుస్సేన్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని గాజువాకలో నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తుతుంది.. ఎక్కువగా ఫార్మా బస్సుల రాకపోకల కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నట్టు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఫార్మా బస్సులన్నీ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు, 8 గంటల నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం 12.30 నుండి 2 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు, రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు వరకు శ్రీనగర్ మీదుగా వచ్చి ఓల్డ్ గాజువాక వద్ద యూటర్న్ తీసుకోవడం, ఈ మధ్యలో ప్రతి జంక్షన్ దగ్గర బస్సులను ఆపి ఉద్యోగులను దింపడం, ఎక్కించుకోవడం అంతేకాకుండా శ్రీనగర్ కు ఓల్డ్ గాజువాక మధ్య సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల గాజువాకలో విపరీతమైన ట్రాఫిక్ జామ్‌కు కారణంగా పోలీసులు గుర్తించారు. తద్వారా విశాఖ సిటీలోకి వచ్చే, వెళ్ళే వాహన దారులు విపరీతమైన ట్రాఫిక్ జామ్ లో చిక్కుకుని తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్టు గుర్తించారు. దీంతో ఆ సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టడానికి ప్రత్యేక ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసినట్టు గాజువాక ట్రాఫిక్ సిఐ హుస్సేన్ తెలిపారు.

### ఫార్మా బస్సులకు ప్రత్యేక ప్రత్యామ్నయం

ఈ నెల 25వ తేదీ నుంచి ఫార్మా బస్సులు గాజువాక లోనికి ప్రవేశించనీయకుండా గాజువాక కు సుమారు రెండు కిలోమీటర్ ల ముందు ఉన్న శ్రీనగర్ జంక్షన్ వద్ద ఆపబడతాయి. ఫార్మా బస్సులన్నీ శ్రీనగర్ వరకు వచ్చి జంక్షన్లో ఎడమవైపు తిరిగి ఆటోనగర్ లోనికి ప్రవేశించి రోడ్‌కు బాగా ఎడమ వైపు ఆర్చ్ దాటి ఆపి ఫార్మా ఉద్యోగులను దించి వేయాలి. అనంతరం ఆటోనగర్లో అన్న క్యాంటీన్ జంక్షన్ వరకు వెళ్లి అక్కడ రివర్స్ చేసుకుని అదే రోడ్లో ముందుకు వచ్చి రోడ్డు పక్కగా ఆపి డ్యూటీకి వెళ్లే ఫార్మా ఉద్యోగులను శ్రీనగర్ జంక్షన్‌లో ఆర్చ్ ముందు ఎక్కించుకొని కంపెనీలకు తీసుకుని వెళ్లాలి. వారికి అవసరమైతే అదే ఆటోనగర్ రోడ్లో అన్నా క్యాంటీన్‌కు శ్రీనగర్ జంక్షన్‌కి మధ్యలో బాగా లెఫ్ట్‌కి తీసుకొని వారి ఉద్యోగుల కొరకు తాత్కాలికంగా కొంత సమయం మిగతా వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా రెండు వైపులా కాకుండా ఒక ప్రక్కగా వేచి ఉండవచ్చును. ఇకనుంచి ఫార్మ కంపెనీ బస్సులన్నీ ఓల్డ్ గాజువాక కు రాకుండా శ్రీనగర్ నుంచి మాత్రమే ఆపరేట్ చేయాలి. గాజువాక, పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి ఫార్మా ఉద్యోగస్తులందరూ శ్రీనగర్ వచ్చి అక్కడ నుండి వారి బస్ ఎక్కి డ్యూటీకి హాజరు కావాలి, అలాగే వచ్చినపుడు శ్రీనగర్ జంక్షన్ లో దిగి వారి నివాసానికి వెళ్లాలి. అందుకొ రకు ఫార్మా ఉద్యోగులకు ప్రత్యేకంగా శ్రీనగర్ జంక్షన్ వద్ద వారి వాహనాల కొరకు పార్కింగ్ ప్రొవైడ్ చేయబడును. వారి కొరకు నిర్ణయించబడిన పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి. అదేవిధంగా విశాఖపట్నం సిటీలోకి ఫార్మా ఉద్యోగుల ను తీసుకువెళ్లే బస్సులు అన్నీ కూడా శ్రీనగర్ జంక్షన్లో ఎడమ వైపుకు తిరిగి పాత గాజువాకను టచ్ చేయకుండా ఆటోనగర్ మీదుగా మెయిన్ రోడ్డులో ఆటోనగర్ జంక్షన్ వద్ద ఎక్కి విశాఖపట్నం సిటీలోనికి వెళ్లాలి. ఫార్మా ఉద్యోగులందరికీ శ్రీనగర్ జంక్షన్ దగ్గర పార్కింగ్ ఇవ్వడం జరిగింది. వారి వాహనములను పార్కింగ్ చేసుకున్న అనంతరం శ్రీనగర్ జంక్షన్‌లో ఆటోనగర్ రోడ్ వైపు వారి కొరకు బస్‌లు ఆగుతాయి. ఆ బస్సు ఎక్కి వారి డ్యూటీలకు వెళ్ళాలి. ఇందుకు విరుద్ధంగా ఏ సమయంలో అయినా గాజువాక లోకి ప్రవేశించే ఫార్మా బస్‌ల డ్రైవర్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకొన బడతాయనీ గాజువాక ట్రాఫిక్ సిఐ హుస్సేన్ స్పష్టం చేశారు

## లైట్ హౌస్ బీచ్‌లో గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)





విశాఖ నగరంలోని ఉడా పార్క్, లైట్ హౌస్ బీచ్‌లో గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. శనివారం సాయంత్రం సుమారు 5:45 సమయంలో 8 మంది యువకులు వుడా పార్కు వెనుక ఉన్న లైట్ హౌస్ బీచ్ ప్రాంతానికి వెళ్లగా వారిలో 4 సముద్ర స్నానానికి దిగగా వారిలో బుల్లయ్య కళాశాలలో మైక్రో బయాలజీ థర్డ్ ఇయర్ విద్యార్థులు నరేంద్రపురపు ఆదిత్య(20), మానెపల్లి తేజేష్(20)లు గల్లంతైన విషయం పాఠకులకు తెలిసిందే. వారికోసం గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఇదిలా ఉండగా గల్లంతైన వారిలో తేజేశ్ మృతదేహం ఆదివారం లభ్యం కాగా, సోమవారం ఉదయం ఆదిత్య మృతదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ సీఐ పైడయ్య కేసు నమోదు చేశారు.



## పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తాం..

### 51వ వార్డు వైఎస్సార్సీపి పరిశీలకులు సీపాన రాము

మాధవధార, నవంబర్ 24, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి పూర్వ వైభవం కోసం కృషి చేస్తానని 51వ వార్డు వైఎస్ఆర్సిపి పరిశీలకులు సీపాన రాము సోమవారం తెలిపారు. వార్డు పరిశీలకులుగా నియమించిన పార్టీ జిల్లా అధ్యక్షులు కే.కే.రాజు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి. వెంకట్రమణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపాన రాముకు వైసిపి కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## 26న గెద్దపేట గ్రామంలో సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి

పద్మనాభం, నవంబరు 24, ప్రభాతవార్త



మండలంలో గెద్దపేట గ్రామంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి ఈ నెల 26న జరగనున్నట్లు సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ధర్మకర్త పూర్ణచంద్రరావు చెప్పారు. ఈ సందర్భంగా ఆరోజున ఉదయం ఏడు గంటల నుండి గణపతి పూజ, తరువాత స్వామివారికి పంచామృత అభిషేకాలు, అనంతరం వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామిల కళ్యాణం జరగనున్నట్లు ఆయన అన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## జనని యాత్ర' ప్రారంభం

విశాఖపట్నం నవంబర్ 24 ప్రభాతవార్త

దేశంలో 16 సంవత్సరాలుగా నమ్మకమైన ఫెర్టిలిటీ నిపుణులుగా నిలిచిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, రెండో విడత 'ఓయాసిస్ జనని యాత్ర' అనే దేశవ్యాప్త ఫెర్టిలిటీ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం విశాఖపట్నం నుండి ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాస్, వంశీ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి జననీ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజస్థాయిలో ఆరోగ్య అవగాహన పెరిగితే దేశం మరింత బలపడుతుందన్నారు. 'ఓయాసిస్ జనని యాత్ర' ఫెర్టిలిటీ ఆరోగ్యం గురించి ప్రజలకు అవసరమైన సమాచారం తీసుకెళుతున్న విలువైన కార్యక్రమం అని, ప్రజలకు అవగాహన కల్పించడంలో ఓయాసిస్ ఫెర్టిలిటీ చేస్తున్న కృషిని అభినందించారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ రాధిక పొట్లూరి మాట్లాడుతూ ఈ ప్రచార ఉద్యమం స్థానిక సముదాయాలకు ఫెర్టిలిటీ అవగాహనను కల్పించి, తల్లిదండ్రుల వాలనే ఆశ దిశగా మొదటి అడుగు వేయడానికి సహాయం చేయడమే లక్ష్యంతో ప్రారంభమైందన్నారు.

## ట్రాఫిక్ చలానా - మీ "ఫోన్ పే"లోనే

### విశాఖ సిటీ ట్రాఫిక్ ఏడిసిపి ప్రవీణ్ కుమార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు ఏవైనా ట్రాఫిక్ ఉల్లంఘనలు చేస్తే, వాటిపై ట్రాఫిక్ పోలీసులు చలానాలను విధిస్తూ ఉంటారు.. అయితే వాటిని గతంలో ఎమ్ పరివాహన్ యాప్‌లో చెల్లించేవారు. అందులో చెల్లించడం కొంత కష్టతరంగా ఉండడంతో ఆ సమస్యను అధిగమించడానికి ట్రాఫిక్ చలానాలను ఫోన్ పేలోనే చెల్లించే విధంగా ఫోన్ పేలో "ఈ చలాన్" అనే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. యాప్‌ను ఓపెన్ చేసి ఈ చలాన్ ఐకాన్ సెలెక్ట్ చేసి ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ డిపార్ట్మెంట్ సెలెక్ట్ చేసి వాహన నెంబర్‌ని ఎంటర్ చేస్తే వాహనంపై ఉన్న చలానాలన్నీ కనిపిస్తాయి. వాటిని వెంటనే ఒక సెకండ్‌లో చెల్లించుకోవచ్చని విశాఖ నగర ట్రాఫిక్ ఏడిసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఫోన్ పేలో.. ట్రాఫిక్ చలానా ఇలా చెల్లించండి -ఫోన్ పే ? (సెలెక్ట్) -ఈ చలాన్ ? (సెలెక్ట్) -ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ పోలీస్ -ఎంటర్ వెహికల్ నెంబర్ -సెలెక్ట్ ఫోన్ పే ఆప్షన్.. ట్రాఫిక్ చలానాలను ఫోన్ పేలో వాహనదారుల స్వయంగా చెల్లించుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ ఏడిసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## టి 10 టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌కి విశాఖ జట్టు



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

టీ 10 టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరగబోయే రెండవ జూనియర్ నేషనల్ అండ్ ఫెడరేషన్ కప్ టి 10 టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌లో విశాఖపట్నం నుండి 16 మంది క్రీడాకారులు ఎంపిక అయినట్లు జిల్లా సెక్రటరి కె.విజయ్ కుమార్ తెలియజేసారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో విశాఖకు చెందిన క్రీడాకారుల్లో బిట్స్ (బాబా ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) కళాశాలకు చెందిన విద్యార్థులు సింహభాగంగా ఉన్నట్లు తెలియజేశారు. హిమాచల్ ప్రదేశ్, హమీర్ పూర్‌లో ఈ నెల 28 నుండి 1వ తేదీ వరకు నేషనల్ స్థాయిలో జరుగు రెండవ జూనియర్ నేషనల్ అండ్ ఫెడరేషన్ కప్ టి 10 టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌కి బిట్స్ వైజాగ్ కళాశాలకు చెందిన జట్టు నేడు హిమాచల్ ప్రదేశ్‌కి బయలుదేరారు. ఈ జట్టుకి టి.హవిష్ నాయుడు, ఎం.పవన్ కుమార్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా బిట్స్ కళాశాల కరస్పాండెంట్ డా.కె.శ్రీ లక్ష్మి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి బిట్స్ వైజాగ్ జెర్సీని అందజేశారు.

### ఎంపికైన క్రీడాకారులు...

ఎస్వీర్, రోహిత్, బాలు, సంతోష్, ఆకాష్, సాయి, వినోద్, హేమంత్, యోగి, శ్రీను, మధు, మౌళి, రాజ్ కుమార్, విష్ణు

## ఆనందపురం మండలంలో రైతన్న మీ కోసం

ఆనందపురం, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ భీమిలి డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వారం రోజులు పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా భూమి ఉన్న ప్రతి రైతు ఇంటికి గ్రామ స్థాయి అధికారుల బృందం వెళ్లి సర్వేని నిర్వహిస్తారని చెప్పారు. అందులో భాగంగా వ్యవసాయ రంగంలో ఉన్న నీటి సమస్య, ఎరువులు/విత్తనాల లభ్యత, వ్యాధులు/కీటకాల సమస్య, మార్కెట్ ధరలు ఇబ్బందులు, శిక్షణ అవసరాలను రైతులు వద్ద తెలుసుకొని యాప్‌లో పొందుపరుస్తారని వివరించారు. ఈ మేరకు కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండల వ్యవసాయాధికారి సంధ్య రత్న ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## 26న సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం



విశాఖపట్నం, నవంబర్ 24, ప్రభాతవార్త

రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ దరి అస్సాం గార్డెన్స్ దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో ఈనెల 26వ తేదీన సుబ్రహ్మణ్య షష్టి మరియు వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో డి సురేష్ బాబా తెలిపారు ఉదయం 7 గంటల నుండి అభిషేకములు అర్చనలు జరుగుతాయి అన్నారు. సాయంత్రం 6 గంటలకు దేవాలయం ప్రాంగణం లో వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ బులుసు సాయి కృష్ణ శర్మ నిర్వహణలో జరుగుతుందని అన్నారు. భక్తులు యావన్మంది పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించి కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆలయ ఈవో కోరారు. మరిన్ని వివరాలకు ఆలయ సిబ్బందిని సంప్రదించాలన్నారు

## నర్సాపురం గ్రామంలో ఘనంగా దుర్గా మల్లీశ్వరి ఆలయ తృతీయ వార్షికోత్సవం

పద్మనాభం,నవంబరు 24, ప్రభాతవార్త





మండలంలో నర్సాపురం గ్రామంలో కొలువు దీరిన దుర్గా మల్లీశ్వరి ఆలయ తృతీయ వార్షికోత్సవంను సోమవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని పట్టు చీరలు, పూలమాలలతో అందంగా అలంకరించారు. అనంతరం గ్రామ ప్రజలు, భవానీలు, అయ్యప్ప స్వాములు పసుపు, కుంకమలతో విశేష పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బారీ అన్న సమారాధన నిర్వహించారు.

## నర్సీపట్నంలో ఘనంగా చింతకాయల విజయ్ పుట్టినరోజు వేడుకలు

### 101 పంచాయతీల్లో సేవా కార్యక్రమాలు..



విశాఖపట్నం,నవంబరు 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం నర్సీపట్నం నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని మొత్తం 101 పంచాయతీల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు కేక్ కటింగ్లు, ఫ్లెక్సీల ఏర్పాటుతో పాటు భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. విజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలకు అన్నదానం, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, అనాథ పిల్లలకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా అయ్యన్న పాత్రుడి కుటుంబ సభ్యులు ప్రతి సోమవారం నిర్వహించే 'అన్నపూర్ణ అక్షయపాత్ర' అన్నదాన కార్యక్రమంలో ఈరోజు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. విజయ్ పుట్టినరోజు సందర్భంగా రెండు రకాల స్వీట్లు, నాలుగు రకాల కూరలతో ప్రత్యేక మెనూను వడ్డించి, పేదలకు కడుపునిండా భోజనం పెట్టారు. ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఎన్నో ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న వ్యక్తి చింతకాయల విజయ్ అని కొనియాడారు. రాజకీయాల్లో విజయ్‌బాబు ఒక 'బ్రాండ్' అని, ఆయన నాయకత్వం, భవిష్యత్తు నియోజకవర్గానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కూడా 'హ్యాపీ బర్త్ డే విజయన్న' అనే ట్యాగ్ రాష్ట్రవ్యాప్తంగా ట్రెండ్ అయ్యిందని, ఇది ఆయనకున్న ప్రజాదరణకు నిదర్శనమని తెలిపారు. చింతకాయల విజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

## డయాబెటిక్ రోగులు కంటి చూపుపై శ్రద్ధ అవసరం

ఆరిలోవ,నవంబర్ 24, ప్రభాతవార్త



మధుమేహ వ్యాధిగ్రస్తులు సకాలంలో క్రమం తప్పకుండా మధుమేహ పరీక్షాలు చేయించు కోకుండా అశ్రద్ధ చేస్తే డయాబెటిక్ రెటినోపతి కారణంగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నాదని ఎల్వి ప్రసాద్ వైద్య బృందం తెలియచేసారు. టైపు-1 డయాబెటిక్ 5 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న రోగులలో 13 శాతం, 10-15 సంవత్సరాలుగా ఉన్న రోగులలో 90శాతం డయాబెటిక్ రెటినోపతి రావచ్చునని ఎల్ వి ప్రసాద్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ విశాల్ సంజయ్ జవాద్ వెల్లడించారు. టైపు-2 డయాబెటిక్ 5 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న రోగులలో 40శాతం,15-19 సంవత్సరాలుగా ఉన్న రోగులలో 84శాతం డయాబెటిక్ రెటినోపతి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. డయాబెటిక్ రెటినోపతి ముందస్తు గుర్తింపు లక్షణాలు లేకుండా వృద్ధి చెందుతుందని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయటం వలన ఈ వ్యాధిని గుర్తించి చికిత్సను అందిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

## గ్లోబల్ స్కిల్స్ యూనివర్సిటీ స్థాపనకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం

ఆరిలోవ, నవంబర్ 24, ప్రభాతవార్త

మేధావి స్కిల్స్ యూనివర్సిటీకి స్పాన్సర్ సంస్థ అయిన మేధావి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఏపీలో స్వర్ణ మేధావి గ్లోబల్ స్కిల్స్ యూనివర్సిటీ ని స్థాపించనున్నట్లు ప్రకటించింది. ఈ ఒప్పం దం, విశాఖలో జరిగిన 30వ సిఐఐ పార్ట్నర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా కుదిరింది. మేధావి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అండ్ డైరెక్టర్ మేధావి స్కిల్స్ యూని వర్సిటీ చాన్సలర్ ప్రవేశ్ దుడాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖలో డైరెక్టర్, ఐఏఎస్ అధికారి శ్రీ భరత్ గుప్తాతో కలిసి ఈ ఒప్పందంపై సంతకం చేశారు. ఈ కార్యక్రమానికి ఐఏఎస్ అధికారులు కోనా శశిధర్ (ప్రిన్సిపల్ సెక్రటరీ- హయ్యర్ ఎడ్యుకేషన్), జి.గణేష్ కుమార్ (ఎండి అండ్ సీఈవో, ఏపీ ఎస్ఎస్డిసి), కె.వి.సత్యనారాయణ (ఛైర్మన్, ఎస్సిఈటి), మేధావి స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ సౌరభ్ మిశ్రా హాజరయ్యారు. కోన శశిధర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ క్యాంపస్‌గా అభివృద్ధి చేసే ఈ విశ్వవిద్యాలయం ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా డిగ్రీ, పీజీ, నైపుణ్య ఆధారిత కోర్సులు అందించబడతాయని, ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, రిన్యూవబుల్ ఎనర్జీ, మెరిటైమ్ అండ్ లాజిస్టిక్స్, మాన్యుఫాక్చరింగ్, అత్యాధునిక టెక్నాలజీలలో కోర్సులు ఉంటాయన్నారు. రాబోయే నెలల్లో మేధావి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ, ఈ భాగస్వామ్యంలో నిర్ణయించిన కార్యక్రమాల అమలులో కలిసి పనిచేయనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా మేధావి ఫౌండేషన్, నైపుణ్య ఆధారిత ఉన్నత విద్యను విస్తరించడం, యువతకు ఉపాధి అవకాశాలను పెంచడంపై దృష్టి సారిస్తోందని, ఈ భాగస్వామ్యం, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన కేంద్రంగా తీర్చిదిద్దే ఈ కీలక దశలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇది "స్వర్ణాంధ్ర ఏ 2047" లక్ష్యానికి బలమైన తోడ్పాటు అందిస్తుంది.

## ఆరిలోవలో రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

ఆరిలోవ, నవంబర్ 24, ప్రభాతవార్త



రన్ ఫర్ అంబేద్కర్ ఆర్గనైజింగ్ కమిటీ భీమ సేన ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడి రవి సిద్ధార్థ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరిలోవ కాలనీలో 40 గజాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుండి ఆర్కే బీచ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి సిద్ధార్థ మాట్లాడుతూ పదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఆరిలోవ కాలనీ 40 గజలు నుండి వైఎంసిఏ పెరియార్ విగ్రహం వరకు ఈ రన్ కొనసాగుతుందని వెల్లడించారు. దృఢమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి తెలియజేయడమే ఈ రన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ పరిషత్ కు సమర్పించిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కుల మత ప్రాంతాలకతీతంగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తురకపూడి బాలస్వామి, ఎల్లేటి వెంకట్రావు, డాక్టర్ జగదీష్, గొబ్బల శివరాం, వరప్రసాద్, డిఎస్ఆర్ రాజు, పాల్గొన్నారు.

## బాందేవుపురం పిఎసిఎస్ నూతన అధ్యక్షులు కృష్ణమూర్తిరాజును అభినందించిన గంటా



పద్మనాభం, నవంబరు 24, ప్రభాతవార్త

మండలంలో బాందేవుపురం పిఎసిఎస్‌కి నూతనంగా నియమితులైన అదే గ్రామానికి చెందిన సాగి కృష్ణమూర్తిరాజును సోమవారం భిమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విశాఖపట్నంలో తమ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిరాజును శాలువలు, పుష్పగుచ్ఛాలతో గంటా ఘనంగా సత్కరించారు. పిఎసిఎస్ పరిధిలో పలు గ్రామాలలో ఉన్న రైతులకు విశేష సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌విఏ హెూటల్ కమ్ ఫంక్షన్ హాల్‌లో అగ్ని ప్రమాదం

### పూర్తిగా సెల్లార్ దగ్ధం -తప్పిన పెను ప్రమాదం





ఆరిలోవ,నవంబర్ 24, ప్రభాతవార్త

ఆరిలోవ శ్రీకాంత్ నగర్‌లో గల బహుళ అంతస్తులు కలిగిన ఎస్‌విఏ హెూటల్ కం ఫంక్షన్ హాల్లో సోమవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రిసెప్షన్ వద్ద ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో హెూటల్ స్టాఫ్ మంటలు ఆపడానికి ప్రయత్నించిన సెల్లర్లో ఉన్న ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డు వరకు వ్యాపించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సెల్లార్ వద్ద మంటలు చెలరేగగా సిబ్బంది అప్రమత్తమై హెూటల్ రూమ్స్‌లో స్టే చేస్తున్న విజిటర్స్‌ను బయటకు పంపించి వేశారు. అనంతరం స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. సమయానికి అగ్నిమాపక యంత్రం రావడంతో మంటలను ఆర్పి వేశారు. దీనితో పెను ప్రమాదం తప్పింది. ఈ అగ్ని ప్రమాదంలో సెల్లార్‌లో ఉన్న ద్విచక్ర వాహనం అగ్నికి ఆహుతి అయింది. సెల్లార్ సీలింగ్, రిసెప్షన్ ఫర్నిచర్, గ్లాస్ డోర్లు దెబ్బతిన్నాయి. ఎయిర్ కండిషన్‌లు కూడా దెబ్బతిన్నట్లు హెూటల్ ఎండి సత్యనారాయణ తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ అయ్యుండొచ్చునని తెలిపారు. సమయానికి హెూటల్ సిబ్బంది స్థానికులు స్పందించి ప్రాణ నష్టం కలపకుండా చూడడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.

## ఆధాని అంబుజ సిమెంట్ఫ్యాక్టరీ నిరద్దుచేయాలని కలెక్టర్ కు కమీషనర్ కు ఫిర్యాదు



గాజువాక,నవంబర్24,ప్రభాతవార్త

గంగవరం పోర్ట్ వద్ద ఏర్పాటు చేయునున్న ఆధాని అంబుజ సిమెంట్ఫ్యాక్టరీ నిరద్దుచేయాలని జిల్లా కలెక్టర్ కు కమీషనర్ కు ఫిర్యాదు చేసారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా 75వ వార్డ్ వైకాపా అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ కు, కమీషనర్ గ్రివియన్స్ సెల్లో వినతి పత్రం అందజేసారు. పెదగంట్యాడ మండలంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు వలన ప్రజల ఆరోగ్యానికి హాని కల్గుతుందని, దీని వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మర్దపూడి పరదేశి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గొందేశి మహేశ్వర్ రెడ్డి, గాజువాక నియోజకవర్గ గ్రివియన్ సెల్ అధ్యక్షులు గొందేశి వెంకటరమణారెడ్డి, 75 వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ములకలపల్లి వెంకటేష ఉన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ పిజిఆర్ఎస్‌కు 115 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం పోలీస్ కమిషనర్ ఎస్పీ శంఖబ్రత బాగ్చి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 115 ఫిర్యాదులు అందాయి. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు హాజరై... తమ సమస్యలను సీపీకి విన్నవించారు. సీపీ బాగ్చి నేరుగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధికి లోబడి ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## బిల్డింగ్ పైనుంచి పడి మహిళ మృతి

ఆరిలోవ,నవంబర్ 24, ప్రభాతవార్త

ఎండాడ రాజీవ్ నగర్‌లో ప్రమాదవశాత్తు బిల్డింగ్ రెండో ఫ్లోర్ నుంచి పడి ఒక మహిళ మృతి చెందినట్లు ఆరిలోవ ఎస్సై వై కృష్ణ తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కనితి వసంత్, కనికి రాణి దంపతులు తన కుటుంబంతో రాజీవ్ నగర్ లో నివసిస్తున్నారు. అయితే ఈనెల 16వ తారీఖున భార్య కనితి రాణి ఎండాడ ఒక చర్చి కు వెళ్లిందని, అక్కడ ప్రార్థన చేసుకుంటుండగా పక్కనే కనకరాజు అనే వ్యక్తి కూర్చుని ప్రార్థన చేసుకుంటున్నాడని, దీనితో కనకరాజు భార్య రాణిని నిలదీసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. దీనితో కనితి రాణి కనకరాజు భార్య వద్దకు వాళ్ళ ఇంటికి ఈనెల 23న రాత్రి 9 గంటలకు వెళ్ళగా వాళ్ళు ఇంట్లో లేకపోవడంతో వారి గురించి వెయిట్ చేశారన్నారు. ఎంతలో కనితి రాణి భర్త ఫిర్యాదు అయిన వసంత్ భార్యను క్రింద నుండి పిలవగా సెకండ్ ఫ్లోర్ లో ఉన్న భార్య రాణి ఒకసారిగా వెనక్కి తిరగడంతో అదుపుతప్పి రెండో ఫ్లోర్ నుంచి కింద పడినట్లు తెలిపారు. దీనితో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించి, సీఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై కృష్ణ తెలియజేశారు.